శంకరాచార్య

ప్రశ్నోత్తరరత్నమాల

చెన్నపురి, 1927

Record no. 213

Śaṅkarācārya

Praśnōttararatnamāla

Cennapuri, 1927

Record no. 213

Bibliographic Record Target

శంకరాచార్య.

ప్రశ్నోత్తరరత్నమాల/ శ్రీ శంకరాచార్యవిరచిత సంస్కృతాంధ్ర వ్యాఖ్యాన సహితము.- చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, 1927.

82, 6 p. ;17 cm.

Record no. 213

Śaṅkarācārya.

Praśnōttararatnamāla / Śrī Śaṅkarācāryaviracita saṃskṛtāndhra vyākhyāna sahitamu.- Cennapuri : Vāviḷla Rāmasvāmiśāstrulu aṃḍ Sans, 1927.

82, 6 p. ;17 cm.

Record no. 213

శ్రీ ర స్తు.

శ్రీ శంకరాచార్యవిరచిత

ప్రశ్నోత్తరరత్నమాల

సంస్కృతాంధ్ర వ్యాఖ్యాన సహితము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

1927.

స్తోత్రములు.

		ప్రతి 1-కి రూ.	అ.
సహస్రనామములు:—			
అన్నపూర్ణాసహస్రనామము, నామావళీసహితము చిన్నసైజు		0	4
ఆంజనేయసహస్రనామము	,, ...	0	3
కాళికాసహస్రనామము	,, ...	0	4
కృష్ణసహస్రనామము	,, ...	0	3
గణపతిసహస్రనామము	,, ...	0	3
గంగాసహస్రనామము	,, ...	0	3
గాయత్రీసహస్రనామము	,, ...	0	3
గోపాలసహస్రనామము	,, ...	0	3
పురుషోత్తమసహస్రనామము	,, ...	0	4
బాలాసహస్రనామము	,, ...	0	4
భవానీసహస్రనామము	,, ...	0	3
భైరవసహస్రనామము	,, ...	0	4
రామసహస్రనామము	,, ...	0	4
లక్ష్మీసహస్రనామము	,, ...	0	3
లక్ష్మీనృసింహసహస్రనామము	,, ...	0	4
లలితాసహస్రనామము, త్రిశతీ పంచదశీస్తోత్రము వగైరా, నామావళీసహితము, చిన్నసైజు	...	0	8
విష్ణుసహస్రనామస్తోత్రము, నామావళీ, రామ, కృష్ణ, లక్ష్మీ అష్టోత్తరసహితము	...	0	4
వేంకటేశసహస్రనామము	,, ...	0	[illegible]
శివసహస్రనామము	,, ...	0	[illegible]

శ్రీరస్తు.

శ్రీ శంకరాచార్యవిరచిత

ప్రశ్నోత్తరరత్నమాల

సంస్కృతాంధ్ర వ్యాఖ్యాన సహితము.

చెన్నపురి:
వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు వారిచే
ప్రకటితము.
శ్రీ 'రామ' ప్రెస్సున ముద్రితము.
1927

SRI
RAMA PRESS,
BROADWAY,
MADRAS.

పీఠిక.

బ్రహ్మశ్రీ, మహామహోపాధ్యాయ సిద్ధాంతి శివశంకర శాస్త్రులుగారిచే ఆంధ్రటీకాతాత్పర్యములు వ్రాయించి, దీనిని 1888 సం॥న ప్రకటించియుంటిమి. బొంబాయిలో ముద్రితమగు పుస్తకమున 32-శ్లోకములు మాత్రమే యున్నవి. తక్కిన శ్లోకములు ఆంధ్రదేశముద్రితగ్రంథమునఁ గన్పట్టుచున్నవి. ఈగ్రంథము శంకరాచార్యకృతమని బహుకాలము నుండి ప్రసిద్ధి కలిగియున్నను, ఈగ్రంథమునకు సంస్కృత వ్యాఖ్యానమును గచించిన మాణిక్యరామచంద్రభట్టాచార్యునిచే వ్యాఖ్యానారంభమున—

“భగవాన్ శంకరానందో గురుశిష్యపదే స్థితః,
హేయాహేయవివేకార్థం చక్రే ప్రశ్నోత్తరస్రజం.”

అనియు, వ్యాఖ్యానాంతమున—

“భగవత్పూజ్యపాదోక్తి ర్వ్యాఖ్యాతా మందబుద్ధినా,
శ్రీమన్మహేశ్వరకృపాపరిపూర్ణే కి మద్భుతమ్.”

అనియు, వ్రాసికొనియున్నందున మొదట ‘శంకరానంద’ యనుపదముచే శంకరాచార్యభిన్నులగు శంకరానందస్వాములనియు, ‘భగవత్పూజ్యపాదోక్తిః’ అనుటచే శంకరభగవత్పూజ్యపాదులనియుఁ దోఁచుచుండుటచే నీగ్రంథము నెవరు

రచించిరో యని సందియము గలుగుచున్నది. ఎవరు రచించినను గ్రంథవిషయము కడు మనోహరము. కావునఁ బండితహృద్యంబుగ సంస్కృతవ్యాఖ్యానసహితముగ మఱలముద్రించినారము.

ఇట్లు,

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

శ్రీ గణేశాయ నమః.

ప్రశ్నోత్తరరత్నమాల.

శ్లో. కః ఖలు నాలంక్రియతే సిద్ధాసిద్ధార్థసాధనపటీయాన్,
అముయాకంఠస్థితయా ప్రశ్నోత్తరరత్నమాలికయా. ౧

టీ. కంఠస్థితయా=కంఠస్థమయిన, అముయా=ఈ, ప్రశ్నోత్తరరత్నమాలికయా=ప్రశ్నోత్తరము లనియెడి రత్నహారముచేత, సిద్ధాసిద్ధార్థసాధనపటీయాన్=ఇహపరలోకశ్రేయస్సులను సాధించుకొనుటయందు సమర్థుఁడగు, కః ఖలు=ఎవఁడు, నాలంక్రియతే=అలంకరింపఁబడఁడు.

వ్యాఖ్యానప్రారంభః.

శ్లో. భగవాన్ శంకరానందో గురుశిష్యపదే స్థితః,
హేయాహేయవివేకార్థం చక్రే ప్రశ్నోత్తరస్రజమ్.

తత్ర తావ దధికారిప్రవృత్త్యర్థం విషయప్రయోజనాది దర్శయన్నాహ—అనయా అయ మంగుల్యా నిర్దేశో బుద్ధ్యారూఢత్వేన ప్రత్యక్షత్వాత్. కంఠస్థితయా అభ్యస్తయా ప్రస్తావేకృతోపయోగయేతి యావత్. ప్రశ్నోత్తరరత్నమాలికయా ప్రశ్నోత్తరాణ్యేవ రత్నాని తేషాం మాలయా. ప్రశ్నానాం ఉత్తరప్రకాశకత్వేన, ఉత్తరాణాం చ స్వాభిధేయప్రకాశకత్వాత్ వక్తుం శోభాప్రదత్వాచ్చ యుక్తం రత్నత్వం. కః ఖలు కో నామపుమాన్? న అలంక్రియతే అపి తు యేనేయమభ్యస్తా ఽవసర ఉపయుజ్యతే చ స సర్వోఽపి అలంక్రియత ఏ వేత్యర్థః. ప్రయోజనం విష

యం చ సూచయన్ యస్యాయమత్యావశ్యకో గ్రన్థస్తమధికారిణమాహ—సిద్ధాసిద్ధార్థసాధనపటీయాన్ సిద్ధాశ్చ అసిద్ధాశ్చ సిద్ధాసిద్ధాః ప్రాప్తాప్రాప్తా యే అర్థాః పురుషైరర్థ్యమానా ధర్మార్థకామమోక్షాఖ్యాస్తేషాం సాధనాని ప్రాప్తానాం సంరక్షణార్థమప్రాప్తానాం ప్రాప్త్యర్థముపాయా స్తత్ర పటీయాన్ సంపాదనే అతివిచక్షణస్తు న కేవలమలంక్రియతే, అపితు పురుషార్థసిద్ధ్యా కృతార్థతాం నీయత ఏ వేత్యర్థః. అత్ర మాలాయాః కర్తృత్వం తచ్చ ముఖ్యం "స్వతంత్రః కర్తా" ఇతి స్మరణాత్ తత్సంపాదకస్య కర్మత్వం, తచ్చాముఖ్యం "కర్తురీప్సితతమంకర్మ" ఇతి స్మరణాత్ తేనస్వాభీష్టసిద్ధ్యర్థ మముఖ్యేన ముఖ్యాశ్రయో ఽవశ్యం కర్తవ్య ఇతి ధ్వన్యతే. అత్ర ప్రశ్నోత్తరాణి విషయః తదాదానేన పురుషార్థసిద్ధిః ప్రయోజనం. తత్కామో ఽధికారీ. విషయగ్రన్థయోః ప్రతిపాద్యప్రతిపాదకభావః సంబంధః.

తా. ఈచెప్పఁబోవు ప్రశ్నోత్తరము లను రత్నమాలికను కంఠమునందు ధరించినవాఁడు ఇహపరలోకములందు తగిన గౌరవము నందుచు, అనఁగా రత్నమాలికను ధరించినవాఁడు జనులచేత "వీఁడు రత్నమాలను ధరించెను గదా ఎంతటిగొప్పవాఁడో." అని ఎట్లు పొగడఁబడునో, అట్లే ఈ రత్నమాలను చక్కఁగ కంఠపాఠ మొనర్చుకొనినవాఁడు సభలయం దవసరమున వీనిని ప్రసంగించునేని వానిని సభ్యులు సభాలంకారముగ తలంతురు.

శ్లో. భగవన్కిముపాదేయం
గురువచనం; హేయమపిచ కి మకార్యం,
కో గురు రధిగతతత్త్వ
శ్శిష్యహితాయోద్యత స్సతతం. ౨

టీ. భగవన్=భగవత్స్వరూపుఁడవగుగురుమూర్తీ, ఉపాదేయంకిం=గ్రహింపఁదగినది ఏది? (ఉ) గురువచనం = గురువుయొక్క వాక్యము, హేయమపి చ కిం = విడువఁదగినది యేది? (ఉ) అకార్యం=నింద్యమయిన పని, కోగురుః=గురుఁ డెవఁడు? (ఉ) అధిగతతత్త్వః = శాస్త్రీయజ్ఞాన మెఱింగి, సతతం = ఎల్లప్పుడు, శిష్యహితాయ = శిష్యుల క్షేమముకొఱకు, ఉద్యతః= ప్రయత్నపడువాఁడు.

వ్యా. ఏవం విషయప్రయోజనాది ప్రదర్శ్య వివక్షితమాహ—శిష్యోగురుం పృచ్ఛతి భగవన్ జ్ఞానవిజ్ఞానసంపన్నం కిముపాదేయం స్వీకర్తవ్యమితి ప్రశ్నేకృతేసతి గురురుత్తరయతి. గురువచన మితి హితోపదేష్టా గురు స్తస్యవచనంహితోపదేశః యదభిధేయే ఆచరితే అభిలషితో ఽర్థఃసిద్ధ్యతి, తద్గ్రాహ్యమిత్యర్థః. అత్ర గురుపదం సుహృదాద్యుపలక్షణం. తేన సర్వదా హితేచ్ఛుసుహృదాప్తవచనం బుద్ధిమత్త్వే మననమపి హితావహం భవతీత్యర్థసిద్ధిః. అత ఉక్తం నైషధీయే: —

శ్లో. 'అఖిలం విదుషామనావిలం సుహృదాచ స్వహృదాచ పశ్యతా'మితి.

హేయం త్యాజ్యం కి మితి ప్రశ్నే ఉత్తరమాహ- అకార్యం కర్తుమయోగ్యం నిషిద్ధం పలాణ్డుభక్షణాది తత్త్యాజ్యమిత్యర్థః. అత్రాపిరనుక్తసంగ్రహార్థః. తథాహి, యద్యపి శుద్ధం లోకవిరుద్ధం నాచరణీయం, నాకరణీయమితి యద్వచసో గ్రాహ్యత్వముక్తం. తల్లక్షణ మాహ—క ఇతి. గురుః కః? ఉత్తరం, అధిగతతత్త్వః అధిగతం జ్ఞాతం తత్త్వం సకలశాస్త్రతాత్పర్యం యేన స తథా జ్ఞానవిజ్ఞానసంపన్నః తథా సతతం సర్వదా శిష్యహితాయ ఉద్యత ఉద్యుక్తః. దయాశాన్త్యాదిగుణవాన్సగురురిత్యర్థః, ఏవం జ్ఞానవిజ్ఞానసమ్పన్నత్వే దయాదిగుణశాలిత్వే గురోర్లక్షణం సమ్పన్నం. అనేన గురుమాలక్ష్యైత మనుస్మృత్యైతద్వచనం గ్రాహ్యమితి భావః.

తా. ప్రథమశ్లోకమునందు చెప్పిన చొప్పున ఇహపరలోకశ్రేయస్సునుబొందింపఁదగినట్టి ప్రశ్నోత్తరములను గురుశిష్యోపదేశరూపముగ గ్రంథకర్త చెప్పుచున్నాఁడు:—

ఇందు శిష్యుఁడు ప్రథమమున గ్రహింపఁదగినది యేది? అని ప్రశ్నించినప్పుడు గురువచనము గ్రహింపఁదగినది అని ఆచార్యుఁ డుత్తరమిచ్చియున్నాఁడు. గురువనఁగా శాస్త్రరహస్యము నెఱిఁగి శిష్యుని మేలునుమాత్రమే సర్వదా తలఁచువాఁడగునుగాని ఇతరుఁడు గాఁడని ముఖ్యాభిప్రాయము. అట్టివాని వచనమును అనుసరించి చరింపవలయును. అట్టిగురువునకంటె పూజ్యతముఁడు మఱొకఁడు లేఁడు. ప్రమాణములు:—

శ్లో. నగురో రధికశ్శాస్తా తద్వాక్యం శాస్త్రముచ్యతే. ౧
శృణ్వతో గురువాక్యాని నాకార్యాణ్యపి కుర్వతః,
ఇష్టప్రాప్తి రనిష్టస్య పరిహారో భవిష్యతి. ౨
ఆచార్యవా న్పురుషో వేద. ౩
ఆచార్యాధీనో భవ. ౪

శ్లో. [కిం పథ్యతరం] ధర్మః [కశ్శుచి]రిహ యస్యమానసం శుద్ధం,
[కః పణ్డితో] వివేకీ [కిం విష]మవధీరణా గురుషు. ౩

టీ. పథ్యతరం కిం=హితమయినదేది? (ఉ) ధర్మః=వర్ణాశ్రమాది ధర్మము,/కశ్శుచిః = పరిశుద్ధుఁ డెవఁడు? (ఉ) ఇహ= ఈఆచరణమునందు, యస్య మానసం=ఎవనియొక్క మనస్సు, శుద్ధం=నిర్మలమగునో (వాఁడు శుద్ధుఁడు),/కః పండితః=పండితుఁ డెవఁడు? (ఉ) వివేకీ=సారాసారవివేచనశక్తిగలవాఁడు,/కిం విషం=విషమువలె చెఱుపుచేయునది ఏది? (ఉ) గురుషు=ఆచార్యాదులయందు, అవధీరణా=అవమాన మొనర్చుట.

వ్యా. పథేసన్మార్గాయ ఉత్తమగతిప్రాప్తయే అతిశయేన హితమనుకూలం పథ్యతరం తత్కిమితి—పృష్టే ఉత్తరమాహ—ధర్మ ఇతి. యథావర్ణాశ్రమం వేదాదిసచ్ఛాస్త్రప్రతిపాద్యోఽగ్నిహోత్రాది ర్నిత్యనైమిత్తికప్రాయ

శ్చిత్తాదిసత్కర్మకలాపః పథ్యతరఇత్యర్థః. ఇహ ధర్మవిషయే శుచిః కః? ధర్మకర్తా కీదృశబుద్ధిస్సంపాద్యేతి ప్రశ్నతాత్పర్యం, యస్యమానసం శుద్ధం స్నానాదినా శుద్ధిసంపాదనేఽపి సకలమాలిన్యనిదానీభూతకామక్రోధాది పరిత్యాగేన సత్త్వాభివృద్ధ్యా దయాదిమద్యస్య మానసం శుద్ధం నిశ్చలం స శుచిరిత్యర్థః. మానసే శుద్ధే సతి ఆచరితో ధర్మః స్నానసంధ్యాదిః సాంగోభూత్వా పుణ్యద్వారా యథోక్తఫలప్రదో భవతీతి తాత్పర్యం. శాస్త్రజ్ఞానవతీ బుద్ధిః పణ్డా సా సజ్జాతా యస్య స పణ్డిత తారకాదిత్వాదితచ్, సకః ఇతి ప్రశ్నే. వివేకీ సారాసారవిచారవాన్ పండితఇత్యర్థః. వివేకస్య సుఖహేతుత్వాత్ తద్వత్తయైవ పాణ్డిత్యసిద్ధిరితి భావః. అతఏవసతి వివేకే సుఖమన్యథా దుఃఖముక్తం కిరాతార్జునీయే:—

శ్లో. "సహసా విదధీత న క్రియా మవివేకః పరమాపదాంపదం,
వృణుతే హి విమృశ్యకారిణం గుణలుబ్ధా స్స్వయమేవ సంపదః.
శ్లో. విచార్యకార్యంస్పృజమావిధాస్మథాకృతానుతాపస్త్వయిపార్ష్ణివిగ్రహః"

మితి. విషం కిం విషమివాపకారకం కి మిత్యర్థః, ఉత్తరం గురుషు మాతాపిత్రాదిపూజ్యేషు అవధీరణా అవజ్ఞా అవమానః విషమిత్యర్థః. మహదతిక్రమస్య అనర్థకారిత్వం "గురుం హుంకృత్య త్వంకృత్య నిర్జనేజాయతేవనే" "న హి వశిషు పథ్యః పరిభవః" ఇత్యాది తత్రతత్ర ప్రపంచితం చ.

తా. ఇందు పథ్యతర మనుశబ్దము అత్యంతము హితము అనుఅర్థమిచ్చినను శబ్దశక్తిచేత ఉత్తమగతిని కలుగఁజేయునది యను అర్థము కలదిగా వ్యాఖ్యానము చేయఁబడియున్నది. ఆ ప్రశ్నమున కర్థము ధర్మమే హితతమ మని యుత్తరము చెప్పియుంటచేత ధర్మమనఁగా వర్ణాశ్రమాచారానుష్ఠాన మని గ్రహింపవలయును. ఇట్టి వర్ణాశ్రమాచారానుష్ఠానము అలసులగువారలకు కష్టముగ నున్నను, అదియే హితము. రోగియగువానికి వైద్యుఁడు విధించు పథ్యము ఆచరణమునందు కష్టమ

యినను చివరకు సుఖమును కలిగించునట్లు వర్ణాశ్రమధర్మములు సైత మిప్పుడు కష్టముఁగ తోఁచినను హానినాచరింపవలయును. అట్టిధర్మాచరణమునందు ఎట్టిపరిశుద్ధత కలిగియుండవలయునను రెండవ ప్రశ్నకు చిత్తశుద్ధికలిగియుండుటయే శుచిత్వమని చెప్పఁబడినది. అనఁగా చిత్తశుద్ధి లేక చేయఁబడు ధర్మాచరణము ఫలమునొనర్పదనిభావము. పండితుఁడనఁగా సారాసారవిచారము నెఱింగినవాఁడుగాని శాస్త్రములన్నియు కంఠపాఠము చేయువాఁడుగాఁడని భావము. ఆచార్యులయందు తిరస్కారబుద్ధి కలిగియుండుటయే విష మని చెప్పుటచేత విషమెటుల అపకార మొనర్చునో అట్లు పూజ్యులయందుఁ గల తిరస్కారబుద్ధియు చెఱుపును కలుగచేయు నని తాత్పర్యము.

శ్లో. [త్వరితం కిం కర్తవ్యం విదుషా] సంసారసంతతిచ్ఛేదః,
[కిం మోక్షతరోర్బీజం] సమ్యక్ జ్ఞానం క్రియాసిద్ధం. ౪

టీ. విదుషా=విద్వాంసునిచేత, త్వరితం=శీఘ్రముగ, కిం కర్తవ్యం=ఏమి చేయవలసినది. (ఉ) సంసారసంతతిచ్ఛేదః- సంసారసంతతి=జననమరణరూపమగు సంసారముయొక్క, ఛేదః=తెగఁగొట్టుట (చేయవలసినది.), మోక్షతరోః= మోక్షమనువృక్షమునకు, బీజం కిం=బీజరూపమగునది ఏది? (ఉ) క్రియాసిద్ధం=నిత్యనైమిత్తికాద్యనుష్ఠానముచేత కలిగిన, సమ్యక్ జ్ఞానం=మంచి జ్ఞానము.

వ్యా. విదుషా అధీతవేదశాస్త్రేణ పుంసా త్వరితం కిం కర్తవ్యం? ఉత్తరం—సంసారసంతతి ర్జన్మమరణాదిదుఃఖప్రవాహ స్తస్య చ్ఛేదః సమూలవినాశః కర్తవ్యః. ఏత త్త్వరితపదం సూచయతి "కౌమార ఆచరేత్ప్రాజ్ఞో ధర్మాన్భాగవతానిహే"తి. అతఏవ భర్తృహరిః—

శ్లో. యావత్స్వచ్ఛమిదం శరీరమరుజం యావజ్జరాదూరతో
యావచ్చేన్ద్రియశక్తిరప్రతిహతా యావత్క్షయోనాయుషః,
ఆత్మశ్రేయసి తావ దేవ విదుషా కార్యః ప్రయత్నో మహాన్
సందీప్తేభవనేహి కూపఖననం ప్రత్యుద్యమః కీదృశః.

శ్లో. వ్యాఘ్రీవ తిష్ఠతి జరాపరితర్జయన్తీ
రోగాశ్చ శత్రవఇవప్రహరన్తిదేహం,
ఆయుః పరిస్రవతి భిన్నఘటాదివాంభో
లోక స్తథాప్యహితమాచరతీతిచిత్రం.

మోక్షోనామ:—'యద్గత్వా న నివర్తన్తే తద్ధామ పరమం మమే' త్యుక్తపరమపురుషార్థో నిరతిశయానన్దఫలత్వాత్ వృక్షఇవ తస్యబీజం తత్ప్రాప్తయే అసాధారణంకారణం కిం? ఉత్తరం— క్రియా నిత్యనైమిత్తికాది నిష్కామకర్మయోగ స్తత్సిద్ధం దుత్పన్నాంతఃకరణ శుద్ధివిలసితం సమ్యక్ జ్ఞానం 'సమిత్పాణిః శ్రోత్రియం బ్రహ్మనిష్ఠ'మితి శ్రుత్యా, 'తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవ' యేతి స్మృత్యాచవిహితగురూపసదనేన ప్రాప్తశ్రవణమననాదినా యా అసంభావనాదిదోషరహితా మహావాక్య జన్యా నిత్యశుద్ధబుద్ధముక్త సచ్చిదానన్దస్వరూపాద్వితీయాకారా చిత్తవృత్తిస్సా మోక్షబీజమిత్యర్థః, ఉక్తంచ భగవతా—"జ్ఞానాదేవ తు కైవల్యం" "జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశితమాత్మనః" - "తేషామాదిత్యవత్ జ్ఞానం ప్రకాశయతి తత్పర" మితి.

తా. ప్రాజ్ఞుఁడగువాఁ డవశ్య మొనర్పవలసిన కృత్య మేది? యను ప్రశ్నకు సంసారమునుండి తరించుటకు తగినసాధనమును గ్రహించుట; అనఁగా సంసారబీజమును నశింపఁజేసికొనుటయే ప్రథమకృత్యముగ చెప్పఁబడినది. వృక్షమునకు బీజ మెట్లు అసాధారణకారణమో అట్లే మోక్షమునకు నిత్యకర్మాద్యాచర

ణముచేత నిర్మలమగు మనస్సు కలిగి అట్టిమనస్సువలన కలిగిన జ్ఞానమే బీజముగ చెప్పఁబడినది.

శ్లో॥ సంసారే కిం సారం * సుధియా నిశ్చిత్య సారమిదమేవ,
మనుజేషు దృష్టతత్త్వః కః పరహిత ఉద్యతస్సతతం. ౫

టీ. సంసారే = (జననమరణములే స్వభావముగాగల) ఈసంసారమునందు, సారంకిం = ముఖ్యమయినదేది? (అనఁగా లాభకరమగునది ఏదియని యర్థము.) (ఉ) సుధియా=బుద్ధిమంతునిచేత, నిశ్చిత్య=నిశ్చయించి, ఇదమేవ=ఇదియే, సారం=సారమనిచెప్పఁబడినది. మనుజేషు=మనుష్యులయందు, దృష్టతత్త్వః= గుర్తెఱింగిన యథార్థవిషయముగలవాఁ డెవఁడు? (ఉ) సతతం=ఎల్లప్పుడు, పరహితే = ఇతరలకు మేలొనర్చుటయందు, ఉద్యతః= ఆసక్తిగలవాఁడు.

వ్యా. సంసారే ప్రపంచే సారం కిం అబాధితంకిమితిపృష్టే సుధియా నిస్సందేహబుద్ధిమతా నిశ్చిత్యనిశ్చయం కృత్వోక్తం ఇదమేవ సారమిత్యర్థః. సంసారే కింసారమిత్యుక్త్వా సంసారస్యా సారత్వం జ్ఞాపితం, తథాఽపి దేహాదిప్రపంచః సారగ్రాహీత్యుక్తం శ్రీమద్భాగవతే—

శ్లో॥ నృదేహమాద్యం సులభం సుదుర్లభం ప్లవం సుకల్పం గురుకర్ణధారం,
మయాఽనుకూలేన నభస్వతేరితం లబ్ధ్వా భవాబ్ధిం న తరేత్స ఆత్మహా' ఇతి.

మనుజేషు మనుష్యమధ్యే దృష్టతత్త్వః దృష్టం జ్ఞాతం తత్త్వం జ్ఞానసాధనం యేన ఏతాదృశః కః ఉత్తరం తత్తత్సమయే పరహితే పరోపకారవిషయే ఉద్యతః తత్పరః సదృష్టతత్త్వ ఇత్యర్థః. ఉక్తం చ:— "పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడన" మితి.

---

* "సంసారే కిం సారం బహుశోఽపి విచిన్త్యమాన మిదమేవ,
కిం మనుజేష్విష్టతమం స్వపరహితాయోద్యతంజన్మ." అనిపాఠాంతరము.

తా. జన్మమరణాదిదుఃఖములే ప్రధానముగ గల ఈసంసారమునందు సారమయిన దేదియైనను గలదా యని ప్రథమప్రశ్నము చేయఁబడినది. అట్లనుటకు కారణమేమన ప్రాపంచికవిషయములు మనమునందు తలంపఁబడునేని వానివలన మనుజుఁడు బద్ధుఁడగును. అందువలన కామక్రోధాదులుకలిగి బుద్ధిచెడిపోవును. పిదప నశించును అనిప్రశ్న తాత్పర్యము. ఇందుల కుత్తరము ద్వివిధముగ తాత్పర్యము చెప్పవచ్చును. ఈప్రపంచసుఖమునందు నిరాశుఁడై యూరకుండుటయే ముఖ్యమని యొకటియు; వస్తుయాథార్థ్యము నెఱుంగ సమర్థమగు ఈదేహము గలిగియున్నది. కావున తదనుసారముగ దేహియగువాఁడు ప్రయత్నించవలయు ననునది మఱొకటియు అర్థమగుచున్నది. జననమాత్రముచేతనే అందఱును జనించినవారలనుగ పరిగణింప వలనుపడదనియు, అట్టిపుట్టుకలపశ్వాదులకునుగలదు. కావున పరులకు హితమొనర్చుటయే మనుజలక్షణ మనియు, అట్టిహితము మొదలగునది ప్రథమమున తా నెఱింగి పిదప తా నితరులకు బోధింపవలయు ననియు తాత్పర్యము,

శ్లో॥ మదిరేవ మోహజనకః కః స్నేహః కేచ దస్యవో విషయాః,
కా భవవల్లీ తృష్ణా కో వైరీ యస్త్వనుద్యోగః.

టీ. మదిరేవ=కల్లువలె, మోహజనకః=వ్యాకులతను కలిగించునది, కః=ఏది? (ఉ) స్నేహః= (విషయములందలి) ప్రీతి, దస్యవః=దొంగలు, కేచ=ఎవ్వరు? విషయాః=అనుభవించువిషయములు, భవవల్లీ=సంసారమునకు తీఁగెవంటిది, కా=ఏది? (ఉ) తృష్ణా=ఆశ, వైరీకః= విరోధి ఎవఁడు? (ఉ) యస్తు=ఎయ్యది? అనుద్యోగః=ప్రయత్నములేక చరించుటయో, అది యగును.

వ్యా. మదిరేవ సురేవ మోహజనకః మోహోనామ దుఃఖాదినాచిత్తస్య వ్యాకులీభావః తస్యజనకః ఉత్పాదకః కః ఉత్తరం-స్నేహః విషయేషుమమతా సాచవస్తుతః ప్రతికూలేఽపి అనుకూలబుద్ధ్యాభవతీతి; దస్యవః చోరా ఇవ సర్వస్వాపహారకాః కే? ఉత్తరం-విషయాః పుత్రకళత్రాదయః తేచ అనురాగం ప్రదర్శ్య విత్తమపహరన్తి, ఉక్తంచ:—"యావద్విత్తోపార్జనసక్తస్తావన్నిజపరివారోరక్త" ఇతి. భవవల్లీ జన్మమరణాదిదుఃఖరూపఫలప్రసవిత్రీ వల్లీవ కా? ఉత్తరం-తృష్ణా ప్రాప్తేఽపి విషయే లోభాతిశయః యేన సంసారప్రదకర్మాణి భవన్తి. యా చ దేహాదౌ జీర్ణే భవతి. కింతువర్ధతే ఉక్తం చ:—'తృష్ణైకాతరుణాయత' ఇతి. వైరీ శత్రువదపకారకర్తా ఉత్తరం-యస్తు అనుద్యోగః ఉద్యోగః స్వహితప్రయత్నః తం పరిత్యజ్య ఆలస్యాదినా తూష్ణీమవస్థానమనుద్యోగః. స శత్రువదిత్యర్థః. "ఉద్యమస్తు హి తావహః" "దారిద్ర్యం నోద్యమవతా" మిత్యుక్తేః, విపరీతోఽనుచితో వ్యాపారోఽపి అనుద్యోగశబ్దేనోచ్యతే. నఞస్తాదృగర్థస్య ద్యోతకత్వాత్ ధర్మవిరుద్ధో అధర్మ ఇతివత్. అత ఉక్తం:—"అవ్యాపారేచ వ్యాపారం యో నరః కర్తుమిచ్ఛతి, స ఏవ నిధనంయాతి కీలోత్పాటీవ వానరః" ఇతి.

తా. మద్యపానము మతిభ్రమము మొదలగునవి కలుగఁ జేసి చిత్తవ్యాకులతను కలిగించినదియై కీర్తి మొదలగువానిని ఎట్లు నశింపఁజేయునో అట్టిది మఱొక్కటేది యని ప్రథమప్రశ్నయొక్క అభిప్రాయము. అట్టిది స్నేహము అనఁగా రమ్యవస్తువులయందును, పుత్త్రకళత్త్రాదులయందును గల ప్రీతి యని భావము. చోరులు ద్రవ్యమునంతయు నెట్లు హరింతురో ఆయా యింద్రియస్వభావములగు చిత్రదర్శన, స్త్రీసంగమ, పరిమళాఘ్రాణాదివిషయంబులు అట్లే వస్తువులయందు మమత్వము కలుగఁజేసి వివేకమును హరించునని చెప్పఁబడినది. తీఁగె క్రమ

క్రమముగ వృద్ధినంది ఎట్లు వ్యాపించునో అట్లే సంసారమును వృద్ధిచేయునది విషయములందుఁ గల ఆశ యనియు, సత్కార్యములందు ప్రయత్నము లేక నిరుద్యోగిగ నుండుటయే తనకు శత్రు వనియు తాత్పర్యము.

శ్లో. [కస్మాద్భయమిహ] మరణాదన్ధాదపి కో విశిష్యతే] రాగీ,
[కశ్శూరో] యో లలనాలోచనబాణైర్న చ వ్యథితః. ౨

టీ. ఇహ=ఈలోకమునందు, కస్మాద్భయం=దేనివలననుండి భయము గలుగును? (ఉ) మరణాత్=మృత్యువువలన, / అన్ధాదపి=గ్రుడ్డివానికంటె, కోవిశిష్యతే=ఎక్కువయగువాఁ డెవఁడు? (ఉ) రాగీ=స్త్రీలయం దనురాగము గలవాఁడు, / కశ్శూరః=శూరుఁ డెవఁడు? (ఉ) యః=ఎవఁడు? లలనాలోచనబాణైః=స్త్రీల నేత్రము లను బాణములచేత, నచవ్యథితః=బాధింపఁబడనివాఁ డెవఁడో వాఁ డనియర్థము.

వ్యా. ఇహ మృత్యులోకే కస్మాద్భయం? ఉత్తరం—మరణాత్ ప్రాణవియోగాత్. మృత్యురత్యన్తవిస్మృతి స్తస్మాద్భయ మిత్యర్థః. యత్పరిహారాయ సకలప్రవృత్తినివృత్తిశాస్త్రప్రచార స్తస్మాన్మృత్యోరధికో భయంకరో ఽన్యో నాస్తీతితాత్పర్యం. అన్ధాదపికోవిశిష్యతే అధికోభవతీతి ప్రశ్నే రాగి అత్యంతవిషయాసక్తః. యేన అనురాగేణ వివేకోలుప్యతే, ప్రసిద్ధాన్ధస్యాపి ప్రజ్ఞాచక్షుష్ట్వాన్న వివేకరాహిత్యమితి రాగీతతోఽధికోఽన్ధ ఇత్యర్థః. శూరః కః? ఉత్తరం—లలనాసుందరాంగనాతస్యాలోచనబాణా నేత్రాకటాక్షాస్తై ర్యోనవ్యథితః న వ్యాకులః క్రియతే సఏవ శూర ఇత్యర్థః.

తా. ఈమర్త్యలోకమునందు మనుజునకు చావుకంటె భయంకరమయినది మఱొక్కటి లేదు. గ్రుడ్డివానికంటె కామాంధుఁ డధికుఁ డని చెప్పుట యేలయనఁగా; గ్రుడ్డివానికి బహిర్దృష్టి లేకపోయినను ప్రజ్ఞాదృష్టి కలిగియుండును. కావున యుక్తమి

దియనియు అయుక్తమిదియనియు వానికి తెలియదు. కామాంధున కజ్ఞానాంధకారము కలిగియుండుటచేత వాఁడు పుట్టంధుని కంటె హీనుఁడనియు, శూరుఁడనగా; స్త్రీలచూపులకు చలింపని వాఁడేకాని ఇతరుఁడు కాఁడనియు తాత్పర్యము.

శ్లో. పాతుం కర్ణాంజలిభిః కిమమృతమివ యుజ్యతే సదుపదేశః,
కిం గురుతాయా మూలం యదేతదప్రార్థనం నామ.

టీ. కర్ణాంజలిభిః=చెవులను దోసిళ్ళచేత, అమృతమివ=అమృతమునువలె, పాతుం=పానముచేయుటకు, కింయుజ్యతే=ఏయదితగును? (ఉ) సదుపదేశః=సత్పురుషులయుపదేశము, గురుతాయాః=గౌరవమునకు, మూలం కిం=కారణమెయ్యది? (ఉ) అప్రార్థనంనామయత్ = యాచింపకయుండుట యనునది ఏదియో, తదేతత్ = అదియే (గౌరవము).

వ్యా. కర్ణాంజలిభిః కర్ణపుటైః కృత్వా అమృతమివ సుధాతుల్యం పాతుంసాదరంశ్రోతుం కింయుజ్యతే యుక్తం కిమితి ప్రశ్నస్యోత్తరమాహ—సదుపదేశ ఇతి. సతాంసాధూనాం మాతాపిత్రాదీనాం ఉపదేశో హితవచనం సాదరమాదరణీయమిత్యర్థః. సదుపదేశస్య అమృతదృష్టాన్తో లోకోక్తి రీత్యా. వస్తు అమృతాదపి తస్యోత్తమత్వం దుస్తరభవరోగస్యాపి నివారకత్వాత్; గురుతాయా మహత్త్వస్యమూలం కారణం కిం? యదఙ్గీకారేణలోకై ర్బహుమన్యతేతత్కిమిత్యర్థః ఉత్తరం—అప్రార్థనం అయాచనం యత్ ఏతత్ మహత్త్వప్రదమిత్యర్థః. అర్థాత్ యాచనం లాఘవస్య మూల మితి సిద్ధం అత ఉక్తం:—

శ్లో. 'తృణాల్లఘుతరస్తూలః తూలాదపి చ యాచకః' ఇతి చ.

యాచకస్య దుఃఖహేతుత్వం ఉక్తం చ:—

శ్లో. 'యాచనావసరేదుఃఖం యాచకస్య చ యద్భవేత్,
దాతా తచ్చేద్విజానీయా ద్దద్యాత్స్వపిశితాన్యపీ' తి.

శ్లో. 'కతరత్ స్మరహర పరుషం హాలాహలయాచనావచసోః,
ఏకైవతవరసజ్ఞా తదుభయతారతమ్యజ్ఞే' తి చ.

తా. ఇచట సత్పురుషోపదేశమునకు అమృతోపమానము చెప్పుటచేత అమృతపానమొనర్చినవారికి మరణభయము ఎట్లు లేదో అట్లు సత్పురుషోపదేశము ననుసరించినవారలకు నష్టము లేదని గ్రహించుట కియ్యఁబడినది. యాచనమునకంటె తేలికయగునది మఱొకటి లేదు. కావున ఒకరిని యాచింపకుండుటయే గౌరవమని భావము. యాచించుట యనునది అత్యంతదుఃఖజనకమని యొక కవి చెప్పియున్నాఁడు. మఱొకకవీశ్వరుఁడు యాచించుట పరుషమా? లేక విషమును భక్షించుట పరుషమా? యని చమత్కారముగ నీశ్వరుని నడుగుచున్నాఁడు. ఓఈశ్వరుఁడా! హాలాహలమును మ్రింగుట, పరులయాచించుట యీ రెంటిలో నెయ్యది పరుషమో ఆ రెంటియొక్క తారతమ్యమెఱింగిన నీవు చెప్పుము. అని ప్రశ్నించియున్నాఁడు. అనఁగా విషభక్షణము, పరులయాచించుట ఈ రెండును సమానము లని భావము.

శ్లో. కిం గహనం స్త్రీచరితం కశ్చతురో యోనఖండితస్తేన,
కిం దారిద్ర్య మతోషః కిం లాఘవ మధమ ఇహయాచ్ఞా.

టీ. గహనం = తెలిసికొనశక్యముకానిది, కిం=ఏది? (ఉ) స్త్రీచరితం=స్త్రీలచరితము, కశ్చతురః= నేర్పరి యెవఁడు? (ఉ) తేన=ఆస్త్రీలచరితముచేత, యః=ఎవఁడు? న ఖణ్డితః= వంచింపఁ బడఁడో, దారిద్ర్యం కిం= దరిద్రత్వమన నేమి? (ఉ) అతోషః = తృప్తిలేకపోవుట, ఇహ=ఈలోకమునందు, కింలాఘవం=చులకన ఏమి? (ఉ) అధమే=హీనునియందు, యాచ్ఞా=యాచించుట.

వ్యా. గహనం దుర్బోధం కిం ఉత్తరం-స్త్రీచరితం, అత ఉక్తం:— "స్త్రీణాం చరిత్రం పురుషస్యభాగ్యం దేవో న జానాతి కుతో మనుష్యః" ఇతి. చతురః విచక్షణః కః-యస్తేన చరిత్రేణ నఖణ్డితో నవఞ్చితస్సచతుర ఇత్యర్థః, దారిద్ర్యం కిం ఉత్తరం—అతోషః అసంతోషః లోభ ఇత్యర్థః యేన లబ్ధేఽపి ధనాదికేపూర్ణతా నాస్తీతి. స ఏవ దారిద్ర్యమిత్యర్థః. సర్వథా ప్రార్థనం దుర్జనే న కార్యమిత్యాహ— కిం లాఘవమితి. అధమే దుర్జనే యాచ్ఞా యాచనం సఫలమపి లాఘవమేవేత్యర్థః. సజ్జనే తు న తథా లాఘవాయ భవతీతి భావః. అత ఉక్తం కాళిదాసేన:— మోఘా యాచ్ఞా వరమధిగుణే నాధమే లబ్ధకామా.

తా. స్త్రీలయొక్క విషయము సామాన్యముగ నెఱుంగవలనుపడక అరణ్యసమానముగ నుండును. కావున ఆవిషయమునందు జాగరూకుఁడై చరింపవలయును. ధర్మప్రజాసంపత్తికొఱకై గృహస్థుఁడు ప్రయత్నమొనర్చుటకు స్త్రీని పరిగ్రహించుచున్నాడు. అప్పుడు తానెందులకు స్త్రీని పరిగ్రహించెనో ఆవిషయమునే తాను చూడవలయునుగాని కామాధిక్యమునకు చిక్కుకొని చెడఁగూడదు. స్త్రీచరితమునకు అరణ్యము నుపమానముగ చెప్పుటచేత అరణ్యమున ఫలపుష్పాదులకయి చరించువారలు కంటకాద్యుపద్రవములు తమకు కలుగకుండుటకై ఎట్లు జాగరూకులయ్యెదరో అట్లు జాగరూకులయి చరింపవలయునని తెలుపుటకయి చెప్పఁబడినది. ఉన్నంతలో తృప్తినందువానికి సౌఖ్య ముండుటచేత సంతోషము లేకపోవుటయే దారిద్ర్యమని చెప్పఁబడినది. అల్పత్వమనఁగా నీచులను యాచించుటయేకాని మఱొక్కటికాదు. అల్పులయాచించి కార్యసాఫల్యమునందుటకంటె ఘనుల యాచించి వారివలన

కార్యఫలమును పొందకపోయినను శ్రేష్ఠమే యని పలువురు చెప్పియున్నారు. కావున హీనుల యాచించుటకంటె హీనత మఱొక్కటి లేదు.

10 శ్లో. [కిం జీవిత]మనవద్యం [కిం జాడ్యం][1] పాఠనేప్యనభ్యాసః,
[కో జాగర్తి] వివేకీ [కా నిద్రా] మూఢతా జన్తోః. ౧౦

టీ. జీవితం కిం=బ్రతుకనునది ఎట్టిది? (ఉ) అనవద్యం=దోషరహితమయినది,/ కిం జాడ్యం = మూఢత్వ మన నేమి? (ఉ) పాఠనేఽపి=చదివినదానియందుఁగాని చదివించుటయందుఁగాని, అనభ్యాసః = అభ్యాసములేకపోవుట,/ కోజాగర్తి = మేల్కొనినవాఁడెవఁడు? (ఉ) వివేకీ=తెలివిగలవాఁడు, జన్తోః=జంతువునకు, కా నిద్రా=నిద్రయన నేమి? (ఉ) మూఢతా= మూఢత్వము.

వ్యా. జీవితం జీవనం ప్రాణధారణం కిం? ఉత్తరం-అనవద్యం నిర్దోషం ప్రత్యుత పరోపకారాదిసత్కర్మోపార్జితయశసోజ్వలం జీవతమేవ జీవిత మన్యథా వృథేత్యర్థః. ఏతదేవ దిలీపోక్త్యా దర్శితం కాలిదాసేన.—"క్షతాదత్రాయత ఇత్యుదగ్రః క్షత్రస్య శబ్దో భువనేషు రూఢః, రాజ్యేన కిం తద్విపరీతవృత్తేః ప్రాణైరుపక్రోశమలీమసైర్వా" ఇతి. జాడ్యం కిం ఉత్తరం— పాఠనేఽప్యనభ్యాస ఇతి. అస్యార్థః, పాఠనమధ్యాపనమపిశబ్దాత్ పఠనము భయత్రాభ్యాసాభావోఽనభ్యాసః, అధ్యేతరి పాఠనమన్యథా పఠనముభయోః పౌనఃపున్యేనాసంపాదనం జాడ్యమవైదుష్యమితి, పాఠనపదోపాదానం పఠనానభ్యాసే సతరామవైదుష్య మితి జ్ఞాపయితుం. అత ఉక్తం:— 'అనభ్యాసే విషం శాస్త్ర' మితి. అభ్యాసాభావే బోధిత్వేన విషవత్ఖేద ప్రదమితితదర్థః. కోజాగర్తి జాగరణం యథార్థజ్ఞానం తద్వాన్ క ఇతి ప్రశ్నార్థః వివేకీ సారాసారవిచారో వివేక స్తద్విశిష్టస్య యథార్థజ్ఞాన ముదేతి తేన స ఏవ జాగర్తీత్యుత్తరార్థః,అన్యథా నూలవిషయానుభవరూపజాగరణమపి నిద్రై

1 పాఠతోఽప్యనభ్యాసః.

వేతిభావః, అనేన "యానిశాసర్వభూతానాం తస్యాం జాగర్తిసంయమీ" తి గీతావ్యాఖ్యాయతే. జన్తోర్నిద్రాకా? ఉత్తరం-మూఢతా అజ్ఞతా అనయా నిద్రామూఢతయోరేకరూపత్వాన్మూఢతా నిద్రేత్యర్థః. సాయత్రాస్తి స మనుష్యోఽపి జన్తుః క్రిమిమశకతుల్య ఇతి జన్తోరిత్యుక్త్యా వ్యజ్యతే.

తా. మనుజుఁడై పుట్టినతరువాత సరియగు ప్రవర్తనచేత బ్రతుకుటయే బ్రతికినట్లుగాని ఎట్లో ఒకట్టు పొట్టఁబోసికొనుచుండుటగాదనియు, చదువు సభ్యసింపక పోవుటయే సోమరితనమనియు, యుక్తాయుక్తవిచార మెఱింగినవాఁడే జాగరూకుఁడనియు, అట్టి విచారణలేక మూఢుఁడయి యుండువాఁడే నిద్దురపోతనియు భావము.

శ్లో. [నళినీదళగతజలవత్తరళం కిం] యౌవనం ధనం చాయుః,
[కథయపునః కే శశినః కిరణసమాః] సజ్జనా ఏవ. ౧౧

టీ. నళినీదళగతజలవత్=తామరపాకులోని యుదకమువలె, తరళం కిం=చలించునదియేది? (ఉ) యౌవనం=వయస్సు, ధనం చ=ధనము, ఆయుః=ఆయుస్సు, / శశినః=చంద్రునియొక్క, కిరణసమాః=కిరణములతో సమానులగువారెవరో? పునః కథయ=మఱల చెప్పుము. (ఉ) సజ్జనా ఏవ=సత్పురుషులే.

వ్యా. నలినీదళం కమలినీపత్రం తత్ర గతో విద్యమానో యో జలలవ ఉదకలేశ స్తద్వత్తరళమస్థిరం కిమితి ప్రశ్నః, ఉత్తరం-యౌవనం తారుణ్యం ధనం విత్తం ఆయుః ప్రసిద్ధం ఏతత్త్రియం కమలినీపత్రగతోదబిన్దువదస్థిరమిత్యర్థః. ఇదంపురుషార్థానుకూలమిత్యస్య నశ్వరత్వం జ్ఞాత్వా శీఘ్రం పురుషార్థసిద్ధిః కార్యేతిభావః. శశధరశ్చన్ద్ర స్తస్య కరాః కిరణానుకారిణ స్తద్వత్తాపహారకాః, కే? ఉత్తరం- సజ్జనాః. చన్ద్రకిరణానామివ సజ్జనానాం సుఖహేతుత్వం ప్రసిద్ధం.

తా. తామరాకు నీటియందు చలనము ఎట్లు స్వభావమో అట్లేయౌవనము, ధనము, ఆయువు ఇవి చంచలములు. అనఁగా ధనము ఒకనికుండునేని వానిదగ్గరనే సర్వకాల మాధన మట్లేయుండుననిగాని ఇప్పుడున్నయౌవనమే సర్వదా తనకుండుననిగాని తలఁపవలదనియు, చంద్రకిరణములు వీరు వారను భేదములేక అందఱకు మనస్సునకానందము నెట్లు కలుగఁజేయునో, అట్లేసత్పురుషు లగువారలు అందఱకు సమానులయి చరింతురు.

౧౨ శ్లో. [కోనరకః] పరవశతా [కిం సౌఖ్యం] సర్వసంగవిరతిర్యా,
[¹కిం సాధ్యం] భూతహితం [ప్రియమపి కిం ప్రాణినామసవః].

టీ. కోనరకః=నరకమనఁగానేమి? (ఉ) పరవశతా=పరాధీనము,/ కిం సౌఖ్యం=సౌఖ్యమనేమి? (ఉ) యా=ఏయది? సర్వసఙ్గవిరతిః=సకలసంగపరిత్యాగము,/ కింసాధ్యం=సంపాదింపదగినది ఏది? (ఉ) భూతహితం=ప్రాణులకిష్టమయినది,/ ప్రాణినాం=ప్రాణులకు, ప్రియమపి కిం=ప్రియమగునది ఏయది? (ఉ) అసవః=ప్రాణములు.

వ్యా. నరకః కుమ్భీపాకాది నరక ఇవ దుఃఖప్రదః కః, ఉత్తరం-పరవశతా పరాధీనత్వం నరకవన్నానా క్లేశమిత్యర్థః, సౌఖ్యం సుఖం కిం, ఉత్తరం-సర్వస్య విషయమాత్రస్య సఙ్గ ఆసక్తి స్తస్యా విరతి ర్విరామో వైరాగ్యమితియావత్ తత్సుఖసాధనత్వాత్సుఖమిత్యర్థః, యేన విషయానుసంధానం విహాయచిత్తం సుఖరూపాత్మాకారం భవతీతి, సాధ్యం సంపాదనీయం కిం ఉత్తరం-భూతహితం భూతానాం ప్రాణినాం హితం కర్తవ్యమిత్యర్థః తచ్చ తద్దయయాభవతి. సాచగీతాసు:— దయాభూతేష్వలోలత్వమితి జ్ఞానసాధనత్వేనోక్తేతి తత్సాధ్యం భూతహితాచరణం పరం శ్రేయస్కర

1 కిం సత్యం.

మితిభావః. ప్రాణినాం ప్రియం కిం ఉత్తరం అసవః ప్రాణాః తే చ ప్రాణినా ముపకారకా అతః ప్రాణిహితం సాధ్య మితిభావః.

తా. నరకమందున్న వానికి సౌఖ్యము లేశ మాత్ర మయినను లేక సర్వదా దుఃఖ మెట్లు కలిగియుండునో అట్లేపరాధీనత యని తెలుపుట కీ యుత్తర మిచ్చియున్నాఁడు. భూతములకు మేలొనర్చుటయే జనులకు చేయఁదగిన పని యనియు, ప్రాణులకు ప్రియతమమయినది ప్రాణము లనియుఁ జెప్పఁబడి యున్నది.

శ్లో. [కిందాన మనాకాంక్షం] [కిం మిత్రం] యన్నివర్తయతి పాపాత్,
[కోఽలంకార] శ్శీలం [కిం వాచాం మండనం] సత్యం. ౧౩.

టీ. కిందానం=దాన మన నెట్టిది? (ఉ) అనాకాంక్షం=ప్రత్యుపకారము కోరక ఇచ్చునది,/కిం మిత్రం=స్నేహితుఁ డెవఁడు? (ఉ) పాపాత్=పాపమునుండి, యన్నివర్తయతి=ఎవఁడు మఱలింపఁజేయునో వాఁడు,/కోఽలంకారః=భూషణ మెద్ది? (ఉ) శీలం=సత్స్వభావము,/వాచాం=వాక్కులకు, మండనం కిం=భూషణ మెయ్యది? (ఉ) సత్యం=సత్యవచనము.

వ్యా. దీయతే తద్దానం కిం ఉత్తరం-అనాకాంక్షం ఇచ్ఛారహితం, యస్మై దీయతే తతస్సకాశాత్ దయమానస్యాస్య స్పృహా ఆదానేచ్ఛా యత్ర నాస్తి తద్దానమిత్యర్థః. ఏతత్తు ముఖ్యం సాత్వికం దానం ఉక్తంచ భగవతా:—'దాతవ్యమితి యద్దానం దీయతేఽనుపకారిణే, దేశే కాలేచపాత్రేచ తద్దానం సాత్వికం స్మృత'మితి. మిత్రం కిం ఉత్తరం-పాపా దుఃఖహేతో ర్యన్నివర్తయతి పరావర్తయతి తన్మిత్ర మిత్యర్థః అలంకారః కః భూషణం కిమిత్యర్థః శీల మిత్యుత్తరం "శీలం స్వభావే సద్వృత్తే" ఇత్యభిధానాత్ దయా వాత్సల్య ప్రియభాషణౌదార్య ధైర్యాద్యుపస్థాపకః కోఽపి సంస్కారవిశేషః సంస్కారజన్య ఉత్తమః స్వభావః యథాకాలం యథాదేశం యథాశక్తి స్వా

నసంధ్యాజపవాజాహోమదానాదిసదాచారశ్చశీలం తదేవాలంకారఇత్యర్థః. అత ఉక్తం-"దానేనపాణిర్నతు కంకణేన" నేత్యాది. శ్లో. 'దాతృత్వం ప్రియ వక్తృత్వం ధీరత్వ ముచితజ్ఞతా, అభ్యాసేనన లభ్యన్తే చత్వారస్సహజాగుణా' ఇతి. వాచాం భాషణస్య మండనం భూషణం కిం ఉత్తరం-సత్యం యథార్థత్వం భూషణత్వం, కించ సత్యం మహాప్రభావమపి "సత్యేనోత్తంభితా భూమి" రితి శ్రుతేః.

తా. దాన మనఁగా ప్రత్యుపకారమునుగాని ఫలమునుగాని కోరక నిష్కాముఁడై పాత్రయందు ఇచ్చుటగాని యేదియో యొకతలంపు మనసునం దుంచుకొని యిచ్చుట గాదనియు, మిత్త్రుఁ డనఁగా స్నేహితుని చిత్తము ననుసరించి తిరుగువాఁడు గాడనియు, ఇక నేమన తప్పుత్రోవయందు ప్రవేశించునేని ఆ మార్గమునుండి వానిని మఱలించువాఁడనియు అర్థము. ఒక కవీశ్వరుఁ డీయర్థముననే "సకిం సఖా సాధు నశాస్తి యోఽధిపం" అని చెప్పియున్నాఁడు. సత్స్వభావము భూషణముగాని కంకణాదులు గావని భావము.

14 శ్లో. [కిమనర్థఫలం] మానః [[1]సుసంగతిః కాచ] సుఖసహా మైత్రీ,
[సర్వవ్యసనవినాశే కోదక్షః] సర్వథా త్యాగీ. ౧౪

టీ. కిమనర్థఫలం=అనర్థమే ఫలముగాగలదిఏది? (ఉ) మానః=అభిమానము,/సుసంగతిః కా=మంచి సంబంధ మెద్ది? (ఉ) సుఖసహా=పరులసుఖమును చూచి యోర్చెడి, మైత్రీ=స్నేహము,/సర్వవ్యసనవినాశే=సకలదుఃఖములఁ బోఁగొట్టుటయందు, దక్షః కః=సమర్థమైనదేది? (ఉ) సర్వథా=అన్ని విషయములందును, త్యాగీ=త్యాగముకలవాఁడు.

వ్యా. అనర్థో దుఃఖం ఫలం యస్యతత్ కిమితి ప్రశ్నే ఉత్తరం-మానః

1 కాసుఖదా సాధుజనమైత్రీ.

దేహాదౌ అభిమానః సర్వానర్థమూల మిత్యర్థః. సుసంగతిః శోభనాసంగతిః సంబంధో యస్యాస్సా కా ఉత్తరం- సుఖసహా సుఖింసహతే సాసుఖసహా పరేషాం సుఖాభిలాషిణీయా మైత్రీ సర్వత్ర మిత్రతా సోత్తమసంబంధా సంపాద్యా మహాఫలత్వాదిత్యర్థః. సర్వంవ్యసనం సంకటంతస్య వినాశేదక్షోవిచక్షణఃకః ఉత్తరం- సర్వథాసర్వప్రకారేణత్యాగీసంగరహిత స్తస్య కిమపి సంకటం నాస్తీత్యర్థః.

తా. సకల అనర్థములకును మూల మెయ్యది? యనుప్రశ్నకు అభిమాన ముండుటయే సకలనర్థములకు కారణమని యుత్తర మిచ్చుటచేత మానము అనఁగా తాను గొప్పవాఁడననియు, తనకే అందఱు భృత్యులయి చరింపవలయు ననియు తలంచుట సత్పురుషలక్షణముగాదు. సత్కార మభిలషించుట బ్రాహ్మణునకు నింద్యమని ఈవిధముగ జెప్పియున్నారు.

శ్లో. సన్మానా ద్బ్రాహ్మణో నిత్య ముద్విజేత విషాదివ.
అహేరివగ్ణాత్ భీత స్సన్మానా స్మరణాదివ,
కుణపాదివయ స్త్రీభ్య స్తం దేవా బ్రాహ్మణం విదుః.

అనఁగా విషమునుగాంచిన ఏవిధంబున భీతిచెందునో అట్లే తనకు పరుల సత్కారాధిక్యము సలిపిరేని భయపడవలయుననియు; ఋణ మొనర్చుట యనిన సర్పమును చూచినట్లును, సన్మాన మొనర్పవచ్చిన మరణము వచ్చినట్లును, స్త్రీలను గాంచిన శవమునుగాంచినటులను తొలంగువాఁడు బ్రాహ్మణుఁడని పండితవాక్యము. సకల సౌఖ్యములను, పరలోకమును కలుగచేయుటయందు సమర్థమగునది సత్సంగతి కంటె మఱొక్కటి లేదు. ఇందులకు ప్రమాణములు:—

"సత్సంగతిః కథయ కిం నకరోతిపుంసాం."

శ్లో. సత్సంగత్వే నిస్సంగత్వం నిస్సంగత్వే నిర్మోహత్వం,
నిర్మోహత్వే నిశ్చలతత్త్వం నిశ్చలతత్త్వే జీవన్ముక్తిః.

అని ప్రాచీనులే చెప్పియున్నారు. ఇట్టి సత్సహవాసముచేత నిర్మోహత్వమును చెందిన మనస్సుగలవారికి గల దుర్విషయవాసనలన్నియు తమంతట తాముగనే వదలిపోవును. అట్టివాసనాక్షయము గలవారలే జీవన్ముక్తులు. శుక, వామదేవ, భరతాదులీకోటిలోనివారలే యని గ్రహింపవలయును. అట్టి నిస్సంగులగువారికి ఎట్టి లోకవ్యవహారజ్ఞానముకలిగినను వారిని అది బాధింపఁజాల దని జ్ఞానవాసిష్ఠమున చెప్పఁబడియున్నది.

శ్లో. కృష్ణో భోగే శుక స్త్యాగే నృపౌ జనకరాఘవౌ,
వసిష్ఠః కర్మనిరతః పంచైతే జ్ఞానసమ్మతాః.

జనకమహారాజు రాజ్యము నొనర్చుచున్నను అతనికిఁ గలమహోదార్థ్యముచేత నతఁడెంతమాత్రమైనను లౌకికసంబంధములందు తనమనస్సును పోనీయక చరించినటుల గ్రంథములందుఁ గనఁబడుచున్నది.—

శ్లో. కర్మణైవ హి సంసిద్ధి మాస్థితా జనకాదయః.
దుష్టాన్ శిక్షయత స్తస్య శిష్టానప్యనుగృహ్ణతః,
న కశ్చి త్పక్షపాతోఽస్తి శీతోష్ణసమదర్శినః,
రాజ్యం ప్రశాసత స్తస్య విదేహస్య మహీపతేః,
న రాజ్యవిషయై ర్లేపః పద్మపత్రామ్భసో యథా.

శ్రీరాముఁడు సీతావియోగాదిదుఃఖాదికము లనుభవించినటుల తోఁచినను అతఁడును జనకాదితుల్యుఁడుకాని సామాన్యుఁడు కాఁడు.—

శ్లో. సీతావియోగఖిన్నోఽపి హత్వా రావణ మాహవే,
శివలింగం ప్రతిష్ఠాప్య యజన్నశ్వమేధకైః.
బ్రహ్మహత్యావిముక్తోఽపి రజకోక్త్యపమానతః,
ప్రాప్తసీతాం పరిత్యజ్య ముహుః ఖిన్నోఽపి రాఘవః.
చిదానందమయోరామః బ్రహ్మాత్మైకత్వదర్శనాత్,
దశవర్ష సహస్రాణి దశవర్ష శతానిచ.
శశాస పృథివీమేనాం జీవన్ముక్తోఽపిరాఘవః.
రాజేతి నావమంతవ్యో రామోజ్ఞానవతాంవరః,
బ్రహ్మవిత్ భవతి బ్రహ్మేత్యుక్త్వాబ్రహ్మైవనాన్యథా.

అన్నివిషయములందును త్యాగముగలవాఁడు ప్రధానుఁడు. అనఁగాకామ్యములయం దెప్పుడును మనస్సునుపోనీయకయుండుట త్యాగ మనఁబడును.

శ్లో. కామ్యానాం కర్మణాం న్యాసం సన్న్యాసం కవయో విదుః.

అని గీతాశాస్త్ర ప్రమాణము కలదు. కావున అట్టిత్యాగబుద్ధి కలవానికి వ్యసన మనునది కలుగనే కలుగదు.

శ్లో. కోఽన్ధో యోఽకార్యరతః
కో బధిరోః యశ్శృణోతి న హితాని,
కోమూకో యఃకాలే
ప్రియాణివక్తుం న జానాతి. ౧౫

టీ. కోఽన్ధః=గుడ్డివాఁడెవఁడు? (ఉ) యః=ఎవఁడు? అకార్యరతః= దుష్కృత్యమునం దాసక్తికలిగియుండునో/కో బధిరః= చెవిటి వాఁడెవఁడు? (ఉ) యః=ఎవఁడు? హితాని=హితోపదేశమును, నశృణోతి=వినఁడో/, కో మూకః=మూగవాఁడెవఁడు? (ఉ) యః= ఎవఁడు? కాలే= సమయమునందు, ప్రియాణి=హితవాక్యములను, వక్తుం=చెప్పుటకు, నజానాతి=గుర్తెఱుంగడో.

వ్యా. అన్ధః కః అన్ధసమః కః ఉత్తరం- అకార్యం నిషిద్ధం తత్ర రతః ఆసక్తః సోఽన్ధతుల్య ఇత్యర్థః. బధిరః కః ఉత్తరం-యోహితాని నశృణోతి సబధిర ఇత్యర్థః. మూకః కః ఉత్తరం- ప్రియాణి ప్రియంసుఖం తత్సాధనాని వాక్యాని కాలే సమయే వక్తుం యో నజానాతి సమూక ఇత్యర్థః.

తా. పుట్టంధునికంటె దుష్కృత్యము లొనర్చువాఁడే హీనుఁడు. ఏలయన; పుట్టంధునకు జ్ఞానముండును గావున పరలోకవిఘాతుకములగు కృత్యములను చేసికొనఁడు; అట్లే తనకు మేలొనరించి సజ్జనుల హితవచనముల వినని వాఁడే చెవిటివాఁడుగాని ఇతరుఁడు గాఁడనియు, మూగవానికి ఊహలున్నను తెలుపుటకు చేతగాదు గావున వానిమనసునందున్న తలంపులు పరుల కెట్లు మేలొనర్చవో అట్లే సకాలమునందు హితమును బోధింపకయుండు ఉదాసీనుఁడును అగుచున్నాఁడు. అనఁగా వాఁడే మూగవాఁడనుట.

16 శ్లో. కింమరణం మూర్ఖత్వం కించానర్ఘం యదవసరేదత్తం,
ఆమరణాత్ కింశల్యం ప్రచ్ఛన్నం యత్కృతంపాపం.

టీ. కింమరణం=చావుతో సమాన మయినదేది? (ఉ) మూర్ఖత్వం=మూర్ఖుఁడైయుండుట,/కించానర్ఘం=అమూల్యమగునది ఏయది? (ఉ) యదవసరే దత్తం=సకాలమునం దేయ్యది ఇవ్వఁబడునో,/ఆమరణాత్ =మరణమువరకు, శల్యం కిం=శల్యమువలె బాధించునది ఎద్ది? (ఉ) ప్రచ్ఛన్నం యత్కృతంపాపం=రహస్యముగ చేయఁబడిన పాప మేది గలదో అది.

వ్యా. మరణం మరణతుల్యం కిం ఉత్తరం- మూర్ఖత్వం శాస్త్రవ్యవహారయో రనభిజ్ఞత్వం మూర్ఖస్య స్వపరోపయోగాభావాత్తత్త్వం మరణసమమిత్యర్థః. అనర్ఘం అమూల్యం కిం అవసరే తత్తత్సమయే యద్దత్తమన్నాది తదమూల్యమిత్యర్థః. అతఉక్తం 'అవసరపఠితావాణీ గుణగణరహితాఽపి శో

భతేపుంసా, మితి అన్యథా హానిః 'కాహానిస్సమయచ్యుతే' రిత్యుక్తేః ఆమ రణాత్, మరణపర్యంతం శల్యం బాణాగ్రమివదుఃఖప్రదం కిం ఉత్తరం యత్ ప్రచ్ఛన్నం ప్రాయశ్చిత్తమకృత్వాగోపితం పాపం తత్ అనిష్కాసిత శల్యమివ జన్మాంతరేఽపి దుఃఖప్రదమిత్యర్థః.

తా. తనకు తెలియక తెలిసినవారలు చెప్పెడిదానిని వినక యుండువాఁడు మూర్ఖుఁడు. అట్టి మూర్ఖత కలిగియుండుట మ రణముతో సమానము. ఏలయన ఇట్టి మూర్ఖత్వముచేతనే దుర్యోధనుఁడును, రావణుఁడును, మరణము నొందినటుల నీతి శాస్త్రజ్ఞులీ శ్లోకమును చెప్పుచున్నారు.

శ్లో. ద్వావిమౌ పురుషౌ మూర్ఖౌ దుర్యోధనదశాననౌ,
గోగ్రహం వనభంగంచ దృష్ట్వా యుద్ధప్రవర్తకౌ.
మూర్ఖ్య మేవ తయో రాసీన్మరణస్య తు కారణం.

దానమనఁగ దేశకాలపాత్రముల నెఱింగి ఇచ్చుటఁ గా ని ఏదియోయొకటి యొకనికి ఇచ్చుటగాదు. ఆయాసమయము నెఱింగి ఇచ్చునది సాత్వికదానమని పెద్దల యభిప్రాయము. ఏయే సమయమునం దెయ్యది ఇచ్చుట శ్రేష్ఠమో పూర్వులు వచించియున్నారు.

శ్లో. దుర్భిక్షేచాన్నదాతారం సుభిక్షే ధనదాయినం,
హేమంతే వస్త్రదాతారం గ్రీష్మేంబువ్యజనప్రదం.
శ్లో. ఆతపే ఛత్రదాతారం పాదుకాప్రదమేవ చ,
ఆర్తత్రాణవిధాతారం దానశౌండం ప్రచక్షతే.
శ్లో. తదోశ్యకాలే యద్దత్తం కించిదప్యధికం భవేత్,
అన్నస్య క్షుధితం పాత్రం రోగార్తస్యాపి చౌషధం.

ఏదియైన చెడుపనిచేసినవాఁడు తా నొనర్చినపనికి తగిన

శిక్షను రాజు మొదలగువారివలన పొందునేని ఆశిక్ష ననుభవిం చువరకే కష్ట మనుభవించి పిదప ఆవిషయమును తలంపకయే సుఖముగ నుండును. అట్లు గాక తా నొనర్చిన పనిని రహస్య ముగ నుంచునేని ఇట్టి యకృత్యమును చేసితిని గదా! యని; సర్వదా మనమునందు వ్యథచెందును గాన అదియే వాని కెల్ల ప్పుడు శల్యమువలె యుండునని భావము. ఏలయన, మరణిం చినపిదప నరకబాధ నెంతయో అనుభవింతును గదా! యని ఎప్పుడు దుఃఖించుచుండును.

శ్లో. బుభుత్సు స్సేవతే వృద్ధం బిభేతి చ నృపాత్ఖలః,
ప్రచ్ఛన్న పాపకృత్కిల్బిశ్యే దాజీవం భగవద్భయాత్.
శ్లో. గురురాత్మవతాంశాస్తా శాస్తారాజాదురాత్మనాం,
అంతః ప్రచ్ఛన్నపాపానాం శాస్తా వైవస్వతో యమః.

17 శ్లో. [కుత్రవిధేయో యత్నో] విద్యాభ్యాసేసదౌషధే దానే,
[అవధీరణా క్వకార్యా] ఖల పరయోషి త్పరధనేషు. ౧౭

టీ. యత్నః=ప్రయత్నము, కుత్రవిధేయః=దేనియందు చేయవల యును? (ఉ) విద్యాభ్యాసే=విద్యల చదువుటయందును, సదౌషధే= (రోగ ములువచ్చిన) మంచియౌషధముల సేవించుటయందును, దానే= ఇచ్చుటయం దును,/అవధీరణా=నిరసనబుద్ధి, క్వకార్యా=ఎచ్చట చేయవలయును. (ఉ) ఖ లపరయోషి త్పరధనేషు- ఖల=దుర్జనులయందును, పరయోషిత్=పరస్త్రీల యందును, పరధనేషు=పరుల ధనమునందును.

వ్యా. యత్నః కుత్రవిధేయః ఉత్తరం-విద్యాభ్యాసే వేదాదిచతుర్దశ విద్యాః తాసాంఅభ్యాసే. అధ్యయనే తథాసదౌషధేరోగేప్రాప్తేసతి ఉత్తమే రోగపరిహారసమర్థే ఔషధే దానే చ యత్నః కర్తవ్య ఇత్యర్థః. అతఉక్తం "అజరామరవత్ ప్రాజ్ఞో విద్యామర్థం చ సాధయేత్, గృహీతఇవకేశేషు

మృత్యునా ధర్మమాచరేత్, యతో 'నాదత్తముపతిష్ఠతే' ఇతి అవధీరణా అనాదరః క్వకార్యా ఉత్తరం- ఖలేదుర్జనే తథాపరయోషితి పరస్త్రియాం పరధనే ఆసక్తిర్న కర్తవ్యేత్యర్థః.

తా. ప్రయత్నపూర్వకముగ మనుజుఁ డొనర్పవలసిన దేది యనుప్రశ్నమునకు విద్యల నభ్యసించుట, సదౌషధముల సేవించుట, దానముసేయుట అను మూఁడుత్తరము లీయఁబడినవి. విద్యాభ్యాస మనఁగ, యొక్కక్షణమయినను వ్యర్థముగ బోనీయక దేశమునకు, కాలమునకు, కులమునకు తగినటుల అర్థకారిగనుండునట్లుగ చదివినదికాని ఏదియో ఒకటి వర్ణించుట కాదు.

శ్లో. క్షణశః కణశశ్చైవ విద్యా మర్థంచ సాధయేత్,
విద్యామర్థకరీం యత్నా దార్జయే ద్బుద్ధిమాన్నరః.
విద్యాం సమభ్యసే ద్ధీమా న్దేశకాలకులోచితాం.

అట్టివిద్యను బాల్యమునందే చదువవలయునుగాని యౌవన మాసన్నమయినసమయమున చదువ దలఁచుట మూర్ఖత్వమని పండితుల యభిప్రాయము.

శ్లో. శైశవేఽభ్యస్తవిద్యానాం యౌవనే విషయైషిణాం,
వార్ధకే మునివృత్తీనాం యోగేనాంతే తనుత్యజాం.
శ్లో. మాతుః కుచౌపరిత్యజ్య యావత్కాంతాకుచౌ స్పృశేత్,
తావదేవాభ్యసే ద్విద్యా మిహలోకసుఖావహం.
శ్లో. కాంతాకుచౌ పరిత్యజ్య యావదంగేషు పాటవం.
తావదేవాభ్యసే ద్విద్యాం పరత్రసుఖదాయినీం.

ఈరెండుశ్లోకములు కొంచము చమత్కారముగ వ్రాయఁబడియుండుటచేత తాత్పర్యము వ్రాయుచున్నాడను. తల్లిపాలుత్రాగుటమానినతరువాత స్త్రీసంభోగమునకభిలాషకలిగెడుకాలమునకు లోపలనే ఇహలోకమునకువలయు సుఖమును సంపాదించుట కుపయోగించు విద్యన్ను చదువవలయును. సంభోగాసక్తివదలి దేహమునందు పటుత్వముపోకమునుపే పరలోకమున కుపయోగించు బ్రహ్మవిద్య నభ్యసింపవలయును.

శ్లో. శరీరమాద్యం ఖలు సర్వసాధనం దేహే సరోగేతు నచార్థసిద్ధిః,
అరుగ్ణతాం దార్ఢ్యమపీహ లబ్ధుం సదౌషధం కాయపటుత్వసాధకం.
శ్లో. సంపాద్యవైద్యానుభవేన శాస్త్రకల్పాదిసంసేవనయా రసాయనం,
భుక్త్వైహికం పుత్రిఫలంచలబ్ధ్వా దేహంత్యజేద్యోగవశేనముక్త్యై.

అని చెప్పియుంటచేత సదౌషధముల సేవించి రోగాదుల బాధలు లేక దేహమును పోషించుకొనవలయునని భావము. తిరస్కారబుద్ధి దుర్జనులయందును పరస్త్రీలయందును పరధనమందును చేయవలయు నన్నందులకు కారణమేమనఁగా దుర్జనుని శిక్షింప దలఁచినవాఁడెదురుతిరిగి ప్రబలశత్రువై అపకారము చేయుచుండును. స్నేహముచేసినను మనలకపకారి యగును. కావున వానియం దుపేక్షచేయవలయునని చెప్పినారు.

శ్లో. శాసనే ప్రతిపక్షీ స్యా ల్లాలనే వర్ధతే ఖలః,
తస్మా దుపేక్షా కర్తవ్యా దుర్జనే సావధీరణా.

పరస్త్రీలను, పరధనములను మనము ఆసించకూడ దని భావముగాని వారిని నిందింపవలయునని గాదు.

శ్లో. [కాహర్నిశమనుచింత్యా] సంసారాసారతానతుప్రమదా,
[1][కాప్రేయసీవి]కరుణా[కిందాక్షిణ్యం.]మహన్మైత్రీ. ౧౪

1 కాప్రేయసీ విధేయా కరుణాదీనేషు సజ్జనే మైత్రీ.

టి. అహర్నిశం=రాత్రింబగళ్ళు, కా=అనుచింత్యా= స్మరింపఁదగినదివి? (ఉ)సంసారాసారతా=సంసారమునిస్సారమయినదని (తలంపవలయును. ప్రమదా=స్త్రీ. నతు=స్మరింపఁబడగూడదు, ప్రేయసీవ=ప్రీతిగల పత్నివలె హిత మొనర్చునది ఏది? (ఉ) కరుణా=జీవులయందు దయ, కిం దాక్షిణ్యం=దాక్షిణ్యమన నేమి? (ఉ) మహన్మైత్రీ=మహాత్ములయొక్క మైత్రి కలిగింపజేయునదియే.

వ్యా. అహర్నిశం సర్వకాల్లం కా అనుచింత్యా స్మర్తవ్యా ఉత్తరం- సంసారస్య అసారతా నశ్వరతా విచార్యే త్యర్థః. అనేనవిచారేణ స్త్రీపుత్రాది ప్రపంచవిరక్త్యా స్వహితసాధనే ప్రవృత్తి ర్భవతీతిభావః. ఏతత్ జ్ఞానసాధనం ఉక్తంచ భగవతా "జన్మదుఃఖజరావ్యాధి దుఃఖదోషాదిదర్శన"మితి నతు ప్రమదా ధ్యాతవ్యా యత్స్మరణేనస్వహితే ప్రమాదో భవత్యతోనస్మర్తవ్యేతి ప్రమదాపదాభిప్రాయః. ప్రేయసీవకా అతిప్రీతి విషయ గుణయుక్త పతివ్రతా స్త్రీవద్ధితసంపాదినీకేతి ప్రశ్నార్థః ఉత్తరం- కరుణా ప్రాణిమాత్రే దయా యయా సర్వంమిత్రంభూత్వాహితమిచ్ఛతి సాకరుణా అవశ్యం సంపాద్యేతి ఉత్తరార్థః దాక్షిణ్యం విచక్షణత్వం కిం ఉత్తరం- మహన్మైత్రీ యేన మహతాంమైత్రీ సంపద్యతే తదేవ దాక్షిణ్యమిత్యర్థః.

తా. సర్వకాల సర్వావస్థలయందు మనుజుఁడు తలంపవలసినవిషయ మేమి? యనుప్రశ్నకు సంసారమునందు సారము లేదనియు స్త్రీలను తలంప వలనుపడదనియు అని . తెలిసికొనుమని సమాధానము నిచ్చియున్నాఁడు.

శ్లో. కణ్ఠగతైరప్యసుభిః కస్యహ్యాత్మానశక్యతే జేతుం?,
[1]మూర్ఖస్యశంకితస్యా విశదస్య తథా కృతఘ్నస్య.

టీ. కణ్ఠగతైరప్యసుభిః=కంఠమునకువచ్చిన ప్రాణములచేతను, కస్య=

1 మూర్ఖస్య శంకితస్య చ విషాదినోవా కృతఘ్నస్య.

ఎవనియొక్క, ఆత్మా=చిత్తము, జేతుం=జయించుటకు, నశక్యతేహి=సమర్థము గాదు. (ఉ) మూర్ఖస్య = మూర్ఖునియొక్కయు, అశంకస్య = నిత్యసంశయముగలవానియొక్కయు, అవిశదస్య = మలినునియొక్కయు, తథా = అదేవిధముగ, కృతఘ్నస్య = చేసినమేలు మఱచువానియొక్కయు.

వ్యా. కణ్ఠగతైరప్యసుభిః ప్రాణసంకటే ప్రాప్తేఽపి జాతు కదాచిత్ కస్యాత్మా చిత్తం నార్ద్ర్యతే నవ్యాకులం భవతి ఉత్తరం- మూర్ఖస్య అవివేకిత్వాత్ అశంకస్య లోకలజ్జారహితత్వాత్ అవిశదస్య అచతురత్వాత్ కృతఘ్నస్య లోభాదిభి రుప్తత్వాత్ ఏతేషాం చతుర్ణాం మనః ప్రాణ సంకటేఽపి నభిద్యతీత్యర్థః.

తా. మూర్ఖత్వము కలిగినవానికిని, మలినునికిని ఎన్నాళ్లు బోధచేసినను వానికి విషయజ్ఞానముండదు. కావున అట్టిమూర్ఖుల కెట్టి విషయమును తెలుపజాలరని భావము.

శ్లో. [1]కః పూజ్యః సద్వృత్తః
కమధమమాచక్షతే చలితవృత్తం,
కేన జితం జగదేత
త్సత్యతితిక్షావతా పుంసా. ౨౦

టీ. కః పూజ్యః = పూజింపఁదగినవాఁ డెవఁడు? (ఉ) సద్వృత్తః= మంచి ప్రవర్తనముకలవాఁడు, కం = ఎవనిని? అధమమాచక్షతే = నీచుఁడని చెప్పెదరు. (ఉ) చలితవృత్తం = మంచి ప్రవర్తనములేని వానిని, ఏతత్ జగత్ =ఈ ప్రపంచము, కేనజితం=ఎవనిచేత జయింపఁబడినది. (ఉ) సత్యతితిక్షావతా = సత్యవచనము సహనము గల, పుంసా = పురుషునిచేత.

వ్యా. పూజ్యో బహుమానార్హః కః ఉత్తరం- సద్వృత్తః సత్ ఉత్తమం శిష్టానాం సంమతం వృత్తమాచరణం యస్య స పూజ్య ఇత్యర్థః

1 కస్సాధు స్సద్వృత్తః కమధమమాచక్షతేత్వ సద్వృత్తం.

అధమః పూజానర్హాం కమాచక్షతే వదన్తి ఉత్తరం- చలితవృత్తం ఆచార భ్రష్టం మానానర్హాం బ్రువన్తీత్యర్థః ఏతత్ జగత్ కేనజితం స్వాధీనం కృతం ఉత్తరం - సత్యతితిక్షావతా సత్యవచనసహనశక్తిభ్యాం యుక్తేన పుంసా పురుషేణ విశ్వంజిత మిత్యర్థః.

తా. లోకమునందు సద్వర్తనము కలిగియుండువానికి పూజ్యతయు, దుర్వర్తనముగలవానికి నీచతయు కలుగును.

శ్లో. [[1]కస్మైనమ స్సురైరపి క్రియతేహి]
దయావతాం ప్రధానాయ,
[[2]కస్మా దుద్విజితవ్యం]
సంసారారణ్యతస్సుధియా. ౨౧

టీ. సురైరపి=దేవతలచేతను, కస్మై = ఎవనికొఱకు? నమః క్రియతే హి = నమస్కారము చేయఁబడును. (ఉ) దయావతాం=దయగలవారిలో, ప్రధానాయ=ముఖ్యుఁడైనవానికి,/సుధియా = విద్వాంసునిచేత, కస్మాత్= దేనివల్లనుండి, ఉద్విజితవ్యం = ఉద్వేగము నందవలయును. (ఉ) సంసారారణ్యతః = సంసారమను అరణ్యమునుండి.

వ్యా. నమః నమస్కారః సురైరపి దేవైరపి కస్మైక్రియతే ఉత్తరం- దయావతాం ప్రధానాయదయావతాం మధ్యే ముఖ్యాయ యయా పర దుఃఖం దృష్ట్వాచిత్తం ద్రవతి తాదృగ్దయావిశిష్టాయేత్యర్థః. ఉక్తంచ:- “సజ్జనస్యహృదయం నవనీతం యద్వదంతి కవయస్తదలీకం, అన్య దేహవిల సత్పరితాపాత్ సజ్జనో ద్రవతి నోనవనీత' మితి. సుధియా బుద్ధిమతా కస్మా దుద్విజితవ్యం అత్ర లఘూపధగుణాభావః సంజ్ఞాపూర్వకోవిధిర నిత్యఇతి పరిభాషణాత్. ఉత్తరం- సంసారో దేహాది ప్రపంచో అరణ్యమివదుస్తర

1 కస్మై నమాంసి దేవాః కుర్వంతి దయావతాం ప్రధానాయ.
2 కస్మాదుద్వేగస్స్యా త్సంసారారణ్యతస్సుధియా.

స్తస్మాత్ సంసారస్య దుఃఖరూపత్వం జ్ఞాత్వా ముక్త్యాయతితవ్యమితిభావః.

తా. దయగల మనుజుఁడు దేవతలచేతసైతము పూజింపఁ బడును.

౨౨ శ్లో. [కస్యవశే ప్రాణిగణ]
స్సత్యప్రియభాషిణో వినీతస్య,
[[1]క్వస్థాతవ్యం [న్యాయ్యే].
దృష్టాదృష్టార్థలాభాయ.] ౨౨

టీ. ప్రాణిగణః = జీవసమూహము, కస్య వశే = ఎవనియధీనమునం దుండును? (ఉ) వినీతస్య = వినయముగల, సత్యప్రియభాషిణః = సత్యమును ప్రియమును మాటలాడు వానియొక్క,/దృష్టాదృష్టార్థలాభాయ = ఇహపరలోక విషయములాభముకొఱకు, క్వస్థాతవ్యం = ఎచటనుండవలయును. (ఉ) న్యాయ్యే = న్యాయమార్గమునందు.

వ్యా. ప్రాణిగణః ప్రాణిసముదాయః కస్యవశే వశ్యః కస్యభవతీత్యర్థః. ఉత్తరం - సత్యం యథార్థం ప్రియం తాస్తువాచః సభాయోగ్యయాశ్చమత్కృతికారకాః స్వేషాం పరేషామన్యేషాం విదుషామ విదుషామపీత్యుక్త ప్రకారం శ్రవణమనోహరం యో భాషతే వదతి వినయ సంపన్నశ్చతస్యేత్యర్థః దృష్టార్థా ఐహికధనధాన్యాదయః అదృష్టార్థా పారలౌకికా అమృతాదయస్తేషాం లాభాయ ప్రాప్త్యర్థం క్వ కుత్ర స్థాతవ్య మితిపృష్టే ఉత్తరం - న్యాయ్యే న్యాయోనామశాస్త్రదర్శితః అర్థసాధన ప్రకారః తస్మాదనపేత మచ్యుతం తత్ర న్యాయార్జితే స్థాతవ్యమిత్యర్థః యథాశాస్త్రం ప్రవృత్తౌ ఉభయలోక సిద్ధి రితిభావః.

తా. లోకమునందుండు వారందఱు సత్యమును పలుకు ప్రియభాషికి వశులయియుందురు.

1 క్వస్థాతవ్యం న్యాయ్యే పథి దృష్టాదృష్టలాభాధ్యే.

శ్లో. [విద్యుద్విలసితమివకిం] దుర్జనసంగ స్తథాయువతయశ్చ,
[కులశీల నిష్ప్రకంపాః[1] కేకలికాలేఽపి] సత్పురుషాః. ౨౩

టీ. విద్యుద్విలసితమివ కిం = మెఱుపువలెనుండునది ఏది? (ఉ) దుర్జనసంగః = దుర్జనుల సహవాసము, తథా = అదేవిధముగ, యువతయశ్చ = స్త్రీలును,/కలికాలేఽపి = కలియుగమునందును, కులశీలనిష్ప్రకంపాః = కులాచారములనుండి చలింపనివారు, కే = ఎవరు? (ఉ) సత్పురుషాః = సత్పురుషులు.

వ్యా. విద్యుత్ చపలా తస్యా విలసితం క్షణికప్రకాశ స్తద్వదస్థిరం కిం ఉత్తరం-దుర్జనసంగః ఖలమైత్రీ తథా యువతయః ప్రాప్తయౌవనా అంగనాశ్చ చంచలా ఇత్యర్థః తత్ర విశ్వాసోనకర్తవ్య ఇతిభావః. అతఏవ "ఖలసజ్జనయోర్మైత్రీ జలప్రస్తరలేఖవ" దితి. "విశ్వాసోనైవకర్తవ్యః స్త్రీషురాజకులేషుచే"తి 'అంకేస్థితాఽపి యువతీ పరిశంకనీయే'తి, కులం సత్కులస్తదుచితం శీలం సదాచార ఉత్తమస్వభావశ్చ తాభ్యాం నిష్ప్రకంపాః కలికాలే ఽపి సన్మార్గవిరోధిని కలియుగేఽపి కే ఇతిప్రశ్నే ఉత్తరం-సత్పురుషాః దుస్తరోఽపి కలికాలః పుణ్యప్రభవాన్నాకలయితుం సమర్థ ఇతి కలావపి సుశీలా జీవన్ముక్తాః సంతీతిభావః.

తా. స్త్రీలసౌఖ్యము మెఱుపువలె నిలుకడ లేదు గావున దానిని కోరవలదనియు, ఎట్టికష్టకాలమునందును పూజ్యులు తమ కులాచారాదికమును విడువరనియు భావము.

శ్లో. [చింతామణేరివదుర్లభమిహాకిం] [2]కథయేచతుర్భద్రం,
[కింతద్వదన్తిభూయః [3]ప్రవిగతతమసోవిశేషేణ.] ౨౪

1 పంచాః కే కలికాలేఽపి సజ్జనా ఏవ.

2 కథయామితచ్చతుర్భద్రం.

3 విధూతతమసోవిశేషేణ.

దానంప్రియవాక్సహితంజ్ఞానమగర్వంక్షమాన్వితంశౌర్యం,
విత్తంత్యాగసమేతం దుర్లభమేత చ్చతుర్భద్రం. ౨౫

టీ. ఇహ=ఈలోకమునందు, చింతామణిరివ=చింతామణివలె, దుర్లభకిం=దుర్లభమయనది ఏది? (ఉ) చతుర్భద్రం=చతుర్భద్రమని, కథయే=చెప్పుచున్నాను./ప్రవిగతతమసః=నశించిన యజ్ఞానముగల విద్వాంసులు, తత్=ఆచతుర్భద్రమనిన, విశేషేణ=మిక్కుటముగ, కిం వదంతి=ఏమి యని చెప్పుచున్నారు.

టీ. ప్రియవాక్సహితం=మంచిమాటలతోఁగూడిన, దానం=ఇచ్చుటయును, అగర్వం=అహంకారములేని, జ్ఞానం = జ్ఞానమును, క్షమాన్వితం=ఓర్పుతోఁకూడిన, శౌర్యం= శూరత్వమును, త్యాగసమేతం=ఈవిగల, విత్తం=ద్రవ్యమును, ఏతత్=ఈ, చతుర్భద్రం=చతుర్భద్రము, దుర్లభం=(పొందుటకు) అశక్యమయినది.

వ్యా. చింతామణీ రత్నవిశేష స్తద్వదిహలోకేకిం దుర్లభం దుష్ప్రాపం ఉత్తరం-చతుర్భద్రం చతుర్ణాం భద్రాణాం కల్యాణకరాణాం సమూహశ్చతుర్భద్రం త చ్చింతామణి రివ దుర్లభ మిత్యహం కథయే బ్రవీమీత్యర్థః తదేవ విశేషేణ జ్ఞాతుం పృచ్ఛతి కిం తదితి ప్రవిగతతమసః అజ్ఞానరహితాః విద్వాంసః కిం భూయః కిం పునః విశేషేణ భేదేన తత్ చతుర్భద్రం వదన్తి వర్ణయంతి.

వ్యా. ప్రియవాచా మృదువినయయుక్తవచనేన సహితం యుక్తంబహుమాన పురస్సరం దానం ఏకం భద్రం తథా అగర్వం అహం విద్వాన్ ఇత్యభిమానరహితం జ్ఞానం వ్యుత్పన్నత్వం ద్వితీయం భద్రం క్షమా అపరాధసహనం తేన అన్వితం యుక్తం శౌర్యం సత్యపిసామర్థ్యే అపరాధాన్ సోఢ్వాపశ్చాద్యథాన్యశాసనేన ప్రభావావిష్కార స్తృతీయం భద్ర మిత్యర్థః త్యాగః సత్పాత్రార్పణం తేనసమేతం యుక్తం విత్తం ధనధాన్యాదిచతుర్థం భద్రంఏత చ్చతుర్భద్రం దుర్లభం పృథివ్యాం విరలమిత్యర్థః త్యాగేనవిత్తసం

వర్ధనమపి భవతి ఉక్తంచ "ఉపార్జితానాంవిత్తానాం త్యాగ ఏవహి రక్షణం, తటాకోదరసంస్థానాం పరీవాహ ఇవాంభసాం" ఇతి. కించ—"పూర్వపుణ్యావిభవవ్యయలబ్ధాః సంపదో విపద ఏవవిమృష్టాః, పాత్రపాణికమలార్పణమాసాం తాసు శాంతికవిధిర్విధి దృష్టః" ఇతి ఏతచ్చతుర్భద్రం మోక్షసాధన మపి "యజ్ఞేన దానేన తపసా నాశకేన" న కర్మణా న ప్రజయాధనేన త్యాగేనైకే అమృతత్వమానశు రితి శ్రుత్యాచిత్తశుద్ధిద్వారాజ్ఞానసాధనత్వోక్తేః.

తా. ఈలోకమునందు చింతామణియను రత్నరాజము కోరినకోర్కెల నెల్లను ఎట్లుకలుగఁజేయునో అట్లే సకలసౌఖ్యములను కలుగఁజేయునది ఏది యను ప్రశ్నకును చతుర్భద్రమను యుత్తరము నిచ్చియున్నారు. చతుర్భద్ర మననేమి యనుమాటకు, ౧ వినయవచనముకలిగి ఇచ్చుదానము, ౨ గర్వరహితమయిన జ్ఞానము, ౩ సహనముకలిగిన శౌర్యము, ౪ ఈవిగలిగిన ద్రవ్యము. ఈనాలుగును చతుర్భద్రములు.

శ్లో. [కఃకులకమలదినేశః] సతిగుణవిభవేఽపియోనమ్రః,
[కింశోచ్యం] కార్పణ్యం [సతివిభవేశస్త]మౌదార్యం. ౨౬.

టీ. కులకమలదినేశః=కులమను తామరను వికసింపఁజేయుటకు సూర్యునివంటివాఁడు, కః=ఎవఁడు? (ఉ) గుణవిభవేసత్యపి=మంచిగుణములు విభవము కలిగియున్నను, యః=ఎవఁడు? నమ్రః=విధేయతకలవాఁడో,/కిం శోచ్యం=శోచింపతగినది ఏది? (ఉ) కార్పణ్యం=లోభిత్వము,/ సతివిభవే=భాగ్యమున్నప్పుడు, శస్తం (కిం)=శ్రేష్ఠమయినది? (ఉ) ఔదార్యం=దాతృత్వము.

వ్యా. కులం వంశస్తదేవ కమలం తస్య దినేశ ఇవ సూర్యఇవ ప్రకాశకః ఉత్తరం- గుణవిభవేసతి సౌందర్య సౌజన్యాది సద్గుణయుక్త విభవే

ఐశ్వర్యే సత్యపియో నమ్రో వినయసంపన్నః నతుగర్వారూఢః స సూర్యఇవ కులప్రకాశః కులప్రసిద్ధికర ఇత్యర్థః విభవేసతి సంపత్తౌసత్యాంకిం శోచ్యం నింద్యం ఉత్తరం-కార్పణ్యం కృపణత్వం శస్తం ప్రశస్తం కిం విభవే సతి ఔదార్యం దాతృత్వం ప్రశస్తమిత్యర్థః.

తా. విద్యావిభవములు కలిగినకొలఁది నమ్రులయి యుండువారలు వంశమునకు కీర్తికరులనియు, తదితరులు కారనియు భావము.

శ్లో. [పరధనహృదయహారాకా] సమ్యక్కవితా వివేకవత్తాచ,
[కంనస్పృశతి విపత్తిః] వృద్ధస్యవచోఽనువర్తినం దాంతం. ౨౭

టీ. పరధనహృదయహారాకా=ఇతరులయొక్క ధనమును, హృదయమును హరించునది ఏది? (ఉ) సమ్యక్కవితా=చక్కనికవిత్వము, వివేకవత్తాచ=తెలివికలిగి యుండుట,/విపత్తిః=ఆపద, కం న స్పృశతి=ఎవనినంటదు? (ఉ) వృద్ధస్య=వృద్ధునియొక్క, వచోఽనువర్తినం=మాట ననుసరించునట్టియు, దాంతం=జితేంద్రియుఁడైనట్టియు.

వ్యా. పరస్య ధనం హృదయం మనశ్చ హరతి ఏతాదృశీకా ఉత్తరం-సమ్యక్కవితానిర్దోషకావ్యం వివేకవత్తాచ ప్రశస్తబుద్ధిమత్త్వం తథాహి కవ యస్య కవిత్వశక్తిరస్తి సకావ్యేన మనోరంజయిత్వా రసిక ప్రభోస్సకాశాద్ధన మాహరతి—అత ఉక్తం కావ్యప్రకాశే 'కావ్యం యశసేర్థకృతే' ఇతి. తథా బుద్ధిమతి వివేకిని పుంసిలోకానాం మనః ప్రసరతిచ కవయోఽపి రసికానేవాద్రియంతే నత్వరసికాన్. అతఉక్తం-" అరసికేషు కవిత్వ నివేదనం శిరసి మాలిఖ మాలిఖ మాలిఖ" ఇతి, విపత్తిః కం పురుషం న స్పృశతి న ప్రాప్తాభవతి వృద్ధస్యజ్ఞానవయోభ్యామధికస్యయోవచోనుసరతితం దాంతం జితేంద్రియం చ విపర్న స్పృశతీత్యర్థః.

తా. చక్కనికవిత్వము కలిగియుండువానికి రసికవర్యు

లగువా రందఱు వశవర్తులయి ధనాదికము నిత్తురు. పెద్దల వచనము ననుసరించు వారల కెప్పుడును ఆపదలులేవు.

శ్లో. [కస్మైస్పృహయతికమలా] [1]విమలచరిత్రాయనీతివృత్తాయ,
[త్యజతిచకం సహసా] ద్విజ[2]గురుదేవవినిందకంచ సాలస్యం.

టీ. కమలా=లక్ష్మి, కస్మై స్పృహయతి=ఎవనిని కోరును? (ఉ) విమలచరిత్రాయ=పరిశుద్ధమయిన నడవడికగలవానికొఱకును, నీతివృత్తాయ=న్యాయమయినవర్తనముగలవానికొఱకును,/ కం=ఎవనిని? సహసా=శీఘ్రముగ, త్యజతిచ= (లక్ష్మి) వదలును. (ఉ) ద్విజగురుదేవవినిందకం=బ్రాహ్మణులను, గురువులను, దేవతలను నిందించువానిని, సాలస్యం= ఆలస్యముగలవానిని.

వ్యా. కమలా లక్ష్మీః కస్మై స్పృహయతి కం పురుషం ఇచ్ఛతి ఉత్తరం-విమలం శుద్ధం యథాశాస్త్రంచరిత్ర మాచరణం యస్యతస్మై తథా నీత్యా న్యాయేన వృత్తం వ్యవహారోయస్యతస్మైస్పృహయతి త మిచ్ఛతీత్యర్థః. యోహి సదాచార సంపన్నో న్యాయవృత్త్యా జీవతి తత్ర లక్ష్మీః స్థిరా కమలా సహసా అకస్మాత్ కం త్యజతి ఉత్తరం- యః బ్రాహ్మణాన్ గురూన్ మాతాపిత్రాది పూజ్యాన్ దేవాన్ నిన్దతి తం సాలస్యం ఉద్యోగరహితం చ త్యజతి అత ఉక్తం "ఉద్యోగసారిణీ లక్ష్మీ" రితి.

తా. కులధర్మము ననుసరించి న్యాయమార్గమున సంచరించువానికి సంపదలు గలుగును. అట్లుచేయక పూజ్యులను నిందింపుచు ప్రయత్నరహితుఁడయి యుండువానికి సంపదలు గలుగవు.

శ్లో. [కుత్రవిధేయోవాసః] సజ్జననికటేఽథవా కాశ్యాం,
[కఃపరిహార్యోదేశః] పిశునయుతో [3]లుబ్ధభూపశ్చ. 29

1 త్యజలసచిత్తాయ నీతివృత్తాయ.
2 గురుసురనిందాకరంచసాలస్యం. 3 లుబ్ధభూపశ్చ.

టీ. వాసః, కుత్రవిధేయః=మనుష్యుఁడుండదగిన స్థలమెద్ది, (ఉ) సజ్జననికటే=సాధువులసమీపమునందుగాని, అథవా=కానియెడల, కాశ్యాం=కాశియందుగాని,/ పరిహార్యోదేశః=వదలిపెట్టఁదగినతావు, కః=ఏది? (ఉ) లుబ్ధభూపస్య = లోభియగురాజుయొక్క సంబంధము గలిగినట్టియు, పిశునయుతః=నీచులగు జనులుగలదియు.

వ్యా. వాసః కుత్రవిధేయః ఉత్తరం-సజ్జనానాం సాధూనాం నికటే సమీపే అథవా కాశీక్షేత్రే వాసః కర్తవ్యః అథవా శబ్దః సాధుసహవాసాపేక్షయా కాశీవాసస్య గౌణత్వమాహ-ఉక్తం చ శ్రీమద్భాగవతే:—

శ్లో. 'నహ్యమ్మయాని తీర్థాని న దేవా మృచ్ఛిలామయాః, తే పునంత్యురుకాలేన దర్శనా దేవసాధవ.' ఇతి కోదేశః పరిహార్యః త్యాజ్యః ఉత్తరం- యోదేశోలుబ్ధభూపస్య విషయలోభేన అన్యాయకర్తుః రాజ్ఞః యశ్చ పిశునైర్దుర్జనైర్యుతో యుక్తః సదేశః పరిహార్య ఇత్యర్థః.

తా. మనుష్యుఁడు సుజనుల సమీపమునం దుండునేని వారి యాచరణము మొదలగువానిని తాను సైత మనుకరించి ఇతరులకు మేలొనర్చును. కావున సాధుజన సమీపమునందు నివసించుట ప్రధానమనియు, రెండవపక్షము పుణ్యక్షేత్రమగు కాశికాపురియందనియు చెప్పియున్నాఁడు.

30 శ్లో. [కేనాశోచ్యఃపురుషః] ప్రణతకలత్రేణ ధీరవిభవేన,
[ఇహభువనే కశ్శోచ్యః] సత్యపివిభవేనయోదాతా. 30

టీక. పురుషః=పురుషుఁడు, కేన=దేనిచేత, అశోచ్యః=శోచింపఁదగఁడు; (ఉ) ప్రణతకలత్రేణ = ఆజ్ఞానువర్తినియగు పత్నిచేతను, ధీరవిభవేన=బుద్ధియు సంపదయు గలిగియుండుటచేతను,/ ఇహభువనే = ఈలోకమునందు, కశ్శోచ్యః= శోచింపఁదగినవాఁడెవఁడు? (ఉ) సత్యపివిభవే=సంపదయున్నను, యః=ఎవఁడు? న దాతా=దాతకాఁడో.

వ్యా. పురుషః అశోచ్యః శోకానర్హః స్తుత్యః కేన భవతి, ఉత్తరం— యస్యకలత్రం పుత్త్రాదికుటుంబం ప్రణత మనుకూల మాజ్ఞావర్తి విభవః పరంపరాగతస్థిరాసంపత్తిః తాభ్యాంపుమాన్ స్తుత్య ఇత్యర్థః, ఇహ భువనే శోచ్యః హావ్యర్థ జీవితోఽయ మితి శోకవిషయః కోభవతి ఉత్తరం— విభవే సత్యపి దాతుం సామర్థ్యే సత్యపి యః దాతా యాచకాయ అన్నధనపాత్రాది నదదాతి సశోచ్య ఇత్యర్థః; అతఉక్తం నైషధీయే:—

శ్లో. 'యాచమాన జనమానసవృత్తేః పూరణాయ బతజన్మ నయస్య,
తేన భూమి రతిభారవతీయం నద్రుమైర్నగిరిభి ర్నసముద్రైః' ఇతి.

తా. మనుష్యుఁడై జన్మించినవానికి మంచిసంపదయు, వశంవద యగుపత్నియు కలిగియుండునేని వాఁడు కీర్తనీయుఁ డనియు, ఉండియు పరుల కిచ్చుటకు మనసురానివాఁడు నింద్యుఁడనియు భావము. ఈయర్థమునే ప్రాచీనకవి ఇటుల చెప్పియున్నాఁడు:—

శ్లో. రమ్యారామానిజకులవధూ; స్త్యాగభోగాయవిత్తం
వక్త్రేవాణీసరసకవితా; శంకరే చిత్తవృత్తిః,
సద్భిస్సంగో వపుషిదృఢతా; సత్కులేజన్మ పుంసాం
దిగ్ధిగ్ధారా దనశనపదం; స్వర్గ మేకాంతదుర్గం.

శ్లో. [కిమహర్నిశమనుచింత్యం[1]] కేశవచరణాంబుజ నేషుచంచలతా,
[కాచసభాపరిహార్యా] హీనాయా వృద్ధసచివేన. ౩౧

టీక. అహర్నిశం=రాత్రింబగళ్ళు, కిమనుచింత్యం=తలచవలసినది ఏది? (ఉ)కేశవచరణౌ=పరమేశ్వరుని పాదములు, జనేషు=జన (సముదాయ) మునందు, చంచలతా=అస్థిరత్వమును, / కాచసభాపరిహార్యా=ఎట్టిసభ

1 భగవచ్చరణం నసంసారః, చక్షుష్మంతోఽప్యన్ధాః కేస్యుర్యేనాస్తికామనుజాః.

పరిహరింపఁదగినది ? (ఉ)వృద్ధసచివేన = విద్యావయోవృద్ధుఁడగు మంత్రిచేత, యా=ఏసభ, హీనా = హీనమయినదో, సా= ఆసభ పరిహరింపఁదగినది.)

వ్యా. అహర్నిశం సర్వదా కించింత్యం స్మర్తవ్యం ఉత్తరం— కేశవచరణౌ శ్రీహరిపాదకమలే స్మర్తవ్యే, తథా జనేషు పుత్రమిత్రకలత్రాదిషు చంచలతాక్షణభంగురతాదిచస్మర్తవ్యేత్యర్థః విషయేభ్యోవిరజ్యభగవద్ధ్యానం సుఖకరం మహాఫలం తత్కర్తవ్య మితిభావః కాసభా పరిహార్యా త్యాజ్యా ఉత్తరం-యారాజసభా వృద్ధసచివేన ప్రధానేన హీనా రహితాసాత్యాజ్యేత్యర్థః. వృద్ధత్వంచ శాంతత్వ న్యాయప్రవీణత్వాది గుణవిద్యావయోభిః.

తా. బ్రతికియుండునపుడు మనుష్యుఁ డెప్పుడు దేనిని స్మరించుచుండునో అదియే మరణసమయమునందును అభ్యాసవశముచేత నుండును. మరణసమయమున నెయ్యది యుండునో అదియే తదనంతరమున పొందును. కావున రాత్రింబగళ్ళు భగవదనుచింతము చేయవలయునని చెప్పఁబడినది.

ఇందులకు ప్రమాణవచనములు:—

శ్లో. జీవతో యాదృశాభ్యాస స్తస్యాంతే తాదృశీ స్మృతిః,
అభ్యాసయోగయుక్తేన చేతసాఽనన్యగామినా,
తద్బ్రహ్మాస్మీతి విజ్ఞాయ బ్రహ్మప్రాప్నోత్యసంశయం,

శ్లో. అంతకాలేచ మామేవ స్మరన్ముక్త్వా కళేబరం,
యః ప్రయాతి సమద్భావం యాతినా స్త్యత్ర సంశయః.

శ్లో. [బ్రూహిస్ఫురతిచకావా] స్వభ్యస్తానిర్మలావిద్యా,
[ప్రాణాదపికోరక్ష్యః] కులధర్మ స్సాధుసంగశ్చ. ౩౨

టీ. కావా=ఎయ్యది? స్ఫురతిచ=సమయమునకు స్ఫురించునో; బ్రూహి=పలుకుము. (ఉ) స్వభ్యస్తా=గురుసమీపమున చక్కఁగ చదివినట్టి

యు, నిర్మలా=నిర్దుష్టమయిన, విద్యా=విద్య,/ప్రాణాదపి= ప్రాణమునకంటె, కోరక్ష్యః =రక్షింపఁదగినదియేది?(ఉ)కులధర్మః=వంశధర్మము, సాధుసంగశ్చ= సజ్జనులసహవాసము.

వా. కావాస్ఫురతి సమయే ఉపతిష్ఠతి శోభతే చ ఉత్తరం యా స్వభ్యస్తా సుష్ఠు ఉత్తమప్రకారేణ గురుసమీపే శంకాసమాధానపూర్వకం పునః పునరతా అతఏవ నిర్మలా నిర్దోషా విద్యా శోభతే అధ్యేతుః పరేషాం చోపయుజ్యతీత ఇతిభావః ప్రాణాదపి కోరక్ష్యః రక్షణాగ్రహ ఉత్తరం-కులధర్మః కులపరంపరాగతం సత్కర్మేత్యర్థః. సాధుసహవాసశ్చ ప్రాణవత్ రక్షణీయ ఇత్యర్థః. కులధర్మస్యారక్షణే మహాననర్థ ఉక్తో అర్జునేనగీతాయాం:— "ధర్మే నష్టేకులంకృత్స్న మధర్మోఽభిభవత్యపి" ఇత్యాదినా సాధుసంగంవినా సర్వథాసంసారూపానర్థ నివృత్తిస్తు నభవతీత్యపి ప్రసిద్ధం లోకవేదయోః.

శ్లో. [*కః పంగురిహ ప్రథితో] వ్రజతిచ యో వార్ధకే తీర్థం,
[కింతీర్థమపిచముఖ్యం] చిత్తమలంయన్నివర్తయతి. 33

టీ. ఇహ=ఈలోకమునందు, పంగుః =కుంటివాఁడని, కః ప్రథితః= ఎవనికి ప్రసిద్ధి? (ఉ) యః = ఎవఁడు? వార్ధకే=ముసలితనమునందు, తీర్థ= తీర్థయాత్రనుగూర్చి, వ్రజతిచ = వెళ్ళునో,/ ముఖ్యం = ముఖ్యమయిన, తీర్థం = పుణ్యస్థలము, కిమపి చ = ఏది? (ఉ) యత్ = ఏది, చిత్తమలం = మనోమాలిన్యమును, నివర్తయతి = పోఁగొట్టునో.

తా. వృద్ధత్వము వచ్చిన పిదప తీర్థయాత్రలు మొదలగునవి చేయఁదలఁచిన యెడల బలము మొదలగునవి లేక యాత్ర చేయజాలక మార్గమధ్యమున సంభవించు కష్టములవలన యాత్రలవలన లభించు చిత్తశుద్ధికి బదులుగ చిత్తక్లేశము నను

* ఇవి మొదలుకొని నాగరగ్రంథమునందు లేవు. ఆంధ్రముద్రిత గ్రంథమునుండి గ్రహింపఁబడినవి.

భవించుట కలుగును. కావున వృద్ధత్వమున తీర్థయాత్ర చేయఁదలఁచినవాఁడే కుంటివాఁడని చెప్పఁబడినది. ఈయర్థమునే ప్రాచీనకవి యిటుల చెప్పియున్నాఁడు:—

శ్లో. శీతేఽతీతేవసనః; మశనం వాసరాంతే; నిశాంతే
క్రీడారంభః కువలయదృశాం; యౌవనాంతే వివాహః,
సేతోర్బంధం పయసిచలితే; వార్ధకే తీర్థయాత్రాం;
విత్తేనష్టే వితరణ; మహో! కర్తుమిచ్ఛంతి మూఢాః.

తీర్థమనఁగ మనోమలమును నివర్తించునది యని గాని కేవల జలమాత్రములు కావు. అనఁగా హానియందుగల భావన ప్రధానమని భావము.

శ్లో. [కింస్మర్తవ్యం పురుషైః] హరినామసదా నయావనీభాషా,
[కోహినవాచ్యస్సుధియా] పరదోషశ్చానృతం తద్వత్.

టీ. పురుషైః = పురుషులచేత, కిం స్మర్తవ్యం = స్మరింపఁదగినది ఏది? (ఉ) సదా = ఎల్లప్పుడు, హరినామ = భగవన్నామము, యావనీభాషా = మ్లేచ్ఛభాష, న = స్మరింపఁదగదు./సుధియా = విద్వాంసునిచేత, కోహి న వాచ్యః = ఏమిచెప్పఁదగదు, (ఉ) పరదోషః=ఇతరుల దోషము, తద్వత్ = అవేవిధముగ, అనృతం = అసత్యమును.

తా. మనుజున కెప్పుడు పరులొనర్చిన దోషములను ఎత్తిచూపకుండుట యుత్తమము. ఏలయన; తమ్ములను నిందించుచున్నాఁడని తలంచి వారితనిని గూడ హింసింతురు. ఇది సామాన్యముగ చెప్పిన మాటగాని శాసింపదగువారలు తప్పుచేసిన యెడల వారిని ఏమియు ననవలదని చెప్పవచ్చినదికాదు. అసత్య మెప్పుడు పలుకగూడదు.

శ్లో. [కిం సంపాద్యం మనుజై]ర్విద్యా
విత్తం బలం యశః పుణ్యం,
[కస్సర్వగుణవినాశీ]లోభ
శ్శత్రుశ్చకః కామః. ౩౬

టీ. మనుజైః = మనుష్యులచేత, కిం సంపాద్యం = ఏమి సంపాదింపఁబడవలయును. (ఉ) విద్యా = విద్య, విత్తం = ద్రవ్యము, బలం = బలము, యశః = కీర్తి, పుణ్యం = పుణ్యము,/సర్వగుణవినాశీ = అన్నిగుణములను నశింపచేయునది, కః=ఏది? (ఉ) లోభః=లుబ్ధత్వము, శత్రుశ్చకః= శత్రు వెవఁడు? (ఉ) కామః = కామము.

తా. మనుష్యుఁడు ప్రయత్నపూర్వకముగ విద్యమొదలగు వానిని సంపాదింపవలయుననియు లుబ్ధత్వమును వహింపరాదనియు భావము.

శ్లో. [కాచసభా పరిహార్యా] హీనా యా వృద్దసచివేన,
[ఇహ కుత్రావహిత స్స్యా న్మనుజః] కిలరాజసేవాయాం.

టీక. కాచసభా=ఎట్టిసభ, పరిహార్యా=వదలిపెట్టఁదగినది? (ఉ) యా=ఏసభ,వృద్ధసచివేన=వయోవంతుఁడగు మంత్రిచేత, హీనా=హీనమయినదో,/మనుజః=మనుష్యుఁడు, ఇహ=ఈలోకమునందు, కుత్ర=ఏవిషయములో, అవహితస్స్యాత్= జాగ్రతకలిగి యుండవలయును. (ఉ) రాజసేవాయాం కిల=రాజసేవయందు.

తా. పదునుగల కత్తిని తాకువాఁడు ఎంతటిజాగ్రతను వహించునో అట్లే రాజసేవయందు జాగరూకతను వహించవలయును. ప్రాచీనకవి ఈవిషయమునం దిట్లు చెప్పియున్నాఁడు:—

శ్లో. రాజసేవా మనుష్యాణా మసిధారావలేహనమ్,
వ్యాఘ్రం గాత్ర పరిష్వంగో వ్యాలీవదనచుంబనమ్.

శ్లో. [ప్రాణాదపి కోరమ్యః] కులధర్మ స్సాధుసంగశ్చ,
[కాసంరక్ష్యా] కీర్తిః పతివ్రతా నైజబుద్ధిశ్చ. ౩౭

టీక. ప్రాణాదపి=ప్రాణమునకంటె, కో రమ్యః=రమ్యమయినదేది? (ఉ)కులధర్మః=కులవృత్తి, సాధుసంగశ్చ=సజ్జన సహవాసము,/ కాసంరక్ష్యా=రక్షింపఁ దగినది ఏది? (ఉ) కీర్తిః=యశస్సు, పతివ్రతా=పతివ్రతయగుపత్ని, నైజబుద్ధిశ్చ=తనయొక్క బుద్ధియు.

తా. ప్రాణములకంటె ప్రీతిగ కులధర్మమును పరిపాలింపవలయును. క్రొత్తకీర్తిని సంపాదించునది ఎట్లున్నను ఉన్న కీర్తిని చెడఁగొట్టుకొనఁదగదు.

శ్లో. [కాకల్పలతాలోకే] సచ్ఛిష్యా యార్పితా విద్యా,
[కోఽక్షయ వృక్షస్స్యా ద్విధివత్సత్పాత్రదత్తదానంయత్.

టీక. లోకే=లోకమునందు, కల్పలతా కా=కల్పవల్లి (తో సమానముగానది) ఏది? (ఉ) సచ్ఛిష్యాయ=యోగ్యుఁడగు శిష్యునకు, అర్పితా=ఇవ్వఁబడిన, విద్యా విద్య,/అక్షయవటవృక్షః=నాశములేని వటవృక్షము, కస్స్యాత్=ఏదియగును. (ఉ) యత్=ఏది? విధివత్=యథావిధిగ, సత్పాత్రదత్తదానం=యోగ్యున కివ్వఁబడినదానమో.

తా. కల్పవల్లిక శాఖోపశాఖలు కలిగి సకలకామములనెట్లు సమకూర్చునో అట్లే సచ్ఛిష్యుఁడు గ్రహించు విద్య వారివారి కతఁడు చెప్పి వృద్ధిచేయును. కావున అట్టియుపమానము చెప్పఁబడినది. పాత్రయందు స్వల్పముగనైనను కాలమునందు దాన మొనర్చితిమేని వటబీజమువలె వృద్ధియై సర్వదా ఫలప్రదమగును.

శ్లో. [కిం శస్త్రం సర్వేషాం] యుక్తి [ర్మాతాచకా] ధేనుః,
[కిన్ను బలం] యద్ధైర్యం [కో మృత్యు] ర్యదవధానరహితత్వం.

టీక. సర్వేషాం=అందఱకు, శస్త్రం కిం=శస్త్రమువంటిదియేది? (ఉ) యుక్తిః=ఉపాయము,/ మాతాచకా=తల్లియెవరు ? (ఉ) ధేనుః=ధేనువు,/ కిన్ను బలం=బలమేది? (ఉ) యత్ ధైర్యం=ఏదిధైర్యమో,/ కోమృత్యుః=మృత్యువెవఁడు? (ఉ) యత్=ఏది, అవధానరహితత్వం=జాగరూకత లేకయుండునో.

తా. ఇతరసాధనము లెన్నియున్నను అవి యుక్తికి సమానములుకావు. ధైర్యవిహీనుఁడు దుర్బలుఁడనియు జాగరూకతలేకపోవుటయే మరణ మనియు తాత్పర్యము. ఈచివర చెప్పినవిషయమునుగూర్చి భారతము, ఉద్యోగపర్వము, ౪-అధ్యాయము, ౪ శ్లోకము ద్వితీయార్థమున సనత్కుమార మహర్షి వాక్యముగలదు:—

శ్లో. ప్రమాదంవై మృత్యుమహం బ్రవీమి
తథాఽప్రమాద మమృతత్వం బ్రవీమి.

అని యున్నది.

శ్లో. [కుత్ర విషం] దుష్టజనే [కిమిహాశౌచం భవే] దృణం నృణాం,
[కిమభయమిహ] వైరాగ్యం [భయమపికిం] విత్తమేవసర్వేషాం.

టీ. కుత్ర విషం = విషమెచ్చట ? (ఉ) దుష్టజనే= దుర్జనునియందు,/ నృణాం = మనుష్యులకు, ఇహ = ఇచట, కిమాశౌచం భవేత్ = అశుచిత్వమేమి యగును. (ఉ) ఋణం = ఋణబాధ,/ ఇహ = ఇచట, అభయం కిం = అభయమేమి? (ఉ) వైరాగ్యం=నిరాశగలిగి యుండుట,/ సర్వేషాం= అందఱకు, భయమపి కిం=భీతినొనర్చునది ఏది? (ఉ) విత్తమేవ= ద్రవ్యమే.

తా. సర్పము మొదలగు విషజంతువులకంటె దుర్జనుఁడే అధిక విషముగలవాఁడనియు, పురుషునకు ఋణముండినయెడల దానిని తీర్చునంతకాలము వాఁడపరిశుద్ధుఁడనియు తాత్పర్యము. ఇందు ఋణమనఁగా ఇతరులసమీపమున తీసికొనినద్రవ్యము మాత్రమేకాదు. ఇక నేమన వేదమునందు చెప్పఁబడిన దేవర్షిపితౄఋణములును మనుష్యుఁడవశ్యము తీర్చవలయును. వీనికన్నిటికి తగిన ప్రమాణవచనంబుల నిచ్చుచున్నాఁడను.

శ్లో. వృశ్చికస్య విషంపుచ్ఛే, మక్షికస్య చ మస్తకే,
తక్షకస్యచ దంష్ట్రాయాం సర్వాంగే దుర్జనస్యచ.

శ్లో. ఋణగ్రస్తోఽశుచిర్భాతి సర్వకర్మస్వనర్హతాం.

శ్రు. జాయమానో వై బ్రాహ్మణః త్రిభిఋణవాజాయతే బ్రహ్మచర్యేణర్షిభ్యోయజ్ఞేన దేవేభ్యః ప్రజయా పితృభ్యః.

శ్లో. [కాదుర్లభానరాణాం] హరిభక్తిః [పాతకం చకిం] హింసా,
[కోహిభగవత్ప్రియస్స్యా] ద్యోన్యంనోద్వేజయేదనుద్విగ్నః.

టీ. నరాణాం = మనుష్యులకు, దుర్లభాకా = ప్రయాససాధ్యమేది? (ఉ) హరిభక్తిః = విష్ణుభక్తి,/ పాతకంచ కిం = పాపమేది? (ఉ) హింసా= ప్రాణులను బాధించుట,/ భగవత్ప్రియః కస్స్యాత్ = దేవునికి ప్రియుండెవ్వఁడగును? (ఉ) యస్స్వయమనుద్విగ్న స్సన్నన్యంనో ద్వేజయేత్సః = ఎవ్వఁడు తా నితరులవలన వెరవక నితరులను వెరపించఁడో వాఁడు.

తా. "దుర్లభా విప్రగోష్ఠీచ దుర్లభా భారతీకథా, దుర్లభా హరిభక్తిశ్చ గంగాస్నానం చ దుర్లభమ్" బ్రహ్మసభయందు చేరుట, భారతకథాశ్రవణము, భగవద్భక్తి, గంగాస్నానము ఈనాలుగును మనుష్యులకు దుర్లభము లని పురా

ణవచనము గలదు గాన మనుష్యునికి విష్ణుభక్తి గలుగుట దుర్లభమని భావము. ప్రాణులను దుఃఖపెట్టుట ముఖ్యపాపము. "పరోపకారః పుణ్యాయ పాపాయపరపీడనమ్" అన్యుల కుపకరించుట పుణ్యము కొఱకనియును, ఇతరులను పీడించుట పాపముకొఱకనియును మహాకవిసూక్తిగలదు. "అహింసాపరమోధర్మః" ప్రాణుల హింసింపకుండుట ఉత్తమధర్మంబని శ్రుతిస్మృతి ప్రమాణసిద్ధము. కాన నెవ్వరికిని హింసఁజేయరాదని భావము. "యస్మాన్నోద్విజతే లోకో లోకాన్నోద్విజతేచయః, హర్షామర్షభయోద్వేగైర్ముక్తో యస్సచమే ప్రియః" ఎవ్వనివలన లోకము వెరవదో, లోకమువల్ల నెవ్వఁడు వెరవఁడో, మఱియు చలింపఁడో మఱియు వ్యథింపఁడో సుఖదుఃఖభయకోపములచేత విడువంబడినవాఁ డెవ్వఁడో అట్టివాఁడు నాకు ప్రియుం డని శ్రీకృష్ణభగవాను లానతిచ్చిరి. కాన స్వపరభయచాంచల్యవ్యధాశూన్యుండు భగవత్ప్రియుం డగు ననుట.

శ్లో. కస్మాత్సిద్ధి స్తపసో బుద్ధిఃక్వను భూసురే కుతోబుద్ధిః,
వృద్ధోపసేవయా కేవృద్ధా యేధర్మతత్త్వజ్ఞాః. ౨౩

టీ. సిద్ధిః కస్మాత్ = సిద్ధిదేనివలన? (ఉ) తపసః = తపస్సువలన, బుద్ధిః క్వను = బుద్ధి యెవ్వరియందుండును? (ఉ) భూసురే = బ్రాహ్మణుని యందు,/కుతోబుద్ధిః = దేనివలన బుద్ధిగలుగును? (ఉ) వృద్ధోపసేవయా = పెద్దలను సేవించుటచేత,/కేవృద్ధాః = ఎవ్వరు పెద్దలు? (ఉ) యేధర్మతత్త్వజ్ఞాస్తే = ఎవ్వరు ధర్మముయొక్క యాథార్థ్యములు తెలిసినవారలో వారలే.

తా. "తపసస్సర్వకామాప్తిః" కోరికలన్నియుం దపస్సువలన ఫలించు నని ప్రమాణము గలదు గాన హిరణ్య

గర్భాదిశరీరధారులందఱును తపముచేతనే కార్యసిద్ధులను జెందిరని తెలియవలసినది. బ్రాహ్మణజాతివారికి మంచిబుద్ధిగలదు. పెద్దలనుసేవించినవారు బుద్ధిమంతులగుదురు. అనఁగా ధర్మరహస్యము నెఱిఁగినవారలే పెద్ద లనుట.

శ్లో. సంభావితస్యమరణా దధికం కిం దుర్యశోభవతి,
లోకేసుఖీభవేత్కో ధనవాన్ ధనమపిచకిం యతశ్చేష్టమ్.

టీ. సంభావితస్య మరణాదధికం కిం = మానితుం డైనవానికి మరణముకన్నను గొప్ప కష్టమేది? (ఉ) దుర్యశః = అపకీర్తి,/లోకేకస్సుఖీభవేత్ = లోకమునందు ఎవఁడు సుఖముగలవాఁ డగును? (ఉ) ధనవాన్ = సొమ్ముగలవాఁడు,/కిం ధనం = ఏది ధనము? (ఉ) యతశ్చేష్టం = దేనివలన తనకిష్టసిద్ధిగలుగునో అదియే.

తా. "సంభావితస్య చాకీర్తిర్మరణా దతిరిచ్యతే" మానవంతునికి పేరుజెడుట చచ్చుటకన్నను మిక్కిలి సంకటమగును. ఈలోకమునందు ధనముగలవాఁడే 'సుఖి' యనంబడును. కావలసినవాటిని గలుగఁజేయునదియే ధనమగును.

శ్లో. సర్వసుఖానాంబీజం కిం పుణ్యం దుఃఖమపికుతః పాపాత్,
కస్యైశ్వర్యం యః కిల శంకరమారాధయేద్భక్త్యా. ౨౪

టీ. సర్వసుఖానాంబీజం కిం = సుఖము లన్నిటికిని కారణమేది? (ఉ) పుణ్యం = సుకృతము,/ దుఃఖమపి కుతః = దుఃఖము దేనివలన గలుగును? (ఉ) పాపాత్ = పాపమువలన,/కస్యైశ్వర్యం = ఎవ్వనికి ఐశ్వర్యము గలుగును? (ఉ) యోభక్త్యాశంకరమారాధయేత్తస్య = భక్తిచేత శివపూజజేసినవానికి.

తా. "సుకృతీసుఖమాప్నోతి పాతకీ దుఃఖమశ్నుతే" పుణ్యవంతుఁడు సుఖపడును, పాపిష్ఠుఁడు దుఃఖపడును. "శివ

పూజావినాకశ్చిదీశ్వరోనభవేత్క్వచిత్" శివపూజచేయక యే ఎవ్వఁడైన నెప్పటికిని ప్రభువు కా జాలఁడని శాస్త్రసిద్ధాంతమగుటవలన ఐశ్వర్యము జెందినవార లందరు శివపూజచేసినవార లగుటంజేసి ఐశ్వర్యము వలయువారలు శివపూజ చేయ వలసినదని భావము.

శ్లో. [కోవర్ధతే] వినీతః [కోవాహీయేత] యోదృప్తః,
[కోనప్రత్యేతవ్యో] బ్రూతేయశ్చానృతంశశ్వత్. ౪౬

టీ. కోవర్ధతే = ఎవ్వఁడు వృద్ధిబొందుచున్నాఁడు? (ఉ) వినీతః = నమ్రుఁడు,/కోవాహీయేత = ఎవఁడు హీనుఁడగును? (ఉ) యోదృప్తః = ఎవ్వఁడు గర్వితుఁడో వాఁడు,/నప్రత్యేతవ్యః కః = నమ్మదగనివాఁ డెవ్వఁడు? (ఉ) యశ్శశ్వదనృతంబ్రూతే = ఎవ్వఁడు పలుమారు దబ్బర లాడునో వాఁడే.

తా. తగ్గి నడచికొనువాఁడు వర్ధిల్లును, గర్వించువాఁడు తగ్గిపోవును, అబద్ధమాడువాని నెవ్వరును నమ్మరు.

శ్లో. [కుత్రానృతేప్యపాపం] యచ్చోక్తంధర్మరక్షార్థమ్,
[కోధర్మోభిమతో] యశ్శిష్టానాం నిజకులీనానామ్. ౪౭

టీ. కుత్రానృతేప్యపాపం = ఏవిషయమం దనృతము పాపము గాదు? (ఉ) యచ్చోక్తంధర్మరక్షార్థం = ఏది స్వధర్మరక్షణార్థము చెప్పఁబడిన దబ్బరో,/ కోధర్మః = ఏది ధర్మము? (ఉ) నిజకులీనానాంశిష్టానామభిమతోయః = తనకులాచారముగల్గిన ఆస్తికులకు సమ్మతమయినది.

తా. స్వధర్మార్థముగ దబ్బర చెప్పితే పాపములేదు, తన జాతివారలై ఆచారముగల ప్రామాణికులయిన పెద్దలందరు సమ్మతించినదే తనకు ధర్మము.

శ్లో. [సాధుబలం కిం] దైవం [కస్సాధు] స్సర్వదాతుష్టః,
[దైవం కిం] యత్సుకృతం [కస్సుకృతీ] శ్లాఘ్యతేచయస్సద్భిః.

టీ. సాధుబలంకిం = సత్పురుషులకుబలమేది? (ఉ) దైవం = దేవుఁడే,/కస్సాధుః = సత్పురుషుఁడెవ్వఁడు? (ఉ) సర్వదాతుష్టః = ఎప్పుడును సంతోషపడుచుండు వాఁడు,/దైవంకిం = దైవమేది? (ఉ) యత్సుకృతం తత్ = ఏది ధర్మమో అదియే?/కస్సుకృతీ = పుణ్యముగలవాఁ డెవ్వఁడు? (ఉ) యస్సద్భిశ్లాఘ్యతే = ఎవ్వఁడు మంచివారిచేత కొనియాడఁబడునో వాఁడే.

తా. మంచివారిని ధర్మదేవత కాపాడును. ఎప్పుడును సంతసము జెందుచుండువాఁడే సత్పురుషుం డనదగును. ధర్మమే దైవము. మంచివారిచేత సరి యనిపించుకొనువాఁడే పుణ్యవంతుఁడు.

శ్లో. [గృహమేధినశ్చ మిత్రం కిం] భార్యా
[కోగృహీ]చ యోయజతే,
[కోయజ్ఞో] యశ్శ్రుత్యా విహితః
శ్రేయస్కరోనృణామ్. ౪౯

టీ. గృహమేధినోమిత్రంకిం = గృహస్థునకు స్నేహితుఁడెవ్వఁడు? (ఉ) భార్యా = పెండ్లము,/కోగృహీ = గృహస్థుఁ డెవ్వఁడు? (ఉ) యోయజతే = యజ్ఞముచేయువాఁడు./ యజ్ఞఃకః = యజ్ఞమేది? (ఉ) నృణాంశ్రేయస్కరోయశ్శ్రుత్యావిహితః = మనుష్యుల నధికరించి పుణ్యాకరంబని వేదోక్తమైయుండు సత్కర్మము.

తా. గృహస్థునకు పెండ్లమే స్నేహితురాలు, యజ్ఞాది కర్మములను చేయువాఁడే గృహస్థుఁడు, వేదమునందుచెప్పిన ధర్మకార్యములే యజ్ఞాదికర్మములనుట.

శ్లో. [కస్యక్రియాహిసఫలా] యఃపునరాచారవాఞ్ఛిష్టః,
[కశ్శిష్టో] యోవేద ప్రమాణవా న్కో[హతః] క్రియాభ్రష్టః.

టీ. కస్యక్రియాహిసఫలా=ఎవ్వనికార్యము ఫలముగలది? (ఉ) యఃపునరాచారవాఞ్ఛిష్టః = ఆచారమునందు నమ్మకము గలిగిశిష్టుఁడగువాని కర్మము,/కశ్శిష్టః = శిష్టుఁడెవ్వఁడు? (ఉ) వేదప్రమాణవాన్ = వేదమే ప్రమాణముగాఁగలవాఁడు,/కోహతః = ఎవ్వండుచచ్చినవాఁడు? (ఉ) క్రియాభ్రష్టః = కర్మభ్రష్టుఁడు.

తా. "శౌచాచార విహీనస్య సమస్తా నిష్ఫలాః క్రియాః" శౌచాద్యాచారశుద్ధిలేనివాని కర్మములన్నియు వ్యర్థములగును. "ఆచారా త్కర్మసిధ్యతి" సదాచారమువలన కర్మము సిద్ధించుచున్న యది అని ధర్మశాస్త్రముగలదు గాన ఆచారశుద్ధిగలవానికి కర్మము ప్రయోజకంబగునని భావము. వేదమును నమ్మి నడిచికొనువాఁడే శిష్టుం డనఁబడును. వర్ణాశ్రమ ధర్మకర్మములను చెరుపుకొనినవాఁడు చచ్చినట్లగును.

శ్లో. [కోధన్యః] స్సన్యాసీ[కోమాన్యః] పండితస్సాధుః,
[కస్సేవ్యో] యోదాతా [కోదాతా] యోఽర్థితృప్తిమాతనుతే.

టీ. ధన్యః కః = కృతార్థుఁడెవ్వఁడు? (ఉ) సన్యాసీ = సన్యాసము గలవాఁడు,/మాన్యఃకః = సంభావింపఁబడ తగినవాఁ డెవ్వఁడు? (ఉ) సాధుఃపండితః = మంచివిద్వాంసుఁడు,/సేవ్యఃకః = సేవింపఁ బడఁదగినవాఁడెవ్వఁడు? (ఉ) దాతా=ఇచ్చువాఁడు?/దాతాకః= దాతయనఁగ నెవ్వఁడు? (ఉ) యోఽర్థితృప్తిమాతనుతే = యాచకులకుఁ దృప్తిఁజేయువాఁడు.

తా. ఈషణత్రయ పరిత్యాగముచేసినవాఁడే కృతకృత్యుఁడు. అనఁగా సర్వసంగపరిత్యాగికి కర్తవ్యమే లేదనుట.

సాత్వికుఁడైన విద్వాంసునికి పూజ్యతగలదు. దాతృత్వముగల వానిని ఆశ్రయింపవలసినది, యాచకులను చక్కఁగదృప్తిఁబఱచువాఁడే దాత యనఁబడ దగుననుట.

శ్లో. [కింభాగ్యం] దేహవతా మారోగ్యం [కః ఫలీ] కృషికృత్,
[కస్యనపాపం] జపతః [కఃపూర్ణో] యఃప్రజావాంత్స్యాత్.

టీ. దేహవతాంభాగ్యంకిం = శరీరముగలవారికి భాగ్యమేది? (ఉ) ఆరోగ్యం = అనామయము,/కఃఫలీ=ఫలిముగలవాఁ డెవ్వఁడగును? (ఉ)కృషికృత్ = కృషిజేయువాఁడు,/ కస్యనపాపం = ఎవనికిపాపములేదు? (ఉ) జపతః = మంత్రజపముజేయువానికి,/కఃపూర్ణః=ఎవఁడు నిండినవాఁడు?(ఉ) ప్రజావాన్ =బిడ్డలుగలవాఁడు.

తా. "ధనికస్యవాపి జనసమ్మితస్యవాధికృతస్యవాబహుపశుధాన్యకస్యవా, శ్రుతశీలశాస్త్రకులశాలినోపివా కిముసౌఖ్యకారియదిరోగపీడనమ్" ధనము, జనము, అధికారము, పశువులు, ధాన్యము, కీర్తి, మంచిస్వభావము, విద్య, మంచికులము ఇన్నిసంపత్తులుగలవానికిని రోగముగలిగితె సుఖకరమయిన దొక్కటియునులేదు. "రమ్యారామాశ్యామారమణీయం యావనంధనంభాగ్యమ్, ప్రాప్యారోగవిహీనోయదికోవాదుఃఖభాగ్భవతి" సొగసైన యావనస్త్రీలు, మంచిప్రాయము, ధనము, భాగ్యము, ఇంతసంపత్తునుపొందిన ఎంతటివాఁడైనను ఆరోగ్యములేనియెడల దుఃఖపడును. "ఆరోగ్యసత్వేప్రభవంతిభోగానచేన్నిరర్థా అనుభూతిసిద్ధాః, తద్భాగ్యమారోగ్యక మాహురార్యాస్త దేవమూలం పురుషార్థసిద్ధౌ" ఆరోగ్యముగలిగినవాఁడు భోగములననుభవింపఁగలఁడు. ఆరోగ్యములేనివాఁడు భోగింపఁజాలఁడు ఇదియనుభవసిద్ధముగావున

ఆరోగ్యమే భాగ్యమని తెలిసినవార లందురు ధర్మార్థకామ మోక్షములను సాధించుటకు ఆరోగ్యమే సాధనము. ఇట్లు వైద్యశాస్త్రము చెప్పుచున్నది గాన రోగభోగాలయంబగు శరీరము గలవారికి ఆరోగ్యమే భాగ్యమనఁ దగుననుట. "కృషితో నాస్తిదుర్భిక్షం జపతో నాస్తి పాతకమ్" కృషివలన దుర్భిక్షము లేదు, జపమువలన పాపము లేదన్నట్లు కృషి జేయవలసినది. "ఉద్యోగినం పురుషసింహ ముపైతిలక్ష్మీః" ప్రయత్నము గల పురుషశ్రేష్ఠులను లక్ష్మి జెందునని నీతిశాస్త్రముగలదు కావున తగిన ప్రయత్నముగలవాఁడు ఫలమును జెందునని భావము, జపయజ్ఞశీలునకు పాపక్షయంబగును. "ప్రజయాహి మనుష్యాః పూర్ణః" సంతానముచేత మనష్యుఁడు పూర్ణుం డగు నని వేదోక్తమైనది. గృహస్థునకు ఎన్ని సంపత్తులు గలిగినను సంతానము లేకుండిన నది పూర్ణతగాదు. అనఁగా అతనికి తృప్తి గలుగదు. కావున బిడ్డలుగలవాఁడే పూర్ణుం డని భావము.

శ్లో. [కిందుష్కరం నరాణాం] యన్మనసో నిగ్రహస్సతతమ్,
[కో బ్రహ్మచర్యవాంస్స్యా] ద్యశ్చాస్ఖలితోర్ధ్వరేతస్కః ॥౩

టీ. నరణాం దుష్కరః కిం=మనుష్యులు చేయ నశక్యమయిన దేది? (ఉ) మనసస్సతతం నిగ్రహ ఇతి యత్ =సర్వదా మనంబును నిగ్రహించుట,/ బ్రహ్మచర్యవాన్కః=బ్రహ్మచర్యముగలవాఁ డెవ్వఁడు ? (ఉ) అస్ఖలితోర్ధ్వరేతస్కః=శుక్లమును పైకి ఆకర్షించి బిగపట్టినవాఁడు.

తా. "తన్మనో నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్" ఆకాశమునందు వచ్చుచుండు గాలిని మఱియు దేహమందు మసుచుండు శ్వాసవాయువును బిగపట్టుట అసాధ్యంబయినట్లు

స్వభావచంచలంబయిన మనస్సును విషయసంచారి గాకుండ నాకర్షించి బిగపట్టఁగల శమదమాది యోగము మనుష్యులకు మిగుల కష్టసాధ్యమని భావము. రేతో నిగ్రహము గలవాఁడే బ్రహ్మచారి యనఁబడును. ఊర్ధ్వరేతాస్తపస్యుగ్రోనియతాశీచ సంయమీ, శాపానుగ్రహయోశ్శక్తస్సత్యసంధోభవేదృషిః" రేతస్సు నిడ్చిపట్టుకొని యుగ్రతపస్సు జేయుచు నాహారనియతుండై యింద్రియములను నిగ్రహించిన సత్యవంతుఁడు శాపానుగ్రహసమర్థుండయిన ఋషియగునని స్మృతిప్రమాణముగలదుగాన పురుషునికి రేతోధారణవ్రతము శ్రేయస్కరమనుట.

శ్లో. కాచపరదేవతోక్తా చిచ్ఛక్తిః కో జగద్భర్తా,
సూర్య స్సర్వేషాం కో జీవనహేతు స్సపర్జన్యః. ॥౪

టీ. పరదేవతా కా=సర్వోత్తమదేవత ఏది? (ఉ) చిచ్ఛక్తిః=బ్రహ్మవిద్య,/ జగద్భర్తా కః=లోకమును భరించువాఁ డెవ్వఁడు? (ఉ) సూర్యః=సూర్యుఁడు,/ సర్వేషాం జీవనహేతుః కః=అందరును బ్రతుకుటకు కారణ మేది? (ఉ) పర్జన్యః=వర్షాభిమానిదేవత.

తా. "సైషా పరదేవతాయా చిచ్ఛక్తి స్సర్వభూతేష్వనుస్యూతా ప్రోతాచోతాచ సర్వాధిష్ఠానమంతర్బహిశ్చపూర్ణా బ్రహ్మవిద్యేతి తాముపాసీత" జ్ఞానశక్తి సకలభూతములయందు లోపల బైటను వ్యాపకంబై ప్రపంచమున కధిష్ఠానమగుచు పూర్ణఖండాద్వితీయం బగుటవలవ నదియె పరదేవతయగుటం జేసి దాని నొక్కటినే బ్రహ్మవిద్యయని ధ్యానించుచు నారాధింపవలసినదని వేదము చెప్పుచున్నయది. కావున శుద్ధశాక్తమత ప్రకారము సర్వోపనిషదర్థ సమన్వయముగునని భావము.

"ఆదిత్యాజ్జాయతే వృష్టిర్వృష్టేరన్నం తతః ప్రజాః" సూర్యునివలన వర్షముగలుగును, వర్షమువలన అన్నముగలుగును, అన్నమువలన ప్రాణులుగలిగి బ్రతుకుదురు ఇత్యాది శ్రుతి స్మృతి ప్రమాణము లనేకములు గలవు. శుద్ధసారమతప్రకారము సూర్యుఁడే జగజ్జన్మాదిహేతువగు పరమేశ్వరుం డని సిద్ధాంతమయినది. గాలవాదులు జ్యోతిషోపనిషత్సూర్యసిద్ధాంతాది గ్రంథములయందు సూర్యపారమ్యమునునిరూపించినారు. "సయశ్చాయం పురుషే, యశ్చాసావాదిత్యే, సఏకః" దేహోపాధికంబయిన చిదాభాసమందును సూర్యమండలమందును ఆత్మస్వరూపం బొక్కటేయనియును, "సూర్యఆత్మాజగతస్తస్థుషశ్చ" వ్యావహారికస్థితిగల ప్రపంచమునకు సూర్యుఁడే ఆత్మయనియును శ్రుతులుచెప్పుచున్నవి. కావున లోకమును భరించువాఁడు సూర్యుం డనదగుననుట. వానలుగురిసిన ఎల్లవారలు బ్రతుకుదురు.

శ్లో. కశ్శూరో యోభీతత్రాతా త్రాతాచక స్సగురుః,
కోహి జగద్గురుకశ్శంభు ర్జ్ఞానంకుత శ్శివాదేవ. ౫౫

టీ. శూరఃకః = శూరుఁడెవ్వఁడు? (ఉ) భీతత్రాతా = వెఱచినవానిఁగాచువాఁడు, త్రాతాకః = రక్షకుఁడెవ్వఁడు? (ఉ) గురుః = ఆచార్యుఁడు, జగద్గురుఃకః = ప్రపంచమునకెల్ల గురువెవ్వఁడు? (ఉ) శంభుః = శివుండు, జ్ఞానంకుతః = జ్ఞానమెవ్వనివలనఁగలుగును? (ఉ) శివాదేవ = శివునివలననే.

తా. భయపడివచ్చి మఱుఁగుచొచ్చినవానిని రక్షించువాఁడే శూరుఁ డనదగును. "సంసారదుఃఖభీతస్య శూరస్త్రాతా గురుస్స్మృతః" సంసారదుఃఖమునకు వెఱచివచ్చిన శిష్యుని

బ్రహ్మవిద్యోపదేశముచేత రక్షించునట్టి సద్గురుఁడు శూరుండని గురుగీత చెప్పుచున్నది. "హరౌరుష్టే గురుస్త్రాతా గురౌరుష్టే నకశ్చన" దేవునికి కోపమువచ్చిన గురుఁడురక్షించునుగాని గురునికికోపమువచ్చిన రక్షించువాఁడెవ్వఁడు లేదని పురాణము చెప్పుచున్నది గాన రక్షకుండయినగురుని భయభక్తులతో సేవింపవలయుననుట. "క్షేమీస్యాత్కిన్ను విశ్వేశే కృతాగస్కో జగద్గురౌ" జగత్తునకు గురుండయిన విశ్వేశ్వరుని విషయముగ నపరాధము చేసినవానికి క్షేమముకలుగదుగాన శివనింద, శివభాగవతనింద, శివస్వత్వాపహరణము, శివద్రోహము మొదలయినవి అపరాధములను చేయందగదని విష్ణుభాగవతము చెప్పుచున్నది గాన విష్ణువచనానుసారముగ శంకరుఁడే జగద్గురువని భావము. "ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేచ్ఛ్రియమిచ్ఛేద్ధుతాశనాత్, ఈశ్వరాద్బ్రహ్మవిద్యాంచ బ్రహ్మప్రాప్తిం జనార్దనాత్" సూర్యునివల్ల నారోగ్యమును, అగ్నివలన ధనమును, ఈశ్వరునివలన బ్రహ్మజ్ఞానమును, విష్ణువువలన మోక్షమును అపేక్షింపవలసినదని స్మృతిగలదు గాన ప్రాణులకు శివుండే జ్ఞానప్రదుం డని భావము.

౫౬
శ్లో. ముక్తింలభేత కస్మా న్ముకుందభక్తే ర్ముకుందః కః,
యస్తారయే దవిద్యాం కాచావిద్యా యదాత్మనోఽస్ఫూర్తిః.

టీ. కస్మాన్ముక్తింలభేత = దేనివలన మోక్షమును పొందును? (ఉ) ముకుందభక్తేః = విష్ణుభక్తివలన, ముకుందఃకః = ముకుందుఁడెవ్వఁడు? అవిద్యాంయస్తారయేత్సః = అవిద్యను దప్పించువాఁడు, అవిద్యాకా = అవిద్యయేది? (ఉ) ఆత్మనఃఅస్ఫూర్తిః = ఆత్మస్వరూపము తోచకుండుట.

తా. భక్త్యాత్వనన్యయాలభ్య అహమేవంవిధోఽర్జున, జ్ఞాతుంద్రష్టుంచ తత్త్వేన ప్రవేష్టుంచ పరంతప" ఓయి అర్జునుఁడా! ఇతరవస్తుభేదజ్ఞానశూన్యంబయిన అభేదానుసంధానముగ లభక్తియోగముచేత నిట్లు విశ్వరూపుఁడై యుండు నేను పొందఁదగినవాఁడను, నన్ను యథార్థముగఁ దెలియుటకును చూచుటకును నాలోఁ జేరుటకును అభేదభక్తియే కారణంబని భగవద్వాక్య ప్రమాణముగలదు గనుక వైష్ణవాద్వైతభక్తిచేత మోక్షముగలుగునని భావము. అనాది భావాజ్ఞానరూపంబయిన మూలావిద్యాప్రవాహంబును దాటించి దరిజేర్చునట్టి మహానుభావుండైన సద్గురుండే ముకుందుఁడు. అనఁగా మోక్షమునిచ్చు సాక్షాన్నారాయణుం డనుట. నేనెవ్వరో నాకుఁ దెలియదనుట అజ్ఞానావరణము. నాస్వరూపము నాకు తోఁచదనుట నభావావరణము. ఇట్లు సచ్చిదానందాత్మకంబయిన ప్రత్యగాత్మస్వరూపమునకు జీవత్వాభాసకంబగు ఆవరణవిక్షేపశక్తులుగల మూలావిద్యాప్రవాహంబున తరంగరూపము లయిన పల్లవావిద్యలనేకములు గలిగి "ఇంద్రోమాయాభిః పురురూపఈయతే" అనుశ్రుతిప్రకారము నానాత్వమును జెంది ఏకాత్మకున నేకరూపమున్నట్లు ప్రతిభాసపఱచి పారమార్థికంబయిన యద్వైతరూపముం దోపనివ్వదు గాన అట్టి అజ్ఞానమే యవిద్యయనఁబడును.

శ్లో. కస్యనశోకో యస్స్యా దక్రోధః కిం సుఖం తుష్టిః,
కోరాజా రంజనకృత్కశ్చశ్వా నీచసేవకో యస్స్యాత్. ॥౫౭॥

టీ. కస్యనశోకః = ఎవనికిదుఃఖములేదు? (ఉ) అక్రోధో యస్తస్య = బొత్తిగకోపమేలేనివాఁ డెవ్వఁడో వానికి,/ సుఖంకిం=సుఖమేది? (ఉ) తుష్టిః = తృప్తి,/ రాజాకః = రాజెవ్వఁడు? (ఉ) రంజనకృత్ = రక్షణముచేత రుచిపుట్టించువాఁడు,/ శ్వాకః = కుక్క ఎవఁడు? (ఉ) నీచసేవకః = హీనుల నారాధించువాఁడు.

తా. కోపమునువదలిపెట్టిన శాంతునకు శోకము తోఁచదనుట. ఆశాదుఃఖమును బాపి కలిగినంతలో తృప్తిజెందుటే సుఖము. "రాజా ప్రకృతిరంజనాత్" అని రాజధర్మశాస్త్రముగలదు గాన తన్నురక్షించి హర్షింపఁ జేయువాఁడే తనకు రాజని భావము. కాన రాజశబ్దము శాస్త్రీయమయినది. గురువునే రాజని తెలిసి భయభక్తివిశ్వాసములతో సేవింపుచు గుర్వాజ్ఞోల్లంఘనజేయక చరింపవలసిన దని తాత్పర్యము. "శ్వవృత్తిర్నీచసేవనం" తక్కువయినవారిని గొల్చుట కుక్కబ్రతు కన్నట్లు నీచులను సేవించువాఁడే కుక్క యనంబడును. అనఁగా నీచసేవకుఁడు పరమనీచుం డనుట.

శ్లో. కోమాయీ పరమేశః క ఇంద్రజాలాయతే ప్రపంచోఽయం,
కఃస్వప్ననిభో జాగ్రద్వ్యవహారస్సత్యమపిచకిం బ్రహ్మ. ॥౫౮॥

టీ. మాయీకః=మాయగలవాఁ డెవ్వఁడు? (ఉ) పరమేశః=పరమేశ్వరుఁడు,/ క ఇంద్రజాలాయతే=ఏది ఇంద్రజాలమువంటిది? (ఉ) అయంప్రపంచః=ఈజగత్తు,/ స్వప్ననిభః కః=కలవంటి దేది? (ఉ) జాగ్రద్వ్యవహారః=జాగ్రదవస్థావ్యవహారము,/ సత్యం కిం = సత్యమైనదేది? (ఉ) బ్రహ్మ = పరబ్రహ్మము.

తా. "మాయాంతు ప్రకృతిం విద్యాన్మాయినంతు మహేశ్వరమ్" మూలప్రకృతియే మాయ, మహేశ్వరుఁడే మాయగలవాఁడని శ్రుతిప్రమాణము గావున జగదీశ్వరుఁడే "ఇంద్రజాలమివాభాతి గంధర్వనగరోపమః, వియదాది ప్రపం

చో౽యం మృషైవ వ్యావహారికః" వ్యవహారమాత్రంబగు
పాంచభౌతిక ప్రపంచమంతయు గంధర్వనగరముపగిది ఇంద్ర
జాలమువలె దోఁచుచున్నదిగాన మిథ్యయేగాని సత్యముగాద
ని శ్రీరాములకు ఉపనిషదర్థమునే వసిష్ఠు లుపదేశించినారు
గనుక ప్రపంచమంతయు మాయికంబని నిర్ణయింపఁ దగినదను
ట. "స్వప్న మాయాసరూపేతి సృష్టిరన్యైర్వికల్పితా" జగ
త్సృష్టి స్వప్నమాయాసమానం బని మాండూక్యోపనిష
త్కారికార్థమగుచున్నది. "యథాస్వప్నస్తథామృషా" కల
వలె ప్రపంచము కల్లయనిభాగవతోక్తము. "శ్రవహితమేకంవ
చనం వక్ష్యేశ్రుణుసుఖకామోతాది తత్త్వమ్, స్వప్నేదృష్టం స
ర్వంహిమృషాజాగ్రతిస్మరతద్వ"దితి. ఓమనసా! నీకుహితమయి
నమాటచెప్పుచున్నాను, నీకుసుఖముకావలసియున్న నామాట
ను నిజముగవినుము. ఏమనగ కలలోఁగన్నది మేల్కాంచినపిమ్మ
ట నెట్లు లేకపోవుటవలన మిథ్యాభూతంబో అట్లు జాగ్రదవస్థ
యందును దృశ్యంబయిన చరాచరప్రపంచమంతయు దీనికి
అధిష్ఠానంబయిన బ్రహ్మము తెలియవచ్చినపిమ్మట నగుబడదు
గావున మిథ్యయని తెలిసికొమ్ము, ఇట్లని జగదాచార్యు లానతి
చ్చినారు. "వాచారంభణంవికారోనామధేయం మృత్తికేత్యేవ
సత్యం" మన్నొకటి భాండాదిబహుప్రకారములుగ పరిణమించి
నామరూపభేదములచే వ్యవహరింపఁబడినను దానినామరూప
ములు వాచారంభణమనగా వ్యావహారికములేగాని సత్యము
లుగావు. మన్నొకటి సత్యమయినది. ఈలోకదృష్టాంతముచేత
అసంగబ్రహ్మాయందు మాయికంబయిన నామరూపప్రపంచ
ము అధ్యస్థమగుటంజేసి మిథ్యాభూతంబనియును అధిష్ఠానం

బైన బ్రహ్మమొక్కటే సత్యంబనియును ఛాందోగ్యోపనిషత్తు
సిద్ధాంతపఱిచినది. "యత్ర త్రిసర్గోమృషా" ఏసత్యచైతన్య
మునందు ధర్మార్థకామప్రపంచముమిథ్యాభూతమోయని భాగ
వతారంభశ్లోకమునందే చెప్పఁబడినది గావున ప్రాతిభాసి
కంబైన స్వాప్నికప్రపంచమువలె వ్యావహారికంబైన జాగ్ర
త్ప్రపంచముగూడమిథ్యాభూతంబనుట. "సత్యంజ్ఞానమనంతం
బ్రహ్మ" సత్యమనగ త్రైకాలికాబాధ్యము. జ్ఞానమనగ స్వ
యంప్రకాశము. అనంతమనగ నాశరహితము. "తత్సత్యమిత్యా
చక్షతే" ఆబ్రహ్మము సత్యమని తైత్తిరీయోపనిషత్తు చెప్పుచు
న్నది గాన బ్రహ్మమొక్కటే పారమార్థికసత్యము. "సత్యమ
ద్వైతంచ" ద్వైతములేనిదే సత్యమని పరమేశ్వరుండు చెప్పి
నాడనుట.

58

శ్లో. కిం మిథ్యా యద్విద్యా నాశ్యం తుచ్ఛంతు శశవిషాణాది,
కాచానిర్వచనీయా మాయా కిం కల్పితం ద్వైతమ్ ॥౫౮॥

టీ కింమిథ్యా=మిథ్యఏది? (ఉ) విద్యానాశ్యంయత్తత్=విద్యచేత నాశముచేయఁబడునది యేదో అది మిథ్యాభూతంబు,/ తుచ్ఛంకిం=తుచ్ఛమేది? (ఉ) శశవిషాణాది=కుందేలికొమ్ము మొదలైనది,/ అనిర్వచనీయాచకా=నిరూపించి వివరించుటకశక్యమయినదేది? (ఉ) మాయా=మూలప్రకృతి,/ కల్పితంకిం=కల్పింపఁబడినదేది? (ఉ) ద్వైతం=ద్వైతము. (అనగా భేదము.)

తా. "తదావిద్వాన్నామరూపాద్విముక్తః పరాత్పరం
పురుషముపైతి దివ్యం" ఆరూఢావస్థయందు బ్రహ్మవేత్త నా
మాత్మకప్రపంచము వల్లను, రూపాత్మక ప్రపంచమువల్లను
విడువఁబడి పరమాత్మను పొందునని ఉపనిషత్సిద్ధాంతము. "ధన

వాన్సుఖీ" ధనముగలవాఁడు సుఖముగలవాఁడు. అని ధనవంతుని ఉద్దేశించి సుఖమును విధించినప్పుడు ఉద్దేశ్య విధేయ భావముద్రచేత సుఖమునకు ధనము కారణం బట్లు "విద్వాన్నామరూపాద్విముక్తః" విద్యావంతుఁడు నామరూపవిముక్తిఁగలవాఁడని విద్యావంతునినుద్దేశించి నామరూపోభయాత్మకప్రపంచమోక్షంబును విధించుటచేత ప్రపంచమోక్షమునకు విద్వత్త్వమనఁగా విద్యకారణంబని ప్రపంచనివృత్తికిని బ్రహ్మజ్ఞానమునకును కార్యకారణభావము శ్రుతిసిద్ధ మగుచున్నది గాన జగత్తెల్ల విద్యావినాశ్యంబనగ అధిష్ఠానజ్ఞాన బాధ్యంబనుట. "మృగతృష్ణాంభసిస్నాతః ఖపుష్పకృత శేఖరః, ఏషసంధ్యాసుతోయాతి శశశృంగధనుర్ధరః" ఎండమావులలోఁగ్రుంకి, మిన్నుదమ్మిఁదాల్చి, గొడ్రాలిచూలు, కుందేటికొమ్ము విల్లూని వచ్చుచున్నాఁడన్నట్లు కూర్మరోమఖరశృంగాదులు స్వరూపతః అసత్తులగుట వలన తుచ్ఛము లనఁదగును. నిరూపాఖ్యాఖ్యావృత్తివిషయత్వముచేత తద్వ్యవహారము ఘటిల్లునని సిద్ధాంతము. "నసన్నాసన్న సదసత్" సత్తుగాదు, అసత్తుగాదు, సదసత్తుగాదు. ఇట్లు సదసద్విలక్షణంబని మాయాస్వరూపము అనిర్వచనీయమని శ్రుతిజెప్పుచున్నది. "బ్రహ్మాదయో నజానంతి మాయాంయస్యమహాత్మనః" మహాత్ముండైన పరమేశ్వరుని మాయను బ్రహ్మాద్యు లెఱుంగరని బహుపురాణసిద్ధము. ఇదమిత్థమని యేతెఱంగున నైనను లక్షణస్వరూప ప్రమాణ్యాది ప్రకారకజ్ఞానజనక శబ్దములచేత నిరూపించి వివరించుట కశక్యమయినదిగాన మాయ అనిర్వచనీయ మనఁ దగినది.

కావున స్వాప్నిక మనిర్వచనీయంబని సిద్ధాంత ఖ్యాతివాదులందు రనుట. "భేదమాత్రం హి కల్పితమ్" భేదము కల్పితము గాని సత్యము గాదని వేదాంతప్రమాణ సమ్మతము. "మాయామాత్ర మిదం ద్వైతం" ద్వైతము కేవల మాయికం బని మాండూక్యోపనిష చ్ఛ్రీమ ద్గౌడపాదాచార్య కారికోక్తము గావున ద్వైతము కల్పిత మనఁదగును.

59

శ్లో. కింపారమార్థికంస్యా దద్వైతం చాజ్ఞతాకుతోఽనాదిః,
వపుషశ్చపోషకంకిం ప్రారబ్ధం చాన్నదాయి కిం చాయుః.

టీ. పారమార్థికం కిం = ఉత్కృష్ట ప్రయోజనమయినది అనఁగా సత్యమేది? (ఉ) అద్వైతం = అద్వైతము,/ అజ్ఞతాకుతః=అజ్ఞానమెందు వలన గలిగినది? (ఉ) అనాదిః=దానికి ఆది లేదు./ వపుషఃపోషకంకిం=శరీరము నేది కాపాడుచుండును? (ఉ) ప్రారబ్ధం= ప్రారబ్ధ కర్మము,/ కిమన్నదాయి = అన్నమునిచ్చునది యేది? (ఉ) ఆయుః = ఆయుస్సు.

తా. "అద్వైతం పరమార్థతః" అద్వైతమే సత్యమని మాండూక్యశ్లోకము. "మాయాచావిద్యాచ స్వయమేవ భవతః" మాయావిద్యలనియెడు అజ్ఞానము తనంతట నైనదేగాని దాని నెవరును సృష్టిజేయలేదు గాన నది యనాదిసిద్ధము. "అజామేకాం లోహితశుక్లకృష్ణాం" మాయ పుట్టినదికాదు. ఇట్లు వేదము చెప్పుచున్నది. "ప్రకృతిం పురుషంచైవ విద్ధ్యనాదీ ఉభావపి" ప్రకృతి పురుషులిద్దరికిని ఆదిలేదని గీతాప్రమాణము. "జీవఈశో విశుద్ధాచిత్ భేదస్తస్యాస్తయోర్ద్వయోః, అవిద్యాతచ్చితోర్భేదః షడస్మాకమనాదయః", ౧ జీవుఁడు ౨ ఈశ్వరుఁడు, 3 శుద్ధచిత్తనఁగ నిర్గుణబ్రహ్మము, ౪ జీవాత్మ

కును సగుణబ్రహ్మమునకును నిర్గుణబ్రహ్మమునకునుగల ఆత్మభేద
ము, ౫ అవిద్యా అనఁగ నజ్ఞానము, ౬ ఆత్మానాత్మ భేదము.
ఇట్లు ౬ పదార్థములకు సృష్టిలేదు గాన నివి అనాదిసిద్ధము
లని అద్వైతసిద్ధాంతమునం దాచార్యకారికార్థము. "అజ్ఞాన
మాత్మ విషయం భావరూపమనాది చ, నపృథక్తత్రసత్తాస్తిబ్ర
హ్మసత్తైవ భాసతే. న్యూనసత్తాకమజ్ఞానం సమానాకారకంత
థా, బాధతే ఒధికసత్తాకం బ్రహ్మజ్ఞాన మితి శ్రుతిః" బ్రహ్మ
విషయకంబైన అజ్ఞానము భావరూపంబు ననాదియునైనది. అది
సద్వస్తువుకాదు గాన దానియందు వేఱొకసత్తలేదు. బ్రహ్మ
సత్తేతదధ్యస్తాజ్ఞానతత్కార్యములయందుఁ దోఁచుచున్నదిగాన
న్యూనసత్త యనఁబడును. తత్సమానాకారకంబయిన బ్రహ్మ
జ్ఞానము అధికసత్తాకం బగుటచేత స్వసమానవిషయకంబయి
స్వసమానాధికరణంబగు అజ్ఞానమును నాశముచేయుచున్నది.
ప్రాతిభాసికసత్తాకంబయిన భుజంగభ్రాంతి రజ్జ్వజ్ఞానప్రయు
క్తమగుటంజేసి వ్యావహారికసత్తాకంబయిన రజ్జుజ్ఞానముచేత
నివర్తింపంబడునట్లు బ్రహ్మజ్ఞానముచేత మాయావిద్యాతత్కా
ర్యములు నిశ్శేషముగ నివర్తించి పిదప బ్రహ్మజ్ఞానంబను చర
మవృత్తియును బ్రహ్మయందే లయ మగుటవలన ఆత్యంతిక
ద్వైతనివృత్తి యగుటంజేసి సచ్చిదానందైక రసం బగు
శుద్ధాద్వైతాఖండ బ్రహ్మం బొక్కటే సత్యంబు గాన నదియే
నిరుపాధిక మభయం బని శ్రుతిస్మృతీతిహాసపురాణసంహితా
సూత్రభాష్యాది సర్వశాస్త్ర ఫలీభూత పరమార్థ సిద్ధాంతము.
నారాయణబ్రహ్మ వసిష్ఠశక్తి పరాశర వ్యాస శుక గౌడపాద

గోవింద భగవత్పాద శ్రీశంకరాచార్యాది సద్గురుపరంపరో
క్తంబయినది. ఈలాగున ప్రమాణములు గలదు గాన నజ్ఞాన
మనాది యనుట. "ప్రారబ్ధంపుష్యతివపు రితి నిశ్చిత్య చేతసా,
ధైర్య మాలంబ్య యత్నేన తూష్ణీం భవసదామునే" ప్రారబ్ధ
కర్మమనఁగా అవశ్యానుభావ్యసుఖదుఃఖభోగప్రాపకాదృష్టమే
భోజ్యభోగావసానపర్యంతము శరీరమును పోషింపుచున్నయది
గాన దేహధారణార్థమై మనముచేయవలసిన ప్రయత్నమేమి
యును లేదని దృఢముగనిశ్చయించి ధీరుండై అనఁగా బ్రహ్మవే
త్తయై ధైర్యముతో తూష్ణీంభావ నిరగ్రసమాధినిష్ఠుండై
యూరక కర్తవ్యశూన్యుండై యుండుమని సర్వోపరతిధన్యతను
శ్రీమదాచార్యు లనుగ్రహించినారు. "అవశ్య మనుభోక్తవ్యం
కృతంకర్మ శుభాశుభమ్, నాభుక్తం క్షీయతేకర్మ కల్పకోటిశతై
రపి. ప్రారబ్ధం దుస్త్యజంరామ ధనుర్ముక్తశరోయథా, దేహినం
ఘాతయేదేవ పరిహారోత్ర నాస్తిహి. సంచితస్యతుపుణ్యేన కర్మ
ణా జ్ఞానతోంతతః, వినాశోభవితారామ నాగామిస్యాదకర్తరి.
ప్రారబ్ధమాత్మవిజ్ఞాన దగ్ధత్వాన్నైవబాధకం, సంస్కారమాత్ర
శేషేణ భాసతేదగ్ధవస్త్రవత్. తత్సంస్కారక్షయే ముక్తిర్వైదే
హీ లభ్యతే తదా" చేసినకర్మము అనుభవింపక తీరదు. అది
ప్రారబ్ధాగామిసంచితభేదముచేత త్రివిధం బగును. చేయఁబడి
వర్తమానమునకువచ్చియుండు దేహానుభవాదికమే ప్రారబ్ధము.
ఇంక ననుభవింపఁదగినదిగా వచ్చుటకు సిద్ధమయినది సంచితము.
ఇంక చేయవలసినకర్మము ఆగామి. వానిలో సంచితము ప్రాయ
శ్చిత్తముచేత నష్టమగును. ఆగామిని కర్తృత్వాభిమానములే
నివాఁడు చేయఁడు. "విడిచినదైన బాణముతగలకనే మాన

దన్నట్లు ప్రారబ్ధము అనుభవింపకతీరదు. అయినను కాలినబట్ట సంస్కారబలముచేత అట్లాగే ఉండినట్టుకొంతకాలము తోఁచుచున్నపగిది జ్ఞానాగ్ని దగ్ధంబయిన దేహప్రారబ్ధము జీవన్ముక్తునికి వాసనాక్షయపర్యంతముంచినపిమ్మట నశించినపిమ్మట విదేహాముక్తిగలుగునని వాసిష్ఠశాస్త్రముగలదు. కావున ప్రారబ్ధకర్మమే విదేహాకైవల్యపర్యంతము దగ్ధపటన్యాయముగనుండు జీవన్ముక్తతను కరణాదులను రక్షించుచున్న దనుట. "ఆయురన్నం ప్రయచ్ఛతి" ఆయుస్సే అన్నమునిచ్చుచున్నది అని లోకయాత్రా ప్రకరణోక్తము. అన్నోదకఋణానుబంధము తీరువఱకు చచ్చునది లేదని పెద్దలందురు. "యో మే గర్భగతస్యాపి వృత్తిం కల్పితవాన్ప్రభుః, శేషవృత్తివిధానాయ కింసుప్తస్సోఽథవామృతః" నేను తల్లిగర్భమునందుండువేళ నాకాహారముగల్పించిన దేవుఁడింక నాకాహారముకల్పించక నిద్రబోవుచుండునో? లేక చచ్చిబోయెనో? అనఁగా జగద్రక్షకుఁడే నాకు అన్నమిచ్చును గావున పొట్టకూటికి భయములేదని ప్రాచీనపండితుఁ డొక్కఁడువక్కాణించె. "సరక్షితారక్షతియోహిగర్భే" గర్భమునందు రక్షించినవాఁడే ఇప్పుడును ఇంకను రక్షించునని విష్ణుభాగవతము చెప్పినది. "ఆయుష్యం సర్వజంతూనాం తత్తత్కర్మనియంత్రితమ్, కాలాత్మకంస్వైకాల ఉచ్యతే పరమేశ్వరః" ససర్వఫలదాతా చ రక్షకశ్శిక్షకోపి చ, తస్మాదాయుర్మనుష్యాణాం రక్షకం దైవ ముచ్యతే" ప్రాణుల కర్మానురూపంబుగ నేర్పడునట్టి ఆయుష్కాలము భగవత్స్వరూపం బగుటంజేసి ప్రాణులను రక్షింపుచున్నది కాన ప్రాణుల కాయుష్యమే దైవంబని ధన్వంతరి జెప్పినాఁడు గావున ఆయుష్యమే మనుష్యుల కన్నదాతయనుట.

శ్లో. కోబ్రాహ్మణైరుపాస్యో గాయత్ర్యర్కాగ్నిగోచరశ్శంభుః,
గాయత్ర్యామాదిత్యే చాగ్నౌ శంభౌచ కిన్ను తత్తత్వమ్.

టీ. కోబ్రాహ్మణై రుపాస్యః = బ్రాహ్మణులచేత నుపాసింపఁదగిన దేవుఁ డెవ్వఁడు? (ఉ) గాయత్ర్యర్కాగ్నిగోచరశ్శంభుః=గాయత్రీమంత్రము, సూర్యుఁడు, అగ్ని వీట్లయందు గోచరుండగు శివుఁడు,/ గాయత్ర్యామాదిత్యేచాగ్నౌ శంభౌచ కిన్ను = గాయత్రీ సూర్యాగ్ని శివులయందేది గలదు? (ఉ) తత్తత్వం = అదే తత్త్వము.

తా. "అగ్నిర్దేవో ద్విజాతీనాం మునీనాం హృది దైవతమ్, ప్రతిమాస్వల్పబుద్ధీనాం సర్వత్ర విదితాత్మనామ్" ఇట్లు స్మృతివచనము గలదు. "ఆదిత్యాంతర్జ్యోతిస్తనుమధ్యాత్మానుభూతచైతన్యమ్, చాక్షుష మగ్నౌ తేజస్త్రిదళం బైల్వంభవేచ్చైవమ్" ఇట్లు దూర్వాసులానతిచ్చినారు. "బ్రాహ్మణానాం శివోదేవః క్షత్రియాణాంతుమాధవః, వైశ్యానాంతు భవేద్బ్రహ్మా శూద్రాణాంగణనాయకః" ఇట్లు స్మృతివచనముగలదు. "సయశ్చాయంపురుషే, యశ్చాసాదిత్యే, సఏకః" అని ఉపనిషత్తు చెప్పుచున్నది. "యోరుద్రోఅగ్నౌ" అని వేదవచనము గలదు. "సవితా భాస్కరఃప్రోక్తో శంభుర్జన్మాదికారణమ్, భర్గోదేవ పదాభ్యాంచ ధియః ప్రేరయితాచయః. తస్మాత్సదాశివస్సాక్షాద్గాయత్ర్యా సముపాస్యతే, ఆదిత్యాంతర్గతోహ్యాత్మా తనుమధ్యాంచితశ్చయః. కుండలీ బిందునాదాఖ్య త్రిబిల్వదళపూజితః, ఆదిత్యవర్ణో భగవాన్ఛ్రీకంఠశ్శ్రీప్రదశ్శివః" ఇట్లు గాయత్ర్యుపాసనాప్రకరణంబున వాసిష్ఠవైశ్వామిత్రసంహితలు చెప్పుచున్నవి గావున శివుఁడే బ్రాహ్మణోపాస్యుఁడు.

శ్లో. [ప్రత్యక్షదేవతాకా] మాతా [పూజ్యోగురుశ్చక స్తాతః,
[కస్సర్వదేవతాత్మా] విద్యాకర్మాన్వితో౽విప్రః. ౬౨

టీ. ప్రత్యక్షదేవతాకా=ప్రత్యక్షమయిన దేవత ఏది? (ఉ) మాతా = తల్లి, /పూజ్యోగురుః కః=పూజ్యుండగు గురుఁడు ఎవ్వఁడు? (ఉ) తాతః = తండ్రి, /సర్వదేవతాత్మా కః=సకలదేవతాస్వరూపుం డెవ్వఁడు? (ఉ) విద్యాకర్మాన్వితో౽విప్రః = జ్ఞానక్రియాసిద్ధిగల బ్రాహ్మణుండు.

తా. "నగాయత్ర్యాః పరోమంత్రో నమాతుః పరదైవతమ్" గాయత్రికన్న నుత్కృష్టమైన మంత్రములేదు. తల్లికన్న నెక్కువైన దేవతలేదని మంత్రశాస్త్రము చెప్పుచున్నది గాన తల్లియే ప్రత్యక్షదైవమనుట. "పితాపూజ్యోగురుర్నృణాం" మనుష్యులకు తండ్రి పూజ్యుండును, గురుండు అని శాస్త్రముగలదు. "మాతృదేవో౽భవ, పితృదేవో౽భవ, ఆచార్యదేవో౽భవ" తల్లి, తండ్రి, ఆచార్యుఁడు వీరలు నీకు దేవతలు గాన వారిని ఆరాధింపుమని తైత్తిరీయోపనిషత్తు చెప్పుచున్నది. కనుక తండ్రి పూజ్యుండైన గురువనుట. "యావతీర్వై దేవతాస్తాస్సర్వా వేద విది బ్రాహ్మణేవసంతి, తస్మా ద్బ్రాహ్మణేభ్యో వేదవిద్భ్యో దివేదివేనమస్కుర్యాత్" దేవతలెందఱుగలరో వారందఱును వేదార్థము దెలిసిన బ్రాహ్మణునియం దుండెదరు గావున ప్రతిదినమందును బ్రాహ్మణులకు మ్రొక్కవలసినదని వేదము చెప్పుచున్నది. "సర్వశాస్త్రమయీగీతా సర్వదేవముఖోద్విజః" సకలశాస్త్రములు భగద్గీతయందు గలదు. సకలదేవతలు బ్రాహ్మణునియందు గలరని పురాణసిద్ధము. కావున సాంగవేదార్థమును దెలిసి తదనుష్ఠాననిష్ఠుండగు బ్రాహ్మణుండే సకలదేవతాస్వరూపుం డనుట.

శ్లో. [కశ్చకులక్షయహేతు] స్సంతాపస్సజ్జనేషు యోకారి,
[కేషామమోఘవచనం] యేచపునస్సత్యమౌనశమశీలాః. ౬3

టీ. కులక్షయహేతుః కః=కులక్షయమునకు కారణమయినది ఏది? (ఉ) సజ్జనేషుయస్సంతాపఅకారి=మంచివారి విషయమందు చేయఁబడిన ఉపద్రవ దుఃఖము, /కేషాంవచనమమోఘం = ఎవ్వనిమాట వ్యర్థముకానిది. (ఉ) సత్యమౌన శమశీలాయే తేషాం = సత్యవ్రతము, మౌనవ్రతము, ఓర్పు, అథవా సమాధానము ఇవి గలవారిమాట.

తా. "సాధుసజ్జన సంతాపా త్కిమాశ్చర్యం కులక్షయే" సాత్వికులయిన పెద్దలను సంకట పఱచినవానికి వంశనాశనంబగుట యాశ్చర్యము గాదనుట. యథార్థమునే చెప్పుట, అశ్లీలానృతపరుషాదివాగ్దోషములులేక స్నాన హోమజపభోజనాదికాలములయందు లౌకికవ్యవహారమునువదలి మౌనవ్రతశీలుండగుట, రాగద్వేషాదిదోషములనుమాని శాంత చిత్తుండై యుండుట. ఇట్టి లక్షణములుగల మహానుభావునివచనము సవీర్యంబగుటంజేసి శాపానుగ్రహ దక్షంబగునేగాని వ్యర్థముగాజాలదని భావము.

3
శ్లో. [కింజన్మ] విషయసంగః [కిముత్తరం జన్మ] పుత్త్రిస్స్యాత్,
[కో౽పరిహార్యో] మృత్యుః [కుత్రపదంవిన్యసేచ్చ] దృక్పూతే.

టీ. కింజన్మ = జన్మమేది? (ఉ) విషయసంగః = విషయసంబంధము. ఉత్తరంజన్మకిం = పిమ్మటజన్మమేది? (ఉ) పుత్త్రిః = పుత్త్రుఁడు. /అపరిహార్యః కః=పరిహరింపఁ గూడనిది ఏది? (ఉ) మృత్యుః=మరణము. /కుత్రపద్యం విన్యసేత్ = ఎచ్చట కాలుపెట్టవలసినది? (ఉ) దృక్పూతే = చూపుచేత శుద్ధమయిన తావున.

తా. "విషయస్వీకృతిర్జన్మ తత్త్యాగో మరణం స్మృతమ్, యద్ధ్యాయతే యదా యోగీ తజ్జన్మేతి తదోచ్యతే. ప్రాణావసానసమయే మనోయద్విషయేస్థితమ్, తేనదేహీతమాశ్రిత్య తజ్జన్మాభవతిధ్రువమ్. విస్మృత్యచైకంవిషయం గృహ్ణాతి విషయాంతరమ్, తదైవమరణంతస్య పునర్జన్మేతి నిశ్చినుః. ఇత్థం దినే దినేఽనేన జన్మప్రాప్తిశ్శరీరిణః, అసంఖ్యాతాతఏవోక్తా నిద్రా విషయవిస్మృతిః. దైవం దినోహా ప్రళయో వాసనామాత్రశేషవాన్, సఏవపునరుత్థాన హేతుర్జన్మాంతరాప్తయే. కారణం చ తదజ్ఞానం స్వాత్మజ్ఞానేననాశయ, ఏతజ్జన్మరహస్యంతే ప్రోక్తం మతిమతాంవర. తత్త్వం చమరణస్యాపి కిమన్య దిహాపృచ్ఛసి" మనోవృత్తియం దేదియైన నొకవిషయమును గ్రహించుటే జన్మప్రాప్తి యనంబడును. ఆవిషయమును విడుచుటే మరణమనంబడును. మనసున నెప్పుడు దేనిని తలంచునో అప్పుడతని కదే జన్మము. ఈ స్థూలదేహమరణకాలమున మనోగత విషయమే అనంతరజన్మ మగును. ఇట్లొకదినమున ననేకవిషయములు జ్ఞప్తికివచ్చి తప్పిపోవును గాన అనేక జననమరణములయ్యె. సర్వవిషయ విస్మృతి రూపంబయిన నిద్రయే దినప్రళయం బనంబడును. అప్పుడు అజ్ఞాన ప్రపంచమంతయు వాసనామాత్రముగ నణగియుండు గాన నదియే మఱల లేచి మేల్కొనుటకును జన్మాంతరమునకును కారణంబగును. ఇట్టి అనాద్యజ్ఞానవాసనాబీజంబును బ్రహ్మాత్మైకత్వ దర్శనముచేత నాశము జేయునది యాత్యంతిక ప్రళయంబను మోక్షమనఁ దగును. ఇట్లు జన్మ రహస్యంబును మరణరహస్యంబును వసిష్ఠులు శ్రీరాములకు జెప్పినారు. కావున జన్మనివృత్తి

నపేక్షించు ముముక్షువు సవికల్పక వృత్తినివదలి నిర్వికల్పక సమాధిని అభ్యసింపవలసినది. "యంయంవాపిస్మరన్భావం త్యజత్యంతే కళేబరమ్, తంతమేవేతి కౌంతేయ" దేహమును విడుచునప్పుడు ఏ భావమును తలంచుచుండునో మరణానంతరము అదేభావమును పొందు నని భగవద్వాక్యము గలదు. అందువల్లనే జ్ఞానసంపన్నుండయిన భరతరాజు దేహావసానంబున జింకను స్మరించి జింకజన్మ మెత్తవలసె నని భాగవతోక్తముగాన విషయసంగమే జన్మమనుట. "త్రీణివావరే తాగసిపితా పుత్రః పౌత్రః, పితాపుత్రేణ పితృమాన్యోని యోనౌ, నావేదవిన్మనుతేతంబృహంతం" రేతస్సులు మూఁడు రూపము లయినవి. తండ్రి, కొడుకు, మనమఁడు అని ఇట్టి పితృపుత్రపౌత్రులయందు తండ్రి కొడుకు చేత తండ్రిగలవాఁడగును. అనగా తనకొడుకే తనకు తండ్రియగుననుట. ఇట్లు ప్రతిజన్మమునందును రేతఃపరిణామంబులు గలుగుచుండును. వేదార్థము నెఱుంగనివాఁడు ఆగొప్పవిషయమును తెలిసికొనచాలఁ డని వేదాభిప్రాయము. "ఇహాజన్మనియామాతా సాభార్యాపూర్వజన్మని, ఇహాజన్మనియాభార్యా సామాతా పరజన్మని" ఈజన్మమునకు తల్లియయినది పూర్వజన్మంబున తనకు భార్యగానుండును. ఈజన్మంబున తనకుభార్యయైనదిఉత్తరజన్మంబున తనకు తల్లియగును. అనఁగా తనతండ్రి తనపూర్వజన్మమనియును, తనకుమారుఁడే తన ఉత్తరజన్మంబనియును యోగశాస్త్రము చెప్పుచున్నది. "అంగాదంగాత్సంభవసి హృదయాదధిజాయసే, ఆత్మావైపుత్రనామాసి" తండ్రి అంగముల నుండి కుమారుని అంగము లగును. పితృహృదయమునుండి

పుత్రుఁడు పుట్టును. పిత్రాత్మే పుత్త్రుండని వేదముచెప్పుచున్నది గావున పుత్రుండే ఉత్తరజన్మమనుట. "పున్నామ్నో నరకాత్త్రాతా పుత్రఇత్యభిధీయతే" పుత్ అనియెడు నరకమునుండి బాధలేనట్లు తండ్రిని రక్షించువాఁడు పుత్త్రుఁడనంబడునని స్మృతి నిర్ణయము. "మృతా మోహమయీమాతా జాతో బోధమయస్సుతః, సూతకద్వయ సంప్రాప్తౌ కథంసంధ్యాముపాస్మహే" ఒక్కపరమ హంసయతి సమాధినిష్ఠుండై యుండ ఆస్థితి నెఱుంగని కర్మఠుండొక్కఁడు మీరేలకాలంబున సంధ్యావందనము చేయలేదని యాపరమహంస నడుగగ నతఁడు బహిర్ముఖుండైన పిమ్మట నోగృహస్థుఁడా! అజ్ఞానమనియెడు తల్లిచచ్చినది. జ్ఞానమనియెడు పుత్రుఁడు పుట్టినాఁడు, ఇట్లు మృతాశౌచ జాతాశౌచములు రెండును కలిగినప్పుడు మేమెట్లు సంధ్యావందనమును జేయుదుమని చెప్పినట్లు వాసిష్ఠోపాఖ్యానము గలదు. అందువలన పుత్త్రశబ్దార్థము జ్ఞానమనియును తెలియవచ్చుచున్నది. గనుక మనసున వృత్తిబుట్టుటే ఉత్తరజన్మం బగునని యభిప్రాయము. "అద్యవర్షసహస్రేవా మృతిర్భవతిదేహినః, తస్మాదపరిహార్యం హి జాతిస్య మరణం ధ్రువమ్" ఇప్పుడేగాని ఇంక వెయ్యేండ్లకుగాని ఎప్పుడయినను పుట్టినవానికి చావుతప్పదనుట నిశ్చయమని శాస్త్రానుభవసిద్ధము. "జాతస్యహిధ్రువోమృత్యుః" పుట్టినవానికి చావుగలుగుటే నిశ్చయమని భగవద్వాక్యము. కనుక మర్త్యలోకమునబుట్టిన వారికి మరణమును తప్పించుకొనుట శక్యముకాదని తాత్పర్యము. అయితే "నతస్య ప్రాణాఉత్క్రామంతి తత్రైవ సమవలీయంతే" రాజయోగికి ప్రాణోత్క్రమణము లేదు. అచ్చ

టనే లయమైపోవును గాన నది విదేహ కైవల్యమే కాని మరణము గాదని యోగవిద్యాసిద్ధాంతము. "మృత్యుర్బుద్ధిమతాఽపోహ్యా యావద్బుద్ధి బలోదయమ్" బుద్ధిబలము కలిగియున్నంతవఱకు అపమృత్యువులను తప్పించుకొనవచ్చుననియును, "బుద్ధిబలః కృష్ణః ఆత్మైవతస్య ఉదయః ప్రకాశః సాక్షాత్కార ఇతియావత్" బ్రహ్మ సాక్షాత్కారమయినది మొదలు బ్రహ్మవేత్త మృత్యువును తప్పించుకొనవచ్చుననియును భాగవతవచనము. "అమృత్యుః కర్మణా కేచిత్ మృత్యుర్నాస్తీతిచాపరే" వేదోక్తకర్మచేత మృత్యురహితంబయిన దేవత్వమును జెందవచ్చునని కర్మవాదులందురు. బ్రహ్మాతిరిక్తవస్తువే లేనందున మృత్యువే లేదని బ్రహ్మవాదులందురు. "ప్రమాదం వై మృత్యుమహం బ్రవీమి" స్వస్వరూపమును మఱచియుండుటే మృత్యువని నేను చెప్పెదను. ఇట్లు మహాభారత సనత్సుజాతీయోక్తి గలదు. ఎట్లయినను మృత్యువును తప్పించుకొనుట దేహాభిమానులకు సాధ్యము కాదనుట. ఎందువల్ల ననఁగ "మృత్యోస్సమృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి" ఎవ్వఁడు వస్తుతః లేని భేదమును ఉన్నట్లు తెలియునో వాఁడు మృత్యువువలన మృత్యువును జెందును. అనఁగా బ్రహ్మాత్మైకత్వజ్ఞానము గలవానికి మృత్యువు లేదు. ఆత్మ నానాత్వజ్ఞానముచేత మృత్యువు కలుగునని కఠోపనిషదభిప్రాయము. సర్వథాపిమృత్యువును జయించుట మృత్యుంజయునకొక్కనికే సాధ్యముగాని ఇతరలకుసాధ్యముగాదు. "విరించః పంచత్వం వ్రజతిహరిరాప్నోతివిరతిం, వినాశంకీనాశో భజతి ధనదోయాతినిధనం, వితంద్రీమాహేంద్రీవితతి రపి సమ్మీలతి

దృశాం, మహాసంహారేస్మిన్విలసతిసతిత్వత్పతిరసౌ" బ్రహ్మదేవుండు చచ్చిపోవును. విష్ణువు అంతర్ధానమై నిర్వ్యాపారుండగును. యముఁడు నాశమైపోవును. కుబేరుఁడు మృతుఁడగును. ఇంద్రుండు కండ్లుమూసికొనును. ఇట్లందరును మహాప్రళయమునందు నష్టులగుదురు. ఓమహాపతివ్రతయైన పార్వతీ! నీపెనిమిటియయిన జనార్దనసంజ్ఞగల లయకర్తయగు ప్రళయకాలాగ్నిరుద్రరూపియైన పరమేశ్వరుండొక్కఁడే మృత్యుంజయుఁడు గావున వినోదించుచుండునని సౌందర్యలహరీ శ్లోక తాత్పర్యమగుచున్నది గావున శివయోగసిద్ధిలేనివారికి మరణము తప్పదనియును భావము. "దృష్టిపూతం న్యసేత్పాదం వస్త్రపూతం జలం పిబేత్, సత్యపూతాం వదేద్వాణీం మనఃపూతం సమాచరేత్" ముందుచూచితగిన తావున కాలుపెట్టవలసినది. గుడ్డతో శోధించిన నీరును త్రావఁదగును. యథార్థమునే చెప్పవలసినది. మనసు జంకనిపని చేయవలసినది. ఇట్లు స్మృతి వాక్యము. "జ్ఞాత్వా కుర్వీత కర్మాణి" తెలిసి పనులను చేయవలసినదని విధివాక్యము. దృక్కనగ కంటిచూపు. మఱియు జ్ఞానము నర్థమగును. అవివేకముచేతనే విషయమందును ప్రవర్తింపతగదని భావము. తెలియక చేయరాదనుట.

శ్లో. [పాత్రంకిమన్నదానే] క్షుధితం [కోర్చ్యోహి] భగవదవతారః,
[కశ్చభగవాన్] మహేశ శ్శంకరనారాయణాత్మైకః. ౬౫

టీ. అన్నదానేపాత్రంకిం = అన్నము పెట్టుటకు యోగ్యుఁడెవ్వఁడు? (ఉ) క్షుధితం = ఆకలిగలభూతము./కోర్చ్యః = ఎవ్వఁడు ఆరాధింపఁబడ తగినవాఁడు? (ఉ) భగవదవతారః=భగవంతుని అవతారము./భగవాన్కః=

భగవంతుఁడెవ్వఁడు? (ఉ) శంకరనారాయణాత్మా మహేశ ఏకః = శివకేశవ రూపుండయిన పరమేశుండొక్కఁడే.

తా. "అన్నస్యక్షుధితం పాత్రం" ఆకలికొన్నవాఁడే అన్నమునకు తగినవాఁడనుట. "యస్యావతారరూపాణి సమర్చంతి దివౌకసః, అపశ్యంతః పరంరూపం నమస్తస్మైపరాత్మనే" పరమాత్మరూపమును చూడఁజాలని దేవాసుర మనుష్యప్రాణులు అవతారరూపములను పూజింతురని విష్ణుభాగవతోక్తము. "ఏకోదేవ స్సర్వభూతేషు గూఢః" ఒకదేవుండు సకలభూతములయందును దాగియున్నాఁడని వేదముచెప్పుచున్నది. "సర్వంవిష్ణుమయంజగత్" అని పురాణముచెప్పుచున్నది. "అష్టమూర్తే శ్శివస్యైత చ్ఛరీరం జగదుచ్యతే" శివుని శరీరమే ప్రపంచమని శైవశాస్త్రమునుడివెడి. "యస్యపృథివీ శరీరం, యస్యాత్మాశరీరం" భూమియెవనిదేహమో? ఆత్మయెవనిదేహమో? వాఁడుదేవుఁడని కొన్నియుపనిషద్వాక్యములుగలవు. "అంతర్బహిశ్చతత్సర్వం వ్యాప్యనారాయణస్థితః" లోపలను వెలుపలను జగత్తును వ్యాపించి నారాయణుండుగలఁడని యజుర్వేదవాక్యముగలదు. ఇట్లుండగ "యత్రయత్ర మనోయాతి తత్రతత్ర పరంపదం" మనసు దేనియందు ప్రవర్తించితే అదే పరమపద మన్నట్లు ఎల్లవారలు స్వైరంబుగనుండఁగూడదా? అనునదియొక పూర్వపక్షము. "నేదం యదిదముపాసతే" ఈ దృశ్యప్రపంచంబునందేని నుపాసనజేసినను అది ఉపాస్యబ్రహ్మముగాదని ఉపనిషత్తులు దృశ్యోపాసనను నిషేధింపుచున్నవి. కాన నేదియు నుపాస్యముకాదయ్యె. "యతోవాచోనివర్తంతే, అప్రాప్యమనసాసహ" వాక్కులు మనస్సుగూడ బ్రహ్మాత్మవస్తు

వును గ్రహింపఁజాలక వెనుకదిరుగుచున్నవని తైత్తిరీయోపని
షత్తు చెప్పినందునను, "అవ్యక్తాహి గతిర్దుఃఖం దేహవద్భిర
వాప్యతే" దేహాభిమానిమానముగలవానికి నిర్గుణబ్రహ్మాద్వై
తప్రాప్తి కేవల కష్టసాధ్యమని భగవద్గీతా ప్రమాణముగలదు
గావున నిర్గుణారాధన యందఱికిసాధ్యంబయ్యె. "జ్ఞానాగ్నిద
గ్ధదేహస్యనపిండంనోదకక్రియా, తృప్తస్యకృతకృత్యత్వాత్క
ర్తవ్యం నావశిష్యతే" జ్ఞానాగ్నిచేతదేహమును కాల్చుకొన్న
వానికి పిండదానతిలోదకాద్యపరక్రియలు ఆవశ్యకము లేదని
యును, తృప్తుండయిన బ్రహ్మవేత్తచేయవలసిన పనియేమియు
లేదనియును జ్ఞానశాస్త్రము చెప్పుచున్నది. "కృష్ణోముక్తైరిజ్య
తేవీతమోహైః" పాపము, అవివేకము, పరిహారమైనపిమ్మట
అట్టివారిచేత కృష్ణుండారాధింపఁబడుచుండునని పురాణములు
జెప్పుచున్నవి. ఇట్లుండ నిర్ణయం బేమనిన:— "వృక్షదర్శన
కాలేతు న బీజముపలభ్యతే, వృక్షస్థితానిబీజానిదృశ్యంతే వృ
క్షబీజవత్. తథాజగద్భావకాలే జగద్బీజంనభాసతే, జగద్బీ
జంసఏవస్యురవతారాస్తఏవ హి. జగద్బీజసమస్తేనత ఉపాస్యా
ఇతిస్థితిః" చెట్టు కనుపించునపుడు దానివిత్తు కనిపించదుగాని
ఆచెట్టులోపుట్టిన విత్తులనుచూడవచ్చును. అవియును చెట్టువిత్తు
లేకావా? అట్లాగే విత్తుచెట్టుగామొలచునట్లు ఆకుమొలవగల
దా?ఆలాగే జగద్భేదముతోచుచుండు వ్యవహారకాలంబున జగ
త్కారణమైనవస్తువు గోచరముకాదు. ఈజగత్తులో కలిగిన జగ
త్కారణావతారములు అనఁగా హరిహరావతారములు గో
చరములగును. వాటిని గుణకర్మచరిత్రములను తెలిసి వానిని

మనము ఆరాధించితే జగత్కారణమునే ఆరాధించినట్ల
య్యె. వారు సృష్ట్యాది కర్తృత్వముగలవారలే కాని అన్ని
భూతములును అవతారములవంటి వగునా? కాదు. విత్తు,
ఆకు, కాడ, నార, పొట్టు, పువ్వు యివన్నియు ఒకేజాతి
వైనను బీజమును విత్తినట్లు పుష్పమును విత్తితే మొలచునా?
లేదు. ఆలాగే సర్వంబును ఏకరూపంబయినను బ్రహ్మము సర్వ
గతంబయినను మనము శివకేశవదక్షిణామూర్తినృసింహరా
మకృష్ణాద్యవతారముల నేల నారాధింపవలసిన దని బీజవృక్ష
దృష్టాంత మననముచేత సిద్ధమగుచున్నయది. ఇట్టి యుపాసన
ము అధికారివిశేష వివక్షితమనంబడును. పూర్ణాధికారికి ఇట్టి
పరాగుపాసనలు అక్కరలేదు, ప్రత్యగుపాసనమే చాలియుం
డునని హార్దము. సకలశ్రుతీతిహాసపురాణాదిశబ్దబ్రహ్మమునందు
హరిహర రూపములకే పారమ్యంబు తెలియవచ్చుచున్నది
కాన హరిహరాత్మకుండయిన పరమేశ్వరుండొక్కఁడే భగవం
తుఁ డనుట.

౬౫ శ్లో. ఫలమపిభగవద్భక్తేః కిం
తల్లోకస్వరూపసాక్షాత్వమ్,
మోక్షశ్చకో హ్యవిద్యా
ఉస్తమయః కస్సర్వవేదభూరథచోమ్.

టీక. భగవద్భక్తేః బీజం కిం=భగవంతునియందు భక్తిచేసినందుకు ఫల
మేమి? (ఉ) తల్లోకః=భగవత్పదము, మఱియు; స్వరూపసాక్షాత్వం=స్వస్వ
రూపసాక్షాత్కారం బనియెడు అపరోక్షానుభవము./మఱియు, మోక్షఃకః=
మోక్షమేది? (ఉ) అవిద్యాస్తమయః=నిశ్శేషాజ్ఞాననివృత్తి./సర్వవేదభూః
కః=సకలవేదములకును ఉత్పత్తిస్థితిలయ స్థానం బేది? (ఉ) ఓం=ఓంకారము.

తా. శివభక్తులకు శివసాలోక్యము, శివసామీప్యము, శివసారూప్యము, శివయోగులకు శివసాయుజ్యము కలుగును. విష్ణుభక్తులకు విష్ణుసామీప్యము, విష్ణుసారూప్యము, విష్ణుసాయుజ్యము గలుగును. సత్యసిద్ధి, సన్యాసయోగసిద్ధి, శుద్ధసత్వసిద్ధి, బ్రహ్మచర్యసిద్ధి కలవారికి బ్రహ్మలోకము గలుగును. అర్చిరాది మార్గమున ముక్తిజెందువారికి కలుగునట్టి వైకుంఠకైలాస బ్రహ్మలోకములు పునరావృత్తి రహితములై పరమానందకరంబులగుటంజేసి పరామృతాఖ్య మోక్షములనఁబడియె. ఇవియును కించిద్భేదఘటితంబులగుటవలనశుద్ధముక్తియనఁబడవు. "తేబ్రహ్మలోకేతుపరాంతకాలేపరామృతాత్పరి ముచ్యంతి సర్వే" బ్రహ్మలోకమునందు అట్లుముక్తులై యుండువారలు. "బ్రహ్మణాసహాముక్తిః" బ్రహ్మతోఁగూడా మోక్షముగలుగును అన్నట్లు అట్టిలోకాధిపతియగు బ్రహ్మరూపమునకు విదేహకైవల్యము కలిగినప్పుడు నిర్వికల్పసిద్ధి గలవారలయి ముక్తాత్మలందఱును పరామృతాఖ్యముక్తిభేదబంధవిముక్తులై శుద్ధాద్వైత కేవల సుఖమగ్నులదురని సిద్ధాంతము గనుక భగవద్భక్తి పిపీలికామార్గంబయిన సగుణోపాసన, సగుణప్రాప్తి. అనంతరమున నిర్గుణోపాసన, నిర్గుణప్రాప్తి ఇట్లు క్రమముక్తిఫలమగుచున్నది. ఇదిభక్తియోగసరణి; నిర్వికల్పక యోగసిద్ధులయిన కేవలజ్ఞానులకు జీవన్ముక్తి, విదేహకైవల్యము, ఈక్రమంబుగ మోక్షమగుననిభావము. "అవిద్యాస్తమయో మోక్షస్సాచబంధఉదాహృతః, నివృత్తిరాత్మా మోహస్యజ్ఞాతత్వేనో పలక్షితః" అజ్ఞానమే బంధము. తన్నివృత్తే మోక్షము అనఁబడును. అయితే మోక్షము అభావరూపమో? కాదు. అభావము అధికర

త్మకం బని మీమాంసాన్యాయసిద్ధమగుటవలన మోక్షము జ్ఞానవిషయత్వోపలక్షితబ్రహ్మస్వరూపం బనుట. ఇచ్చట విశిష్టోపహితోపలక్షితవివేకము గురూపదేశగమ్యము, మహావాక్యార్థజ్ఞానంబునట్టిదియే గావున వీని రెంటి నిచ్చట వివరింపలేదు. "ఋచోఅక్షరేపరమేవ్యోమన్" చిదంబరబోధకంబయిన ప్రణవాక్షరమునందు ఋగాది సర్వవేదములు నిండియుండు ననుట. "యోవేదాదౌ స్వరః ప్రోక్తో వేదాంతే చ ప్రతిష్ఠితః" వేదాద్యంతములయందు ప్రతిష్ఠితస్వరమనఁగ నోంకారుఁడు ధ్యేయం బనుట. "సర్వే వేదాయత్పదమామనంతీద్యారభ్యఓమిత్యేతత్" అన్ని వేదములు దేనిని దెలియఁజెప్పఁబూనినవో అది ఓంకారగమ్యం బనుట "ఓంకారం పాదశో జ్ఞాత్వా నకించి దపిచింతయేత్" ఓంకారావయవములు సృష్టిస్థితిసంహారతదభిన్నాదిబోధకములు, ఓంకారమునకు సర్వవేదవాచకమయిన సగుణబ్రహ్మము వాచార్థము. నిర్గుణబ్రహ్మము లక్ష్యార్థము గనుక ఓంకారమొక్కటే "సర్వవేదభూః" అన్ని వేదముల పుట్టుక యనఁబడు ననుట. "ఓంకారశ్చాథశబ్దశ్చద్వావేతౌ బ్రహ్మణఃపురా, కంఠంభిత్వా వినిర్యాతౌ తస్మాన్మాంగళికావుభౌ, అశుభానినిరాచష్టే శనోతి శుభసంతతిమ్, స్మృతిమాత్రేణ యత్పుంసాం బ్రహ్మతన్మంగళంస్మృతమ్" ఇట్లు ఓంకారము మంగళాంతార్థకమయినది. మంగళాదీని మంగళమధ్యాని మంగళాంతానిచ ప్రథంత ఇత్యాది మహాభాష్యకారవచన ప్రకారము గ్రంథాంతంబున నోంకారము మంగళార్థకం బనియును భావము.

శ్లో. ఇత్యేషాకంఠస్థా, ప్రశ్నోత్తరరత్నమాలికాయేషామ్,
తేముక్తాభరణాఇవ, విమలాశ్చాభాంతిసత్సమాజేషు.

తా. ఈ ప్రశ్నోత్తరరత్నమాలిక కంఠపాఠముగ నెవ్వరికి వచ్చునో వారు కంఠమునకు ముత్యాలహారము నలంకరించుకొనునట్లును, ముక్తాత్ములలో నాభరణప్రాయులై యుండునట్లును, సద్విద్వత్సభలయందు నిర్మలముగ ప్రకాశించెద రని భావము.

ఇతి శ్రీమజ్జగదాచార్య శంకరభగవత్పాదవిరచిత
ప్రశ్నోత్తరరత్నమాలికా సంపూర్ణా.

శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యవిరచితమైన ప్రశ్నోత్తరరత్నమాలిక
సంపూర్ణము.
ఓం తత్సత్.

శ్లో. జగదీశావతారస్య జగన్మిథ్యాత్వవాదినః,
జగదాచార్యవర్యస్య జయతా ద్వాక్యవైఖరీ.
శ్రీబెంగుళూరుసిద్ధాన్తి శివశంకరశర్మణా,
తత్ప్రశ్నోత్తరమాలాయా మాంధ్రటీకాదికం కృతమ్.

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే
శ్రీ 'రామ' ప్రెస్సున ముద్రితము.

ప్రతి 1-కి		రూ.	అ.
బాలరామాయణము, సటీక	...	0	2
శ్రీమద్భాగవతము, శ్రీధరీయవ్యాఖ్యానసహితము	...	10	0
పద్మపురాణాంతర్గత మాఘపురాణము, ఆంధ్రతాత్పర్యసహితము, చక్కని కూర్పు		2	0
గరుడపురాణము, సవ్యాఖ్యానాంధ్రతాత్పర్యము	...	1	0
కార్తీకమాహాత్మ్యము, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	12
కాశీమాహాత్మ్యము, తెనుఁగువచనము	...	0	8
గయామాహాత్మ్యము ,,	...	0	6
జగన్నాథమాహాత్మ్యము ,,	...	0	2
ధనుర్మాసమామాత్మ్యము, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	2
సింహాచలక్షేత్రమాహాత్మ్యము	...	0	8

వేదాంత గ్రంథములు.

అపరోక్షానుభూతి, సాంధ్రతాత్పర్యము, చిన్నసైజు	...	0	4
అద్వైతపంచరత్నములు ,,	...	0	2
అద్వైతానుభూతి ,,	...	0	2
అద్వైతోపదేశపంచరత్నములు (సాధనపంచకము)	...	0	2
అద్వైతసంగ్రహము, తెనుఁగువచనము	...	0	2
ఆత్మబోధము, సటీక	...	0	4
ఆనందలహరి, ఆంధ్ర తాత్పర్యసహితము	...	0	4
ఆత్మపూజ ,,	...	0	1
ఆత్మవిద్యావిలాసము ,,	...	0	6
ఆత్మానాత్మవివేకము ,,	...	0	4
ఉత్తరగీతా, సాంధ్రటీకాతాత్పర్యము, చిన్నసైజు	...	0	12
జ్ఞానవాశిష్ఠము, ఆంధ్రతాత్పర్యసహితము	...	8	0

ప్రతి 1-కి		రూ.	అ.
జీవన్ముక్తిప్రకాశిక, ఆంధ్రతాత్పర్యసహితము	...	2	0
నైష్కర్మ్యసిద్ధి, సురేశ్వరాచార్యకృతము, ఆంధ్రటీకాతాత్పర్యసహితము	...	3	8
పంచదశిప్రకరణము, సవ్యాఖ్యానము	...	1	4
,, ఆంధ్రటీకాతాత్పర్యసహితము	...	5	0
పంచీకరణము, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	2
డిటో తెనుఁగువచనము	...	0	2
వివేకచూడామణి, మూలముమాత్రము, పాతప్రతి	...	0	4
డిటో ఆంధ్రతాత్పర్యసహితము, క్రొత్తకూర్పు	...	0	12
బ్రహ్మసూత్రములు, మూలము, చిన్నసైజు	...	0	3
బ్రహ్మసూత్రములు, తెనుఁగువచనము, శ్రీశంకరాచార్యులవారిభాష్యము అందరికిని తెలియుట దుర్లభమని తలఁచి చక్కనిశైలిలో అనేక వృత్తులననుసరించి తెనుఁగు వ్యాఖ్యానమును ప్రకటించినారము. 2 సంపుటములు		12	0
భగవద్గీతలు, మూలముమాత్రము, చిన్నసైజు		0	4
,, కాలికోబైండు	...	0	6
,, ఆంధ్రతాత్పర్యసహితము, కాలికోబైండు		1	4
,, ,, చిన్నసైజు	...	0	8
,, అనిబిసెంటుగారి ఇంగ్లీషుతర్జుమాతో		0	8
భగవద్గీతలు, శ్రీరామచంద్రసరస్వతీకృత ఆంధ్రటీకాతాత్పర్యసహితము, మతత్రయభాష్యములనుండి అనేకఅంశములిందు చేర్చి శ్లోకానుక్రమణికతో ముద్రింపఁబడినది	...	2	12
,, శంకరగీతాభాష్యము, సంస్కృతము గ్లేజు కాకితములు		1	8
,, రామానుజభాష్యము, సంస్కృతము,		1	4

		ప్రతి 1-కి రూ.	అ.
రామగీతా, సటీక, చిన్నసైజు	...	0	6
శంకరవిజయము, సవ్యాఖ్యానము, నూతనముద్రితము	...	2	0
వేదాంతపరిభాష, సవ్యాఖ్యానము, మేలుప్రతి	...	1	4
ఉపనిషత్తులు, ఆంధ్రతాత్పర్యసహితము —			
అమృతబిందూపనిషత్తు, సాంధ్రతాత్పర్యము	...	0	2
అద్వయతారకోపనిషత్తు ,,	...	0	2
అథర్వశిఖోపనిషత్తు ,,	...	0	2
అథర్వశిరోపనిషత్తు ,,	...	0	5
ఆత్మబోధోపనిషత్తు ,,	...	0	2
ఆరుణేయ్యుపనిషత్తు ,,	...	0	3
ఈశావాస్యోపనిషత్తు ,,	...	0	4
ఐతరేయోపనిషత్తు ,,	...	0	8
కేనోపనిషత్తు, సాంధ్రతాత్పర్యము	...	0	4
కైవల్యోపనిషత్తు ,,	...	0	2
కృష్ణోపనిషత్తు ,,	...	0	3
గణపతి, దక్షిణామూర్తి, జాబాల్యుపనిషత్తులు	...	0	3
గర్భోపనిషత్తు ,,	...	0	2
జాబాల్యుపనిషత్తు, సాంధ్రతాత్పర్యము	...	0	2
ప్రశ్నోపనిషత్తు ,,	...	0	8
ప్రాణాగ్నిహోత్రోపనిషత్తు ,,	...	0	3
పరమహంసోపనిషత్తు ,,	...	0	4
బ్రహ్మోపనిషత్తు ,,	...	0	2
ముక్తికోపనిషత్తు ,,	...	0	8
మండలబ్రాహ్మణోపనిషత్తు ,,	...	0	3

		ప్రతి 1-కి రూ.	అ.
తైత్తిరీయోపనిషత్తు, ఆంధ్రటీకాతాత్పర్యవివరణసహితము		3	0
ద్వాదశోపనిషత్తులు, తెనుగువచనము	...	3	0
నిరాలంబోపనిషత్తు, సాంధ్రతాత్పర్యము.	...	0	2
యోగతత్త్వోపనిషత్తు ,,	...	0	3
వజ్రసూచికోపనిషత్తు ,,	...	0	2
వాసుదేవోపనిషత్తు ,,	...	0	2
శారీరకోపనిషత్తు ,,	...	0	2
స్కందోపనిషత్తు ,,	...	0	2
సర్వసారోపనిషత్తు ,,	...	0	2
వేదాంతస్తోత్రపంచకము, శ్రీశంకరాచార్యకృతము, ఆంధ్రతాత్పర్య సహితము—ఇందు ఏకశ్లోకి, యతిపంచకము, మనీషాపంచకము, ప్రాతఃస్మరణము మొదలైనవి గలవు	...	0	[illegible]
సౌందర్యలహరీ, ఆంధ్రటీకాతాత్పర్యసహితము	...	0	4
శివగీతా, సాంధ్రతాత్పర్యసహితము, చిన్నసైజు	...	0	12
వాసుదేవమననము, తెనుఁగువచనము	...	0	12
హరిమీడేస్తవము, సటీక	...	0	4

స్తోత్రములు.

ఆదిత్యహృదయము, సటీక	...	0	3
ఇంద్రాక్షీశివకవచము	...	0	2
కృష్ణకర్ణామృతము, ఆంధ్రటీకాపద్యతాత్పర్యసహితము	...	1	8
శ్రీకృష్ణలీలాతరంగిణి, ఆంధ్రతాత్పర్యవివరణసహితము	...	1	8
గంగాస్తవరాజము ,,	...	0	1
గంగాలహరి, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	2

స్తోత్రములు.

		ప్రతి 1-కి రూ.	అ.
శ్రీగుణరత్నకోశము, ఆంధ్రటీకాతాత్పర్యవిశేషార్థసహితము		0	4
తులసీస్తోత్రదండకము	...	0	3
దక్షిణామూర్తిస్తోత్రము, సాంధ్రతాత్పర్యము, చిన్నసైజు	...	0	2
దేవీస్తోత్రకదంబము	...	0	6
దేవీమానసికపూజ, చిన్నసైజు	...	0	1
దేవీఖడ్గమాల ,,	...	0	1
నవగ్రహస్తోత్రము	...	0	4
పరమేశ్వరస్తోత్రకదంబము, శుద్ధప్రతి	...	0	6
ప్రశ్నోత్తరరత్నమాల, సటీక	...	0	8
ప్రాతఃస్మరణ, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	2
భజగోవిందము, ఆంధ్రటీకాతాత్పర్యసహితము	...	0	2
మృత్యుంజయమానసికపూజ, చిన్నసైజు	...	0	1
ముకుందమాల, సటీక	...	0	4
రామబ్రహ్మమానసికపూజ, చిన్నసైజు	...	0	1
రామకర్ణామృతము, ఆంధ్రపద్యతాత్పర్యసహితము	...	1	8
శివానందలహరి, సంస్కృతాంధ్రటీకాతాత్పర్యసహితము		0	12
సౌందర్యలహరి, సటీక	...	0	4
సహస్రనామకదంబము	...	0	12
శ్యామలాదండకము, సటీక	...	0	2

ఇంకయు అనేకసంస్కృతాంధ్రగ్రంథములు, పెద్దచ్చు శతకములు మాయొద్ద దొరకును.

వైద్యము.

		ప్రతి 1-కి రూ.	అ.
*అనుపానమంజరి, సాంధ్రతాత్పర్యము	...	0	8
*అజీర్ణమంజరి	...	0	4
*అష్టాంగహృదయము, సూత్రస్థానము	...	6	0
* డిటో చికిత్సాస్థానము	...	4	8
* డిటో కల్పస్థానము	...	0	12
* డిటో ఉత్తరస్థానము	...	6	0
*అశ్వవైద్యశాస్త్రము, సాంధ్రతాత్పర్యము	...	2	8
*ఇలాజుల్ గుర్బా, యూనానివైద్యగ్రంథములలో మిక్కిలి యుత్తమమైనది. ఉర్దూకుతర్జుమా, కాలికోబైండు	...	3	0
*కాలజ్ఞానము, సాంధ్రతాత్పర్యము	...	0	4
*కుమారతంత్రము; రావణకృతము	...	0	6
*గదనిగ్రహము, సోఢలకృతము, సాంధ్రతాత్పర్యము	...	2	8
*ఘృతతరంగము	...	1	0
*చక్రదత్త	...	3	12
*చికిత్సాసారము	...	2	8
*నాడీజ్ఞానము, సాంధ్రతాత్పర్యము	...	0	4
*బసవరాజీయము, ఆంధ్రతాత్పర్యసహితము, క్రొత్తకూర్పు		7	0
*భేషజకల్పము, సాంధ్రతాత్పర్యము	...	0	6
*మశూచికము (Smallpox)	...	0	4
*రసప్రదీపిక, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	12
*రాజమార్తాండము	...	0	10
*లోలంబరాజీయము, సాంధ్రతాత్పర్యము	...	0	8
*విషవైద్యచింతామణి, ఆంధ్రతాత్పర్యము	...	2	0
*వృక్షాయుర్వేదము ,,	...	0	2
*వైద్యశతశ్లోకి ,,	...	0	6
*శార్ఙ్గధరసంహిత, క్రొత్తకూర్పు ,,	...	3	0
*శార్ఙ్గధర త్రిశతి	...	0	8

		ప్రతి 1-కి రూ.	అ.
*సుశ్రుతశారీరము	...	2	0
*షడ్రసనిఘంటువు, అభిధానరత్నమాల	...	0	12
*సద్వైద్యజీవనము, సాంధ్రతాత్పర్యము	...	0	8
*సహదేవపశువైద్యశాస్త్రము ,,	...	0	6
*సర్వౌషధిగుణకల్పకము ,,	...	2	8
*సూతికాచికిత్స, డాక్టరు వరదప్పనాయుడుగారిది	...	1	4

నిఘంటువులు.

అమరము, మూలము, మూఁడుకాండలు, చిన్నసైజు	...	0	8
అమరము, మూలము, ప్రథమకాండము, పెద్దచ్చు	...	0	2
అమరము, సటీక, ఇంగ్లీషు అర్థసహితము, సాధారణప్రతి		1	0
డిటో మేలప్రతి, కాలికోబైండు	...	1	12
గురుబాలప్రబోధిక—చిన్నసైజున రామాశ్రమీయాద్యనేకగ్రంథములసహాయముతో చక్కఁగఁ బరిష్కరించి అకారాదిఅనుక్రమణికతో ముద్రించియున్నాము, కాలికోబైండు		4	0
ధనంజయనిఘంటువు, ఆంధ్రటీకానుక్రమణికాసహితము	...	0	12
నానార్థరత్నమాల, చక్కనికూర్పు, మేలుప్రతి	...	1	0
అథర్వణకారికావళి, ఆంధ్రటీకాతాత్పర్యసహితము	...	1	0
చంద్రాలోకము, సంస్కృతాంధ్రటీకాసహితము	...	0	8
తర్కసంగ్రహము, సవ్యాఖ్యానము	...	1	0
ప్రతాపరుద్రీయము, సవ్యాఖ్యానము,	...	1	12
లఘుకౌముది; సటిప్పణము, చక్కనికూర్పు	...	0	12
షడ్భాషాచంద్రిక (ప్రాకృతము)	...	1	4
శబ్దమంజరి, చక్కనికూర్పు	...	0	3
డిటో. మేలుకాకితములు	...	0	4
డిటో (నాగరిలిపి) చిన్నసైజు	...	0	6

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

END OF TITLE